"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1963."

The motion was adopted.

The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1963.

Sri N. Ramachandra Reddy: Mr. Speaker, Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1963.

Mr. Speaker: Motion moved.
(Pause)

Mr. Speaker: The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1963."

The motion was adopted.

The Andhra Pradesh (Telangana Area) Jagirdars Debt Setelment (Amendment) Bill, 1963.

Sri N. Ramachandra Reddy: Mr. Speaker, Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh (Telangana Area) Jagirdars Debt Settlement (Amendment) Bill, 1963.

Mr. Speaker: Motion moved.
(Pause)

Mr. Speaker: The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Jagirdars Debt Settlement (Amendment) Bill, 1963.

The motion was adopted.

The Legal Practitioners (Andhra Pradesh Amendment) Bill, 1963

The Minister for Law and Information (Sri P. V. Narasimha Rao) : Mr. Speaker, Sir, I beg to move for leave to introduce the Legal Practitioners (Andhra Pradesh Amendment) Bill, 1963.

Mr. Speaker : Motion moved.
(Pause)

Mr. Speaker : The question is :

"That leave be granted to introduce the Legal Practitioners (Andhra Pradesh Amendment) Bill, 1963."

The motion was adopted.

The Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 1963

Sri P. V. Narasimha Rao: Mr. Speaker, Sir, I beg to move for leave to introduce the Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 1963

Mr. Speaker: Motion moved.
(Pause)

Mr. Speaker: The question is :

" That leave be granted to introduce the Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 1963. "

The motion was adopted.

The Provincial Insolvency (Andhra Pradesh Extension and Amendment) Bill, 1963.

Sri P. V. Narasimha Rao: Mr. Speaker, Sir, I beg to move for leave to introduce the Provincial Insolvency (Andhra Pradesh Extension and Amendment) Bill, 1963.

Mr. Speaker: Motion moved.
(Pause)

Mr. Speaker: The question is :

" That leave be granted to introduce the Provincial Insolvency (Andhra Pradesh Extension and Amendment Bill, 1963. "

The motion was adopted.

The Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 1963

The Minister for Labour and Transport (Sri B. V. Gurumurthy): Mr. Speaker, Sir, I beg to move for leave to introduce the Industrial Disputes (Andhra Pradesh-Amendment) Bill, 1963.

Mr. Speaker: Motion moved.
(Pause)

Mr. Speaker: The question is :

" That leave be granted to introduce the Indistrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 1963."

The motion was adopted.

BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, తమరు యీ నూతన సాంప్రదాయాన్ని ప్రారంభించినందులకు మిమ్ములను అభినందిస్తున్నాను. ఇదివరకు గవర్నమెంట్ బిల్స్ వారంతట వారే ప్రచురిస్తూవుండేవారు. అలా కాక, మన శాసనసభ రూల్సు ప్రకారంగా గవర్నమెంట్ బిల్స్ లీడర్ ఆఫ్ ది హౌస్ తీసుకురావాలనే సాంప్రదాయం ఉండాలని తమరు ఇదివరకు ప్రకటించారు. ఇప్పుడు తమరు అది అమలు జరుపుతున్నందుకు తమకు మా ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, నిన్న గవర్నర్ గారి ఉపన్యాసముపై గౌరవ సభ్యులు శ్రీ లక్ష్మణదాసుగారు ఉపన్యాసం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. దాని ప్రకారం వారు తమ యొక్క అమూల్యమైన సందేశాన్ని ఆంధ్రప్రజానీకానికి అందిస్తూ గవర్నర్ గారి ఉపన్యాసాన్ని అభినందించారు. కాని వారి పేరు పత్రికలలో ప్రచురించకుండా, సుందరయ్యగారి పేరు ప్రచురించటం జరిగింది. దానికిగల కారణం ఏమిటో తమద్వారా నేను తెలుసుకొన కోరుతున్నాను. ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ మొదలైన పత్రికలు దేశాన్ని ప్రభుత్వాన్ని నిలబెడుతున్నవి. అపోజిషన్ లీడర్ కు ఎక్కువ గౌరవం ఇవ్వనివ్వండి. మా లీడర్ కు ఇచ్చినంత గౌరవం ఇవ్వనీయండి. కాని నిన్న ఉపన్యాసం ఇచ్చిన లక్ష్మణదాసుగారి పేరులేకుండా పక్షపాతంగా వ్యవహరించినందుకు అధ్యక్షా, వారిని పిలిపించి తమరు న్యాయం కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

Mr. Speaker : Now we will resume discussion on the Governor's Address.

MOTION ON ADDRESS BY THE GOVERNOR

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, గవర్నర్ గారి ఉపన్యాసంలో ఉన్న విషయాలు మొట్టమొదట వారే చదువుతారనే కన్వెన్షన్ ఉంది. కాని అందులో ఉన్న విషయం ఒకటి—ఆంధ్ర పేపర్ మిల్స్ గురించి ముఖ్యమంత్రిగారు ఢిల్లీ నుండి రాగానే మాట్లాడుతూ, యీ పేపర్ మిల్స్ ప్రభుత్వం ఆలోచించి ప్రయివేట్ వ్యక్తులకు అమ్మాలని ప్రయత్నం చేస్తున్నట్లు స్టేట్ మెంట్ ఇచ్చారు. అది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రిందకు వస్తుందని నేను తమముందర పాయింట్ రైజ్ చేస్తున్నాను. 10-11-'63 తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లో యీవిధంగా ప్రచురించబడింది—

"The Chief Minister thought a fresh investment of Rs. 4 0 crores was needed for improving the factory to a ten-ton target. Already a sum of Rs. 1.8 crore had been spent. The question was whether the Government should continue to invest or should it be transferred to

the private sector, so that the money could be usefully diverted to other pressing needs of the State." గవర్నర్ స్పీచ్ ఇవ్వటానికి ముందే, అందులో ఉన్న విషయాలు బయట మెన్షన్ చేయటం సరైంది కాదు. గవర్నర్ స్పీచ్ రాబోతున్న సమయంలో దానిలో ఉన్న విషయాలు ముందుగా రివీల్ చేసి మాట్లాడినందువల్ల దాని ఉద్దేశ్యమేపోయింది. అందువల్ల ఇది ప్రివిలేజ్ క్వశ్చన్ అని నేను పాయింట్ రెయిజ్ చేస్తున్నాను.

Mr. Speaker : Please give it in writing and send it on to me. I will consider it.

Sri N. Sanjeeva Reddy : Mr. Speaker, Sir, may I say a few words. అధ్యక్షా, గౌ. సభ్యులు ఆ విషయం తాము తమ ఉపన్యాసంలో చెప్పవచ్చును. కేబినెట్ డెసిషన్ తీసుకొన్న తర్వాత చీఫ్ సెక్రటరీ పెద్ద నోట్ ఇచ్చారు. 15 రోజుల ముందరే అది పేపర్స్‌లో పబ్లిష్ చేయబడింది. గవర్నర్ ఎడ్రస్‌లో గవర్నమెంట్ తీసుకొన్న డెసిషన్సే ఉంటాయి. వేరే గవర్నర్ స్పీచ్ కాదు. ఆ పేపర్ మిల్లు అమ్మాలని కేబినెట్ నిర్ణయం తీసుకొన్న తరువాత, ఆ నిర్ణయాన్ని అన్ని పేపర్స్‌లో పబ్లిష్ చేశాము. All India wide గా పబ్లిష్ చేయాలని మా ఉద్దేశ్యము. ఇంకా ఏవైనా ఆఫర్స్ ఇతర స్టేట్సునుండి వస్తాయేమో, ఇంకా బెటర్ ఆఫర్స్ వస్తే దానిని అమ్మటానికి వీలవుతుందనే ఉద్దేశ్యంతో చీఫ్ సెక్రటరీ గవర్నమెంట్ తరఫున ప్రెస్‌కు రిలీజ్ చేశారు. గవర్నర్ ఎడ్రస్ ఏదో secrecy కి సంబంధించిన విషయం కాదు. గవర్నర్ ఎడ్రస్–ఫైనాన్స్ మినిష్టర్ స్పీచ్‌లాంటిది కాదు. అది బడ్జెట్ డిమాండ్ కాదు. గవర్నర్ ఎడ్రస్‌లో గవర్నమెంట్ తీసుకొన్న నిర్ణయాలు ఉంటాయి. ఇందులో సీక్రెసీ లేదు. పదిరోజులముందునుంచీ, లీడర్ ఆఫ్ ది అపోజిషన్స్, మిగిలిన సభ్యులు అందరం కూడ పత్రికలలో వాదించుకొంటున్న విషయాలే అవి. కాబట్టి అందులో ఏమీ సీక్రెసీ లేదు. అయితే గౌ. సభ్యులు యీవిషయం చెప్పదలచుకొంటే, తమ ఉపన్యాసంలో చెప్పవచ్చును. అంతేగాని ఇదేమీ ప్రత్యేక విషయం కాదు. అది budget demand కాదు. Policy of the Government. గవర్నమెంటు నిర్ణయించినది గవర్నరుగారి speech లో ఉంటుంది. కాబట్టి అందులో secrecy ఏమీలేదు. 10 రోజుల ముందునుంచీ పత్రికలలో వాదించుకుంటున్నదే. Leader of the Opposition, మిగిలిన కమిటి మెంబర్లు అందరు కూర్చుని చర్చించుకుంటున్నదే. కావాలంటే గోపాలకృష్ణయ్యగారు తమ spe ch లో ఈ point కూడ చెప్పి ఉండవచ్చు. కాని మామూలు ధోరణిలో raise చేయాలి కాబట్టి చేశారు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి (కమలాపూర్) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం పైన ఉపన్యాసాలు విన్నాను. కొన్ని విషయాలు గవర్నరుగారి ప్రసంగం draft defective గా ఉన్నదని గౌరవనీయ సభ్యులలో చర్చకు వచ్చినది. Draft చేసే officials గౌరవసభ్యులను, గవర్నరును వేరుచేసి officials, non-officials అనే విధంగా చేశారు అని సభ్యులలో చర్చకు వచ్చినది. గవర్నరుగారి ప్రసంగంలో—

"My Government have been second to none in rising to the occasion and the people of this State have volunteered to do everything in their power to strengthen the defences of the country."

My Government అనవచ్చు. Our Government అనవచ్చు. ఇది ప్రజాప్రభుత్వం. చిన్నవిషయంగా కనపడవచ్చు కాని కొన్ని privileges కు దారి తీస్తుంది. Article 168 of the Constitution says : For every State there shall be a Legislature which shall consist of the Governor and the Legislature. Bicameral Legislature కాబట్టి కౌన్సిలు, అసెంబ్లి రెండు ఉంటాయి. కాబట్టి గవర్నరు అసెంబ్లీకి చేరేకాదు. Martial law declare చేస్తే My Government అనవచ్చు. కాని యిప్పుడు అటువంటి పరిస్థితులు లేవు. అసెంబ్లీస్ ఉన్నాయి కాబట్టి ఈ constitution ఆ సూత్రానికి విరుద్ధంగా ఉంటుంది. పార్లమెంటు సాంప్రదాయాలే కాబట్టి చూడడానికి చాల చిన్నదిగా కనబడుతుంది గాని privileges కు దారితీస్తుందని Members యొక్క protest అధ్యక్షులవారి ద్వారా గవర్నమెంటుకు చెప్పుతున్నాను. Parliament convention ప్రకారం గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిస్తున్నాను. వారి ప్రసంగంలో అత్యయిక పరిస్థితులు, దానికిగాను జాతీయ రక్షణకృషి కుంటుపడకుండా చూడాలని ఆదేశించారు. దేశసేవచేయడానికి ప్రజలు ఉత్సాహవంతులుగా ఉండాలని, వ్యవసాయ ఉత్పత్తిని అధికంచేసే నిమిత్తం జరిగే కృషికి సహాయపడాలని వివిధ పొదుపుపథకాలలో పెట్టుబడులను అధికతరం చేయాలని వారు ఆదేశించారు. బాగానే ఉన్నది. ఇందులో opinion differ కాదు. దేశంకోసం sacrifice చేయాలని కోరినప్పుడు ప్రజలలో అటువంటి ఉత్సాహం కలిగించే బాధ్యత ప్రజాప్రభుత్వానిది. గవర్నమెంటు తరఫునుంచి ప్రజలకు ఏ ఏ incentives కలుగజేయబడ్డాయో. ఆ incentives తోనే మనజాతి మనదేశంకోసం పోరాడుతారు. పోయిన సంవత్సరం October 21 వ తేదీన చైనీయులు మనదేశంపైన aggression జరిపారు అని వార్తరాగానే మొత్తం జాతిలో ఒకగకమైన ఉద్రేకం వచ్చి ప్రజలు ఎంత అంటే అంత sacrifice చేయడానికి సిద్ధపడ్డారు. కాని ఒక సంవత్సరం లోపలనే జాతీయకృషి కుంటుపడకుండా చూడాలి అని గవర్నరుగారు ఆదేశించారు అంటే—

దానినిబట్టి కుంటుపడ్డట్లు అర్థం అవుతున్నది. అది ప్రజలకు తెలిసిన సమస్య. ప్రజా ప్రతినిధులకు తెలిసిన సమస్య. దానికి ప్రతిపక్షాలు పదేపదే చెప్పాల్సిన అవసరంలేదు. కొన్ని మాసములనుంచి ప్రధాని నెహ్రూగారు, తదితర ముఖ్యమంత్రులు, నాయకులు, గవర్నరుగా ఉండి పదవి విరమించుకున్నవారు మనదేశంలో ఒక crisis వచ్చేసింది. ఏదో లోపం ఉన్నది. ఆ లోపం తీర్చాలంటే మొత్తం దేశంలో చైతన్యం తీసుకురావాలని, దానికిగాను కామరాజు పథకం అని వేసుకొని ప్రభుత్వంలో ఉన్న పార్టీవారు యిప్పుడు కృషి చేస్తున్నారు. దాని పరిణామాలు ఏమిటి అనేది ఇప్పుడు ఆలోచించాల్సిన అవసరం లేదు. ప్రజలలో రాజకీయచైతన్యం ఉన్నా ఆర్థిక స్వరాజ్యం మనం తీసుకు రాలేదు కాబట్టి, రోజురోజుకు ఆర్థికపరిస్థితులు దిగజారిపోతున్నాయి. ప్రజలు దేశం కొరకై ఎంత ఉత్సాహంతో పనిచేయాలో అంత ఉత్సాహంతో పనిచేయలేకపోతున్నారు. ఉత్సాహంతో పనిచేసే అవకాశాలు కల్పించాలని ప్రతిపక్షాలతరఫునుండి ప్రజాప్రతినిధులు తీర్మానాలు చేసి constructive suggestions ప్రభుత్వానికి యిచ్చారు. మన రాష్ట్రం భారతదేశంనుంచి వేరుకాదు. Constitutional point of view చూసినట్లయితే మనరాష్ట్రంలో జరిగే ప్రభుత్వకృషి కేంద్రప్రభుత్వంతో సంబంధించి ఉన్నది. దీనికి విచారణ జరగాలి అంటే—కేంద్రప్రభుత్వంలో లేక Planning body లో ఏమి లోపాలు ఉన్నాయో ఆ లోపాలను evaluate చేయాలి. ఈ మధ్యనే ప్రధాని నెహ్రూగారు మాట్లాడుతూ శాస్త్రీయమైన చికిత్సచేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదన్నారు. వారే కాకుండా యితర ముఖ్యమంత్రులు కూడ దీని

(Mr. Deputy Speaker in the Chair)

పైన విమర్శిస్తున్నారు. పార్లమెంటులో cost of living index, minimum guarantee of prices వచ్చినప్పుడు – సగటున 15 అణాలకు తక్కువలేకుండా అందరికి దొరుకుతుందని ప్రధాని నెహ్రూగారు చెప్పారు. దానిపైన మరునాడు నందాగారు 15 అణాలు కాదు $7\frac{1}{2}$ అణాలు సగటున దొరుకుతుందని చెప్పారు. లోహియాగారు challenge చేసి $3\frac{1}{2}$ అణాల కంటె ఎక్కువ దొరకడంలేదని అన్నారు. ఎక్కువ సంపాదన లేకపోవడంవల్ల వాళ్ళ ఆర్థిక జీవితము చెడిపోతున్నదని చెప్పారు. ఈవిధంగా contradictory statements ఉన్నవి. ప్రధాని నెహ్రూ గారు చెప్పారు అంటే Planning Commission statisticts provide చేస్తేగాని చెప్పలేరు. నందాగారు criticise చేస్తూ next day చెప్పారు. ఇదంతా ఎందువలన జరుగుతున్నది అంటే—there is something wrong in our very planning. 12 సంవత్సరాల నుంచి మనం plans వేస్తూ సగటు ఆదాయం ఎంత ఉన్నదని తెలియకపోతే అది చాల విచారకరము. నిజానికి పల్లెటూళ్ళలో తినడానికి తిండిలేక ఉండడానికి చోటు దొరకనటువంటివారు ఎందరో ఉన్నారు. కట్టు కోడానికి గుడ్డకూడ లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఈ దేశంలో 5 సంవత్సరాల

లోపల ఏదేని మంచి ప్రణాళికను సిద్ధంచేయకపోతే విప్లవం రాగలదని గాడ్గిల్ మొన్ననే ప్రకటించారు. ఈవిధంగా చెప్పడం ఒక్క ప్రతిపక్షమే కాదు. పదవీ విరమణ అనంతరం గవర్నర్లు అనుభవంతో చెబుతున్న మాటలను వినండి. జాగ్రత్తగా పరిశీలించినట్లయితే మన ప్లానింగులోనే, ప్లానింగ్ కమిషన్‌లో చాలా లోట్లు వున్నవనే విషయం తెలుస్తుంది. ఆ లోట్లను దిద్దుకొనడానికి గత పదిహేను సంవత్సరాలలో ఏవిధమైన ప్రయత్నం చేసినట్లు కనబడదు. ఏ దేశములోను ఇటువంటి పరిస్థితులు ఏర్పడలేదు. అందుకు అనేక ఉదాహరణలను చెప్పవచ్చును. రెండవ పంచవర్ష ప్రణాళిక ముగిసి మూడు సంవత్సరాలు అయినది. ఇంతవరకు రెండవ పంచవర్ష ప్రణాళికపై రెవ్యూ అందలేదు. మూడవ ప్రణాళిక అయిదు సంవత్సరాలలోను 25 నుండి 30 శాతము వరకు నేషనల్ ఇన్‌కం పెరగగలదని మొదట ఆదేశించి, ఆవిధంగా రిపోర్టు యిచ్చారు. ఇప్పటికి మూడవ ప్రణాళికతో రెండు సంవత్సరాలు దాటాయి. 4·7 శాతము మాత్రమే యీ రెండు సంవత్సరాలలోను నేషనల్ ఇన్‌కం పెరిగినది. అంటే దీని ప్రకారం వారు వేసిన అంచనాల ప్రకారం నేషనల్ ఇన్‌కం పెరగడంలేదనే విషయం స్పష్టంగా తెలిపోతున్నది. అయితే దానితోబాటు జనాభా మాత్రం పెరగడం ఆగదుగదా. జనాభా విపరీతముగా పెరిగిపోతున్నది. నవంబరు ఆరవతేదీ ఫినాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌లో యీ వివరాలు చక్కగా ఇచ్చారు. During the last 60 years our population has increased by 86% and in absolute figures by 230 millions. అంతేగాక, వ్యవసాయముపై ఆధారపడి బ్రతికేవారు, ఇతర విధంగా బ్రతికేవారు వివరంగా యిచ్చారు. "Agricultural population was 68.4% of the total population in 1901 and this figure in 1961 was 68.3%. Agricultural population as percentage of rural population has steadily gone up from 76.6% in 1901 to 82·3 in 1961. The 1951 census figure shows that a very large percentage of rural population lives in villages. అని చెబుతూ—The main source of livelihood in rural areas is agriculture. In 1951 cultivation of land wholly or mainly and that dependence accounted for 167 million and non-agricultural cultivations, cultivating labourers and their dependents was 77 million and non-cultivating owners, rent receivers and their dependents for 5 million. Persons employed in the public sector, factories, mines and plantation totalled about only 12·5 million according to 1961 census figure. ఈవిధంగా ఎక్కువ పాప్యులేషన్ పల్లెటూళ్ళలో concentrate అయి వున్నది. కాని, ప్లానింగ్

కమిషన్‌వారు మాత్రం తమవద్ద వున్న అంకెలను బయటపెట్టకుండా, ఫెయిల్యూర్స్ గూర్చి మాట్లాడకుండా వుంటున్నారు. ఇటువంటి అధ్వాన్న పరిస్థితులు ప్రపంచములోని మరే దేశములోనూ కనబడవు. అంతేకాదు. వీరు చేసిన గొప్ప కార్యం ఒకటి మాత్రం ఉన్నది. "Everything else in the country is lagging behind that main schedules specially taxation and prices have far exceeded the planner's calculation." పన్నుల భారం మాత్రం విపరీతంగా పెంచేశారు. Results, achievements కు సంబంధించి రెవ్యూ ఎప్పుడో యిస్తారు. మన టాక్సేషన్ విధానము ఏవిధంగా ఉన్నదో ఉదాహరణ యిస్తాను. మూడవ పంచవర్ష ప్రణాళిక అయిదు సంవత్సరాలలో 1710 కోట్ల రూపాయిల పన్నులు వేయవలయునని నిర్ణయించారు. కాని, మొదటి మూడు సంవత్సరాలలోనే కేంద్రం 1700 కోట్ల రూపాయిలకు పన్నులు వేసేసింది. 520 కోట్ల రూపాయిల పన్నులు రాష్ట్రప్రభుత్వాలు విధించాయి. అంటే అయిదు సంవత్సరాలలో విధించాలనుకున్న పన్నులకంటే మూడు సంవత్సరాలలోనే అంతకంటే ఎక్కువగా విధించేశారన్నమాట. దీనినిబట్టి ప్రభుత్వం పన్నుల విధానము ఏవిధంగా వుందో తెలుస్తున్నది. పన్ను చెల్లించేవారి పరిస్థితి ప్రభుత్వం ఏమాత్రం గమనించడంలేదనే విషయం దీనివలన స్పష్టంగా తెలుస్తుంది. ఎప్పుడూ పన్నులు విధించుకుంటూ పోవడమే. పన్నులను యీ సామాన్య ప్రజలు భరించగలరా అనే యోచనే వారికి వున్నట్లు కనబడడంలేదు. ఇది మన ప్లానింగ్‌లోని ముఖ్యమైన defect. ఇంక, అత్యవసరపరిస్థితి దృష్ట్యా యీ సంవత్సరం ప్రభుత్వ యంత్రాంగములోని బురాక్రసీకి సంబంధించి ఏమీ చేయలేకపోయినారు. ప్రొఫెసర్ కాల్డన్ యీ పరిస్థితిని రెవ్యూ చేస్తూ, మనదేశములో పన్నుల కలెక్షన్‌కు సంబంధించిన మెషినరీ అసమర్థతగా వున్నదని చెప్పారు. మనదేశములో దాదాపు 200 కోట్ల రూపాయిలకు పైగా పన్నులలో evasion వున్నది. ఇంత మొత్తం వసూలుచేయబడకుండా వృథాగా పోతున్నది. అలాగే ఇన్‌కంటాక్సులో 263 కోట్ల రూపాయిల evasion ఉన్నది. ఇది కేంద్రప్రభుత్వముయొక్క సమర్థతగాని, అసమర్థతగాని, దానియొక్క impact రాష్ట్రప్రభుత్వాలపై కూడ వుంటుందనే విషయం మరచిపోకూడదు. ప్లానింగ్ కమిషన్‌లోని ప్లానర్స్, కేంద్రప్రభుత్వము మెషినరీయొక్క అసమర్థతవలన పరిస్థితులు యీవిధంగా వున్నాయి. మరచిపోకూడని ముఖ్యవిషయం మనదేశములో రోజురోజుకు పాపులేషన్ విపరీతముగా పెరిగిపోతున్నది. దానితో సమానముగానయినా నేషనల్ ఇన్‌కం పెరగడంలేదు. మనకున్న వనరులను సక్రమంగా ఉపయోగించుకొని నేషనల్ ఇన్‌కం పెంచుకోవడానికి ఎటువంటి ప్రయత్నాలు జరగడంలేదు. ప్రమాదకరమైన విషయం—పన్నుల భారం ప్రజలపై విపరీతంగా పెరిగిపోతున్నది. ఏదేశంలో కూడా ప్రజలపై ఇంత పన్నుల భారం లేదు. అందుకు ఉదాహరణగా నేను ఇంతకుముందు చెప్పిన విషయమే నిదర్శనం. అయిదు సంవత్సరాలలో విధించవలసిన పన్నులను మూడు సంవత్సరములలోనే విధించివేశారు. పన్నులు వసూలుచేయడమేగాని పన్నులు చెల్లిస్తున్నవారికి అవసరమైన సౌకర్యాలను మాత్రం

కలిగించడానికి ప్రభుత్వం ప్రయత్నించడంలేదు. ఇంతకాలమూ neglect చేసి యిప్పుడు వ్యవసాయం చాలా ప్రధానమైనది, దానిని అభివృద్ధిచేస్తేనే తప్ప దేశం బాగుపడదు, employment opportunities పెరగవు అని ఒక్కసారి తెలుసుకొని యీమధ్య దానిని గూర్చి మాట్లాడడం మొదలు పెట్టినారు. ఈవిషయాన్ని 1862 వ సంవత్సరములోనే అమెరికాదేశములో గుర్తించారు. వ్యవసాయాన్ని అభివృద్ధిచేసుకుంటేనే తప్ప పరిశ్రమలు అభివృద్ధి కావు, దేశం బాగుపడదు అని గుర్తించి అందుకు అవసరమైన చట్టాలన్నీ వారు చేసుకున్నారు. వారి అనుభవాన్ని తెలుసుకొని యింతకుముందే మనం ఆవిధంగా ప్రవర్తించి వుంటే యిప్పుడీ పరిస్థితిని ఎదుర్కొనవలసివచ్చేదికాదు. ఇప్పుడు దేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయవలెనని అనుకుంటున్నారు. వ్యవసాయరంగములో అభివృద్ధిని సాధించడం ద్వారా, ఏవిధంగా నేషనల్ ఇన్‌కం పెరిగేది లెక్కలు ఇచ్చారు. మనముందు వున్న లెక్కల ప్రకారం చూస్తే 2.5 శాతం కంటె సంవత్సరానికి ఎక్కువ పెరగడానికి అవకాశంలేదు. ఇప్పుడు మనం డెమోక్రటిక్ సోషలిజంను సాధించడానికి ప్రయత్నిస్తున్నాం. 2% rise in national income for 1962-63......National income at 48-49 price level........percentage of contribution to total national income Agriculture 38.6%........ఈవిధమైన లెక్కలన్నీ మనకు లభ్యంగా వున్నాయి. మైనింగ్, ఫాక్టరీస్, ఎస్టాబ్లిష్‌మెంట్స్, కమ్యూనికేషన్స్, రైల్వేస్, కామర్స్ అండ్ ఇండస్ట్రీస్, ఇతర అన్ని సెక్టర్సును పరిశీలించి చూసినప్పుడు మనకు ప్రధానమైనది వ్యవసాయమని తెలుస్తుంది. కాని, వ్యవసాయాభివృద్ధికి సంబంధించి ఒక గట్టి ప్రణాళిక యింతవరకు మనకులేదు. ఒక firm agricultural policy లేదు. లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకులు ఏర్పాటుచేసినప్పటికి, పూర్వపు మద్రాసు, హైదరాబాదులో 1946 కు పూర్వం చేసిన రూల్సే ఇప్పటికీ వున్నాయి. పదివేల రూపాయిలకు మించి ఏ రైతుకు అప్పు దొరకదు. దానికి ఒకటి రెండు సంవత్సరాలు పైరవీ చేయాలి. సులభమైన credit facilities లేవు. రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు లేవు.

సంవత్సరానికి దాదాపు 20 కోట్ల రూపాయల విలువగల మొక్కజొన్నలు (మేజ్) అమెరికానుండి ఇంపోర్ట్ చేస్తున్నాము. Maize starch product- అది బిస్కటు ఫ్యాక్టరీకి అవసరం. మనదేశంలో 20 కోట్లుకాదు 40 కోట్ల రూపాయల విలువగల మేజ్ అధునా మనం ఉత్పత్తి చేయించగలుగుతాము. మన స్టేటు గవర్నమెంటు, సెంట్రలు గవర్నమెంటుకు కో-ఆర్డినేషను లేకపోవడంవల్లనే యిట్లా జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో 5 లక్షలకంటే ఎక్కువే ఎకరాల భూమిలో మేజ్ సాగుచేయబడుతోంది. కేవలం ఒక్క కరీంనగర్ జిల్లాలోనే లక్షా 50 వేల ఎకరాలలో మేజ్ సాగుచేయబడుతోంది. హైబ్రిడ్ మేజ్ స్టేషన్సులో బాగానే పండిస్తున్నారు. కాని వాటి మార్కెటింగు రైతులకు తెలియదు. ఇంతవరకు లోకల్ కన్‌జంక్షనుతో

వుంది. బిస్కట్టు ఫ్యాక్టరీకి కావాలని వీరికి తెలియదు. వీనిని ఇంపోర్టు చేసుకోవలసిన అవసరం లేకుండా ఇండియా గవర్నమెంటు సబ్సిడీగాని, ధర గ్యారంటీగాని యిచ్చినట్లయితే మొత్తం 20 కోట్ల విలువగల మెయిజను ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి చేయగలుగుతాము. ఈ విషయం చెప్పిన ఆఫీసరుగాని, మంత్రిగాని— ఎవ్వరూ లేరు దేశం మొత్తం మీద Cane growers recognise అయినారు. 1929 నుంచీ యీపంట వస్తోంది. ఇది పెద్ద ఇండస్ట్రీగా తయారైంది. దీనిని perennial sower క్రిందనే వేస్తారు. మామూలు చెరువులక్రింద, మెట్టభూములలోను వేయడానికి వీలులేదు. కేన్ కొంత ఎక్స్‌పోర్టు చేస్తున్నాము కాబట్టి కేన్ గ్రోవర్స్‌కు ప్రొత్సాహమును యివ్వాలి; అంటున్నారు. తప్పకుండా యివ్వాలి. ప్రతి సంవత్సరం 150-200 కోట్ల రూపాయల విలువగల ధాన్యాలను 16-20 సంవత్సరాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాము. లేకపోతే కొంత ఎక్స్‌చేంజిని సేవ్ చేయవలసిందేకదా. మొత్తం paddy growersకు గాని, maize growersకు గాని ప్రొత్సాహమును యివ్వాలని, ధర గ్యారంటీ యివ్వాలనీ ఎంత కోరినా ఆ విషయం ఎవరూ మాట్లాడరు. పండిట్ నెహ్రూగారు శాస్త్రీయంగా సాంకేతిక విద్యను నేర్చుకొని దానిద్వారా అధికాహారోత్పత్తి చేయడానికి తోడ్పడాలని ప్రకటనలు చేస్తున్నారు. మనదేశంలో నేషనల్ ఇన్‌కంకు కంట్రిబ్యూట్ చేసే పెద్ద ఇండస్ట్రీ – మన రాష్ట్రంలోగాని, దేశంలోగాని - వ్యవసాయం కనుక వ్యవసాయదార్లకు సౌకర్యాలు కలిగించి ఫారిన్ ఎక్స్‌చేంజిని save చేయాలి. మాగాణి భూములైనాగాని ప్రాజెక్టులు లేకుండా చెరువులు వంటివివుంటే వరి పండించడానికి అవకాశం వుండదు. అందువల్ల వ్యవసాయదారులకు price గ్యారంటీ యివ్వాలి, ఈ సంవత్సరం అతివృష్టి అనావృష్టి అన్నిజిల్లాలలోను వచ్చింది. ఇట్లాగే రెండుమూడు సంవత్సరాలు repeat అయితే వారు భూములు వదలిపెట్టిపోవచ్చును. మనకు ఫరం అగ్రికల్చరల్ పాలసీ వుండాలి. ఇండస్ట్రియల్ ఫినాన్సు కార్పొరేషనువలెనే అగ్రికల్చరల్ ఫినాన్సు కార్పొరేషను ఒకటి ఏర్పాటుచేయాలి. కొద్ది రోజులక్రితమే ఇండియా గవర్నమెంటు 20 కోట్ల రూపాయలతో ఒక రీ-ఫినాన్సు కార్పొరేషను కూడ స్థాపించింది. దానికి ఎఫెక్ట్‌గా అగ్రికల్చరల్ ఫినాన్స్ కార్పొరేషను పెట్టి వ్యవసాయదారులకు credit facilities కలిగించాలి. ధర గ్యారంటీ వున్నది పంటలు పండించండి అని దీనిని re-orientate చేస్తేతప్ప వ్యవసాయంలో అధికోత్పత్తి జరుగదు. దానిపై ఆధారపడివున్న Industry, Transport మున్నగునవన్నీ కుంటుపడుతాయి. ఈ మధ్య కొంత reconcile నెపనలైజేషను చేయాలని ప్లానింగులో మార్పులు రావాలని అనుకుంటున్నారు. ఈమధ్యన స్టేట్ ఫినాన్స్ మినిస్టర్స్ కాన్ఫరెన్సు ఢిల్లీలో జరిగినప్పుడు టి. టి. కృష్ణమాచారిగారు స్టేటు ఫినాన్సెస్‌లో కొన్ని లోపాలున్నాయి. budgetary method, allocation of resources — మున్నగు విధానాలలో మార్పులు రావాలని చెప్పారు. re-centratilsaion - democracy అనుకున్న తరువాత కేంద్రంనుంచి రాష్ట్రాలకు

ఎక్కువ ఆదాయాలు కలిగించాలన్నారు. Join venture of States and Centre అని ఒక క్రొత్త స్లోగన్ పెట్టారు. అది ఎట్లా చేస్తారో తెలియదు. మొదట Uniformity in Sales Tax తెచ్చినట్లయితే బాగుంటుంది. రేషనలైజేషన్ ఆఫ్ టాక్స్ స్ట్రక్చర్ కూడ వస్తుంది, లిబరలైజేషన్ ఆఫ్ క్రెడిట్ వున్నది. దీనిని గురించి డిటెయిల్డ్‌గా చెప్పలేను, ఇవన్నీ ఇండస్ట్రీస్ కే గాకుండ అగ్రికల్చరుకు కూడ యిస్తే చాలా బాగుంటుంది. మనకు అగ్రికల్చర్ మెయిన్ ఇండస్ట్రీ కనుక లిబరలైజేషను మున్నగు సౌకర్యాలు ఎటువంటివి యిస్తున్నదో తెలుసుకోవలసిన అవసరం వుంది. డెట్ పొజిషను 8-10 రెట్లు పెరిగిపోయింది. Wasteful expenditure వుంటోంది. పబ్లిక్ అకౌంట్ కమిటీ రిపోర్టులు, ఆడిట్ రిపోర్టులు వుంటున్నాయి. 63 ఆడిట్ రిపోర్టులో....

"OUTSTANDING AUDIT OBJECTIONS

Nearly 93,000 objections other than those raised during local audit and inspections, covering a total amount of Rs. 44 crores approximately pertaining to the period upto March, 1962 were awaiting clearance at the end of July, 1962. Of the total of Rs. 44 crores Rs 4.85 crores relate to......"

ఈ విధంగా అబ్జక్షన్స్ వుంటే ప్రభుత్వానికివున్న debts, liability, commitments ఇవన్నీవుంటే ప్రజల్లో ఉత్సాహం వుండదు. లోకల్ ఆడిట్ ఇన్‌స్పెక్షను రిపోర్టులు చాల వున్నాయి.

"89 important cases of serious financial irregularities were reported to Government in 1961-62 for their special attention. All these cases are still outstanding (January, 1963)

The Public Accounts Committee (1960-61 and 1961-62 in their eighth, ninth and tenth successive reports have recommended that effective steps should be taken for expenditious settlement of the points mentioned in the reports."

ఇవేమీ సీక్రెట్ రిపోర్టులు కావు. వీటిపైన ప్రభుత్వం చర్య తీసుకోవాలి. Borrowing and Spendingలో gap లేకపోతే economy దెబ్బతింటుందని చెప్పగలను. ఎడ్యుకేషనులో ఎక్స్‌పెరిమెంట్స్ జరుగుతున్నాయి. హైయర్ సెకండరీ ఎడ్యుకేషనులో రిఫారమ్స్ కావాలని చెబుతున్నారు. ప్రాథమిక విద్యలోను, టెక్నికల్ ఎడ్యుకేషను

లోను కూడ మార్పులు రావాలి. ఇప్పటికే మన మెంతో అనౌన్స్ చేశామనుకుంటున్నాము. కాని పనిలేదు. మన చదువులకు, ఇక్కడి కండిషన్సుకు సంబంధం లేకుండా పోతోంది. 3-4 సూసాల క్రితమే ఇంగ్లాండులో ఎడ్యుకేషనులో రాడికల్ చేంజెస్ తీసుకురావాలని ఒక కమిటీని లార్డ్ రాబిన్స్ ఆధ్వర్యాన వేశారు. ఆ కమిటీ రిపోర్టు వచ్చింది. వచ్చిన 46 గంటలలోనే అందులోని ఎమర్జన్సీ మెజర్స్ అన్నిటినీ ఇంప్లిమెంటు చేస్తామని ప్రభుత్వం అనౌన్స్ చేసింది. ఇంగ్లాండులోవున్న సాంకేతిక విద్య అవుట్ ఆఫ్ డేట్ అయిపోయింది అని ఆ కమిటీ 7 దేశాలలో తిరిగివచ్చి ఇంగ్లాండులో వున్న సాంకేతికవిద్య 18వ శతాబ్దానికి అక్కరకు వచ్చేలా వుంది తప్ప యిప్పుడు పనికిరాదని, 1980-81 నాటికి 56 వేలమందిని సాంకేతిక విద్యలో నిపుణులుగా తయారుచేయాలని — దానిని 48 గంటలలో ఇంప్లిమెంటు చేశారంటే యిది చాలా ఆదర్శప్రాయం. ప్రజంట్ స్టాండర్డ్ ఇప్పుడున్న కండిషన్సు irrelevantగా వున్నాయని చెప్పారు మనదగ్గర irrelevant మాత్రమే కాదు, outmodedగా కూడ ఉన్నాయని చెప్పాలి. చదువుకున్న వారికి ఉద్యోగాలు దొరక్కపోతే వారిగతి ఏమవుతుందో మంత్రులకు, మాకుకూడ తెలుసు. ఫినాన్సు లేకుండా expansion చేస్తున్నాము. కాని consolidation అధ్యాపకులకు వేతనాలు సరిగాలేవు. ఎక్విప్‌మెంటు లేదు. టెక్నికల్ ఎడ్యుకేషను గురించి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ఇది అన్నిటికంటె ముఖ్యమైనదని గుర్తించాలి.

విద్య అనేది డెమాక్రసీకి pre-requisite దానిని re-orient చేయడానికి శ్రద్ధ తీసుకోవాలి. సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చుచేసే మొత్తం డబ్బును సాంకేతిక విద్యకు, టెక్నికల్ స్కూల్సుకు ఖర్చు చేయాలి, ఇందులో మార్పు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాజమండ్రి పేపర్ మిల్సు గురించి cabinet decision అని ముఖ్యమంత్రిగారు ఇప్పుడే సెలవిచ్చారు. ఆ ప్రశ్నే అడగాలని అనుకున్నాను—ఇది Cabinet decision అవుతుందా, spokes man చెప్పినదా లేక officials decision అవుతుందా అని అడుగుదా మనుకున్నాను. గవర్నమెంటుకు ఉన్న మైనార్టీ షేర్లను అమ్మి న Industrial Development Corporation ఆధ్వర్యానవో కొన్ని public industries తీసుకోవాలనే ఉద్దేశాన్ని కూడా ముఖ్యమంత్రిగారు చర్చకు తీసుకువచ్చారు. ఆ కమిటీలో ప్రతిపక్షనాయకులు కూడా ఉన్నారు, గవర్నమెంటు తరఫున ముఖ్యమంత్రిగారు Industries మంత్రిగారు మిగతా ఉద్యోగులు ఉన్నారు, అది discssions కు వచ్చింది, రాజమండ్రి పేపరు మిల్సు గురించి ఒక నోట్ సర్క్యులేట్ చేసారు, డిస్కషన్‌కు వచ్చినపుడు నేనుకూడా అక్కడే ఉంటిని. ఈమధ్యనే ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షాలు ఒప్పుకున్నారు, ప్రతిపక్షాలు committee అయినా publicలో commit కాదని ప్రకటన చేసారు. నేను చూచాను. రాజమండ్రి పేపర్ మిల్సు గురించి రివ్యూ చేస్తే ఇంతకాలం ఎందుకు ఉంచారా అనిపిస్తుంది. రాజమండ్రి పేపర్ మిల్లును 1928.

1929 లో మద్రాసు గవర్నమెంటు ఒక ప్రైవేటు పార్టీనుంచి తీసుకున్నారు. అప్పటికే దానిది outmoded machinery. Craft, rough paper తప్ప మిగతా రకాలు అక్కడ రావడానికి అవకాశంలేదు. టారిఫ్ కమిషన్ రిపోర్టు ప్రకారం ఈ రెండురకాల పేపరునే తప్ప మిగతావాటికి వీలులేదని ఒక జడ్జిమెంటు మాదిరి చెప్పారు. కాగితాలకు ఈమధ్య depression వచ్చింది, మూడు నాలుగు సంవత్సరాలుగా profits రావడానికి వీలులేకపోయింది. ఆ కాగితం ఎవరికి అవసరంలేకుండా పోయింది. ప్రొడక్షన్ raise చేయాలనుకున్నా తోచడంలేదు, ఈ మాదిరిగా loss వస్తోంది, ఈ విధంగా loss వస్తున్నప్పుడు tax payer మీ ideology nationalisation కాదా అనడానికి లేదు. Profits వస్తున్నాయా, లేదా అనేదే ముఖ్యం. మన ideology అయిన democratic socialism లో కూడా private sector ఉండకూడదా అనేది చూడాలి. ప్రభుత్వం చెప్పే సమాధానం కాకపోవచ్చు. రాజమండ్రి పేపర్ మిల్లుకు క్రొత్తగా ప్లాంటును గవర్నమెంటు ఆర్డరు చేసి తెప్పించే అవసరం లేకుండెను. రెండున్నరకోట్లు ఖర్చుచేసి మాసమునకు లక్ష రూపాయలవరకు వడ్డీకడుతున్నాము ఇంతవరకూ దానిని ప్రొడక్షన్‌లోనికి తీసుకురాలేదంటే ఆశ్చర్యకరమైనవిషయం. ఈdecisionతీసుకోవడం శుభసూచకం. అయితే అది firm decisionకావాలని కోరుతున్నాను.Cabinet decision అన్నారు కాబట్టి conivnce అయినాము. అందుకు సంబంధించిన facts and figure ఇస్తే మెంబర్లు study చేసుకోవడానికి వీలుంటుంది, మానేజిమెంటు ఎవరిదైనా మనకు సిరిపూర్ పేపర్ మిల్సు ఉన్నాయి. రాజమండ్రి పేపరుమిల్లు One of the oldest paper mills in India. దానిని సరిగా చేయజాలక పోతున్నామంటే ప్రభుత్వం అయిదు సంవత్సరాలుగా చేసిన లోపాలే కాకుండా erst while మద్రాసు ప్రభుత్వంకూడా దానికి కారణమని అనుకుంటున్నాను. రాజమండ్రి పేపరుమిల్లు 1928 నుంచి నడుస్తోంది. సిరిపూరు పేపరు మిల్లు 1952 నుంచి నడుస్తోంది. ఈ రెండింటి Statisos చూస్తే—సిరిపూరు మిల్లుకు 1952-53 లో 5530 టన్నులు ఉత్పత్తి ఉంటే ప్రస్తుతం 17405 టన్నులు ఉంటోంది. ప్రతిరోజు 130 టన్నులు ప్రకారం పేపరు చేస్తున్నారు. Labour position improve అయినది. Profits చాలా earn చేసారు, 40 లక్షల 32 వేలవరకు తీసారు అనుకోంటి, ఈ మాదిరిగా అయితే ప్రభుత్వానికి లాభం ఉంటుంది. షేర్ హోల్డర్లకు లాభం ఉంటుంది. రాజమండ్రి పేపరు మిల్లును ప్రత్యేకంగా ఏ పార్టీకి ఇవ్వాలనిలేదు అనుకుంటాను, అది డెమాక్రెటిక్ సిద్ధాంతంకూడా కాదు. ఇండియా అంతా wide publicity చేసి ఆ విధంగా private participation రావాలని ఆశిస్తున్నాను.

Smt. Roda Mistry (Juble Hills):Speaker Sir; there is no doubt that theGovernor'sAddress will be welcomed in many respects; however it is outstanding in one that it has completely forgotten some of the most important problems of

humanity-I mean Welfare and related subjects.

It is my bounden duty to bring to the notice of this hon. House and Government that Welfare of humanity is the most important factor in building up a healthy, strong and well-integrated Welfare State; and how necesary and imperative it is to devote adequate attention to it?

I shall point out a few of the most pressing problems which demand immediate solution.

The Beggar Problem:- There are thousands of beggars in the State, some of whom even disabled and incapable of looking after themselves, who are a sad reflection upon our democracy, but no reference occurs in the Governor's Address regarding this. Are we to conclude our popular Government is not interested in this acute problem ?

The Working Group appointed by the Government for the III Five Year Plan submitted a scheme regarding this problem, in view of the severe discussions which evolved round the families of the beggars. The Committee finally approved a scheme for workshops for the physically handicapped at a cost of Rs. 20 lakhs. This was done because the Committee realised the difficulties of the beggars who, if remanded and sent into the Home, would find that their families would in turn have to beg for a living. However, when the final proposals came up, the allotment for tackling the problem had been reduced to Rs. 76,000 or so, and no mention of method of implementation was made. Now, we find the Act is enforced and announcements are made that Beggar Homes for 250 persons have been opened by the Municipality. Speaker, Sir, this certainly was not approved by the Committee who had submitted the scheme earlier mentioned by me.

The Beggar Homes would naturally involve the State in undue expenditure, without even touching the fringe of the problem and will create unrest and a loss to the Treasury, because they will have to feed these beggars for their life time, as they will return again and again for repeated offences, whilest their families will be completely ruined for this generation at least.

SLUMS:— Then, Speaker Sir, there is the ever present and important problem of slums throughout the State, especially in Hyderabad and Secunderabad. Nothing is mentioned about this also. And far from the problem being solved on practical lines, notices have been served on the hut-dwellers to clear out. Where will they go and what sufferings they may have to undergo has probably not been given any thought by the concerned authorities. But why?

The Government of India in the Ministry of Housing were willing to extend their complete co-operation and aid to solve this problem through loans and subsidies.

In reply to an unstarred question No. 3359 dated 5th September 1961 in the Loksabha, the Deputy Minister of Works, Housing and Supply, Government of India (Sri Anil K. Chanda) gave the following answer:

"(a) A sum of Rs. 89 lakhs is likely to be allocated to Andhra Pradesh during the 3rd Five Year Plan period for the implementation of the Slum Clearance Scheme, of which Rs. 67 lakhs will be Central assistance and the balance amount will be States' own contribution.

(b) The Andhra Pradesh Government have not yet communicated the details of their slum clearance projects to be undertaken in the Third Five Year Plan. Under the revised procedure, the State Government are competent to sanction the projects, upto their Third Plan

allocation under the Scheme, without obtaining the prior approval of the Central Government."

We would like to ask, Mr. Speaker Sir, how much of this amount was claimed from the Centre and utilised. We do not know; we would like to ask that.

Welfare of women, children Scheduled Castes and others:- What about the welfare of women, children and of the Scheduled castes and the Backward Classes? Are they not to be taken note of? The mere mention of the Institute of Tribal Cultural Research and Training Institute does not help much, while these people have become more restless than before. And after all, the population of tribals is not so considerable as that of the other suffering humanity.

Women and children have their own problems which should be given proper attention. The younger generation has to grow up and we have to equip them with all that can make them capable of upholding our freedom and democracy and running our administration at least satisfactorily.

Housing :- In the case of the C.I.B. houses which are to be sold, it is a matter of regret that the price demanded by the Board is not fair or just. There are houses which were built by various Government Departments and subsequently handed over to the Board, some of which date back to 40 to 50 years such as those in the 'A' Battery lines. The buildings have deteriorated and complaints of cracks and leaky roof appear very often in the press. Further, numerous tenants have improved their houses by installing electric and drainage systems at their own cost because these were never provided by the C. I. B. At least betterment charges may be deducted from the cost.

Legislation :- The reference to legislation is admirable, and I think these laws will go a long way to meet the current legislative needs, but here again it is surprising to note that one of the most vital items of Welfare Legislation has not been given any place.

I refer to Blindness. In this connection, it has been established, as may be known to this Hon'ble House, that eyes can be grafted and this grafting is called Corneal Grafting. That is healthy eyes are grafted into the blind persons so as to restore their sight. Almost all States have enacted laws to ensure Corneal Grafting and the establiushment of Eye Banks, but our State has not yet done anything in this regard although a draft bill is already with the Government for the last several years.

Mr. Speaker, Sir, it is the anxiety of welfare workers to promote welfare activities which makes them greatly dejected if proper attention is not paid to this problem. A mention in the Governor's address of welfare is usually a source of great inspiration.

Lastly the responsibility of the Government has by no means ended by transferring a part of social and other welfare works to Samithis and Zilla Parishads, although this is how it should be administered eventually for relief of the deserving. But it will take time for Panchayat Samithies and Zilla Parishads to undertake this work successfully. Until then the Government will have to keep a very sharp look out to ensure that our fellow brethren are not put to any inconvenience.

With these words and observations I support the motion for thanking the Governor. Thank you.

Sri P. Anthony Reddy (Anantapur) : Mr. Speaker, Sir, I thank the Government for briefly enumerating their

policies with certain aspects of developmental activities. The Government has given the highest priority for agriculture and they have already implemented a number of schemes by which the poor ryot can produce more with some help of the Government. The Government deserve congratulations for formulating the new subsidy scheme by which they give a ryot Rs. 750/- subsidy and Rs. 1250 loan and also for liberalising the grant of these amounts even for a poor ryot for which I said Government deserve congratulations. The Government has also liberalised the granting of fertilisers In certain cases they give free grant or fertilisers. In other cases they give fertilisers as loan to be repaid after the crop is harvested. Therefore I feel the Government is doing much for the ryot though they have taxed him much recently. Next, the Government has also given lot of funds for minor irrigation works. As a matter of fact at the Zilla Parishad and Samithi levels we are not able to utilise these amounts, especially for want of proper overseers and minor irrigation supervisors. If the Government allows at least one minor irrigation overseer for every block I think we can improve our minor irrigation schemes and at the same time give greater agricultural production. Sri Sundarayya has rightly pointed out one aspect by which he said that the ryot, though produces much, is not able to get the proper price, when he is to sell his products while the consumer has to pay much more for the same agricultural produce. In between these two stages, a businessman enters and he knocks the difference in price almost for nothing. I suggest that the Government liberalise produce-loan schemes so that every ryot gets a loan on offering his produce as security till a better price is realised and he can repay the loan. This scheme is already existing in

rural banks and large-scale societies but not in credit societies. If the scheme is also introduced in credit societies and the Central Banks are given more amounts for these produce-loans, I am sure it will give a great relief to the poor ryot.

Next, Sir, I would like to mention about Panchayat Raj institutions. The Government deserves congratulations for decentralising and it is also decentralising at every stage and the regional conferences that are held, are to a great extent broadening the views of the Government and make them implement decentralisation still further. Here I would like to differ with one of our friends who said yesterday that the Social Welfare Schemes are not properly done. I for one, feel that the Panchayat Raj institutions are reaching the really poor man much better than the official was reaching them. Hitherto official had to make some cursory enquiry and offer these helps to the poor Harijan or Girijan and often that Harijan or Girijan instead of utilising the help given to him for improving his social status, often spends it for his personal needs and his social status was never improved. Through the P. R. institutions we are seeing that at least a few of them do not misuse this amount for personal needs and do something either to improve his agricultural land or to have a better house and so on and thus see that the status of the poor Harijan or Girijan is to a great extent at least improved. Therefore the plea that P. R. institutions should not have anything to do with the distribution of social welfare grant is not correct.

Another thing is that the P. R. institutions are not able to give proper drinking water supply to a number of villages where there is no water supply at all. In Alur

and Adoni taluks of Kurnool District and Kalyandrug of Anantapur district there are villages which depend solely on rain-collected water for drinking purposes. This has been existing for the last 20, 30 or even 40 years. Recently the Government launched a scheme by which they said that by the end of the Third Five Year Plan no village should go without a drinking water well but unfortunately somehow or other this scheme is not being pushed through. The Zilla Parishads and Panchayat Samithis have prepared priority schemes but still the poor villages where there is no water supply are not able to get some water. Here I request the Government to get some water diviners; there are a number of water diviners in the State. In Anantapur district there are two or three very good water diviners. Send them to these villages; let them divine and locate the place where water is available and see that these villages where there is no water supply at all, are immediately given a well and water supply. If this is done I think the drought-affected areas of Kurnool and Anantapur district will be very grateful to the Government.

Next I come to education. Recently the Prime Minister was telling that elementary education should also be given the highest priority Our Government has really given the highest priority to elementary education in only one sense, i. e., introducing compulsory education. Our strength in elementary schools has gone up by 60%; it is a good sign but unfortunately the Government is not able to provide the teachers for these schools. At present in some of the areas of our State the teacher-pupil ratio is 1 : 60 and in some cases it has gone up to 1 : 80 or even 1 : 100. That is because the Government is not able to give enough of teachers. Recently when Humayun Kabir was addressing the Education Ministers'

Conference he was telling us that the Government of India has 2 crores of rupees for improvement and increase of teachers but many States have not utilised this amount. Secondly he was telling us also that there are 10 crores of rupees loans to be given to the States for improving the school buildings of the elementary schools. Even this amount also is not utilised by the States. I do not know whether our State has utilised this or not; but I am sure the state of our schools has not improved. We are short of teachers and our schools are overcrowded and our schools are located either in dilapidated buildings or in old choultries or in some cases even in unhealthy cattle sheds. Can't we do somthing to see that every village is provided with school building? Of course the present plan of building is very costly; a single room costs about Rs. 4000/- in a poor district like Anantapur; it is too much for a poor country like ours. The Government can have a plan by which we can have a school room for a few hundred rupees. If the Panchayat Samithis and Zilla Parishads are given some freedom to construct strong but simple buildings for Rs 600 or Rs. 700, I am sure some of us will take the lead and do something for providing at least some school buildings for our elementary school children. Secondly our schools are ill-equipped. Without any equipment it is not possible for the teacher to teach something to the poor children. The environment in the village is very poor. It is only in the schools that the children can learn anything and if they do not have a map, if they do not have a proper black-board, if they do not have some teaching aid by which they can make the child understand one or two words, it is not possible for the poor teacher to teach these poor children. Therefore, I request the Government to make use of this offer of the Government of India for increasing the number of teachers, for improv-

ing our school buildings and see that every village is provided with a school building costing at least Rs. 600 to 700 and equipment of Rs. 50 to 60 to teach these poor children. If that is done I am sure the quality of our elementary education will rise a little and the enxiety of our Prime Minister that Education should be given highest priority will to some extent be implemented.

Lastly, Sir, I would like to tell that the Government has given us priority for power but unfortunately the villagers have no hope of getting power for agricultural purposes while they see the electric lines passing through the village. The villagers do not want power for luxuries, to electrify their houses or to run the refrigerators or radios. What they want is some power to run a motor and cultivate efficiently a few acres of land. For every village where there is electricity, a number of villages go without power supply for agricultural purposes; that is their anxiety. Therefore I request the Government to do something to see that every village gets electricity and every well gets power and that the agricultural production of our country is increased.

Thank you.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): అధ్యక్షా, గవర్నరుగారి సందేశంలో ప్రధానమైన విషయాలు మరుగుపరచబడినందుకు నేను చాల విచారాన్ని తెలియచేస్తున్నాను. ముఖ్యంగా ఇటీవల వరదలకు సంబంధించి ప్రభుత్వం ఇంకా అబ్జర్వ్ చేస్తున్నదని చెప్పటం వరదవల్ల కలిగిన నష్టాన్ని ప్రభుత్వం ఏ దృక్పథంతో, ఏ దృష్టితో చూస్తున్నదో, దానికెంత ప్రాధాన్యత ఇస్తున్నదో గవర్నరుగారి ప్రసంగం రుజువుచేస్తున్నది. 25వ తేదీ రాత్రి కుంభవృష్టి కురవడం, 26 వ తేదీ భీభత్స పరిస్థితి ఏర్పడటం, శ్రీకాకుళం, విశాఖపట్టణం, కృష్ణా, గోదావరిజిల్లాలలో, గుంటూరుజిల్లాలో చాలా ప్రాంతాలు మునిగిపోవటం, ప్రజలు నిరాశ్రయులు కావటం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా వెళ్ళి పరిస్థితులన్నీ చూశారు. అయినా 9 వ తేదీన జరుగుతున్న శాసనసభ సమావేశంలో గవర్నరుగారి ప్రసంగంలో పరిస్థితులను పరిశీలించి ఏమి చర్య తీసుకోవాలో తరువాత ఆలోచిస్తా

మని చెప్పటం ప్రభుత్వం వరద బాధితులపట్ల ఉదాసీనత చూపటం అవుతుందని మనవి చేస్తున్నాను.

ఇక, ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు బాక్‌వర్డ్ క్లాస్ లిస్ట్ గురించి ఇచ్చిన జడ్జిమెంట్ విషయం పెద్దలందరకూ తెలుసు. వెనుకబడిన తరగతులవారికి ఏర్పడిన విషమపరిస్థితివిషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకొనబోతున్నదనేది ప్రధానమైన సమస్య. గవర్నరుగారి ప్రసంగంలో దీనిగురించి కూడ ప్రసంగించకపోవటం ప్రభుత్వం దీనిపట్ల ఉదాసీనత చూపటమేగాక మూకీభావం వహించి ఈ సమస్య ఈ రూపంగా తొలగిపోవటమే మంచిదని భావిస్తున్నట్లు సందేహించటానికి అవకాశం కలుగచేస్తున్నదని అనుకోవలసివస్తున్నది. నేను హైకోర్టు ఇచ్చిన తీర్పును విమర్శించటంగాని, శంకించటం కాని చేయటంలేదు. రాజ్యాంగచట్టంలో వ్రాయబడ్డ అనేక విషయాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం జి. వో.లో ఉపయోగించిన భాషను దృష్టిలో పెట్టుకొని హైకోర్టువారు ఒక నిర్ణయానికి రానచ్చు. ప్రభుత్వం బాధ్యత వహించి హైకోర్టువారిచ్చిన తీర్పుమీద తిరిగి సుప్రింకోర్టుకు అవసరమయితే అప్పీలు చేసుకోటానికి పూనుకోవటమో లేదా ఇచ్చిన జి. వో. ను సవరించటమో చేయవలసిన కర్తవ్యం ప్రభుత్వం మీద వుందని నేను ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. మొట్టమొదట 1950 వ సంవత్సరంలో మన రాజ్యాంగచట్టం ఆమోదించిన వెంటనే ఇదే సమస్యపై రిజర్వేషను చెల్లదు, అది ఆర్టికల్ 15 లో ఆర్టికల్ 29 (2) అనుసరించి డిస్క్రిమినేషన్ చూపటం తప్పు అని మద్రాసు హైకోర్టులో పౌరులు రిట్ వేయటం, హైకోర్టువారు ఆ రిట్‌ను ఆమోదించి న్యాయసమ్మతమైన వాదమని అంగీకరించి తీర్పు ఇవ్వటం దానిమీద మద్రాసుప్రభుత్వం సుప్రింకోర్టుకి అప్పీలు చేసుకొనటానికి హైకోర్టువారి పర్మిషన్ పొందటం, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వద్దకు రాయబారం వెళ్ళి మొట్టమొదటిసారి రాజ్యాంగ చట్టానికి సవరణ తీసుకురావటం జరిగింది. 1950 వ సంవత్సరంలో ఆర్టికల్ 15 కు క్లాజు 4 అనేది చేరుస్తూ ఒక ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చిన సంగతి ముఖ్యమంత్రిగారికి, పెద్దలందరికి, అనేకమందికి తెలుసు.

Clause (4)—"Nothing in this Article or in Clause 2 of Article 29 shall prevent the State from making any special provision for the advancement of any socially and educationally backward class of citizens or for the Scheduled Castes or for the Scheduled Tribes."

అనే ఈ క్లాజును ఆర్టికల్ 15 కు చేర్చారు. ఆనాడు సుప్రింకోర్టు చట్టసూత్రాలకు విరుద్ధం అని చెప్పబడ్డ రిజర్వేషన్ అనేదానిని న్యాయసమ్మతంగా గుర్తింపచేసినారు. ఇటీవల కేంద్రప్రభుత్వం తన ధర్మాన్ని, బాధ్యతను విస్మరించి ఎకనమిక్ క్రైటీరియా వుండాలని ఇచ్చిన సర్క్యులర్ వల్ల అయితేనేమి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు

వల్ల అయితేనేమి వీరికి భంగం కలుగుతున్న సందర్భంలో ప్రభుత్వం ఇది ఎందుకు గుర్తించలేదు. దానికి తగిన చర్య ఎందుకు తీసుకోలేదని అడుగుతున్నాను. కులాల వారీగా వున్నవారు బాక్‌వర్డ్ క్లాస్ definition క్రిందకు ఎలా వస్తారని పెద్దలు కొందరు సందేహించవచ్చు. సమాజంలో వున్న వాస్తవపరిస్థితిని మనం గమనించాలి. వివరాలలోనికి వెళ్ళే వ్యవధి నాకు లేదు కాని, కులాలు వృత్తినిబట్టి ఏర్పడ్డాయి. మంగలి పని చేసేవానిని మంగలి అని, చాకలిపని చేసేవానిని చాకలి అని అన్నారు. ఒక చాకలి కాని, మంగలికాని వెనుకబడ్డవాడు కాదు అని చెప్పటానికి ఎవరూ సందేహించరని నా విశ్వాసము.

Social backwardness అనేది ఏవిధంగా మనం నిరూపణ చేయగలుగుతాము అనేది ప్రధానంగా ఆలోచించవలసిన విషయమని మనవిచేస్తున్నాను. ఇది దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా Social and educational backwardness కు definition కు సంబంధించిన జాబితాగా దాన్ని ప్రకటించుకొని దానికి యివ్వవలసిన న్యాయమైన రక్షణలు ఏవేవైతే హామీలు యివ్వబడ్డవో రాజ్యాంగచట్టంలో తమరు పరిశీలిస్తే Article 15 (4) లో యిలావుంది—

"Nothing in this Article or in Clause 2 of Article 29 shall prevent the State from making any special provision for the advancement of the socially and educationally backward classes of citizens or for the scheduled castes or for the scheduled tribes ......

Article 46—"The State shall promote with special care the educational and economic interests of the weaker sections of the people, and in particular, of the scheduled castes and the scheduled tribes, and shall protect them from social injustice and all forms of exploitation."

ఇటువంటి పవిత్రమైనటువంటి హామీ మన రాజ్యాంగచట్టంలో యిచ్చి కూడా, వాటికి ఈనాడు భాషలో వున్నటువంటి లోపాలవల్లనో, మెలకువలవల్లనో, High Court యిచ్చిన Judgement వల్లనో హక్కులకు భంగం కల్గుతున్నప్పుడు ప్రభుత్వం వెంటనే తగిన చర్య తీసుకోవలసిన అవసరం వుంది. Article 15 కు amendment సందర్భంలో నాల్గవ క్లాజు చేర్చేటప్పుడు పార్లమెంటులో కొంతమంది పెద్దలు ఇదేవిధంగా సందేహాలు ప్రకటించి దాన్ని ప్రతిఘటించగా, మన ప్రధానమంత్రి గారు ఈ 4 వ క్లాజును బలపరుస్తూ చెప్పినటువంటి విషయాలు తమకు కొన్ని మనవి చేస్తున్నాను.

"The fact remained that we are faced with a situation for which the present generation is not to be blamed and we have to do something for the communities which are backward educationally and economically and in other respects if we wish to encourage ....in these matters......"

అంతే కాకుండా—

"In our Directive principles of policy we have talk of removing inequalities, of raising the people in every sphere, socially, educationally and economically, of reducing the distance which separate the groups of class of individuals from one another and points out........Because 80 per cent of our people are backward in all these respects, it does not alter the fact that we have to tackle the problem of backwardness. It is no good saying that because 80 per cent of our people are backward, we shall simply accept the position and do nothing. We have to give them opportunities economically and educationally and others......"

ఆవిధంగా వారు పార్లమెంటులో క్లాజు నాలుగును బలపరుస్తూ ఈ amendment అనేది క్లాజు 4 ను చేర్చి తీర్మానించారు. రాజ్యాంగ చట్టములోని 340 సూత్రంలో కూడా Backward class యొక్క conditions study చేసి వారి ఆర్థిక సాంఘిక అభివృద్ధికి ఏ ఏ చర్యలు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు తీసుకోవాలో నిర్ణయించడానికి ఒక కమీషన్‌ను వేయాలని చెప్పబడింది. ఆ కమీషను రిపోర్టు రావడం జరిగింది. దాన్నిగురించి ఎలాంటి చర్య ఇంతవరకూ తీసుకోలేదు. స్వరాజ్యము వచ్చి 16 సంవత్సరాలు పూర్తిఅయి 17 వ సంవత్సరం నడుస్తున్నా, రాజ్యాంగచట్టములో పొందుపరచిన హామీలు అమలుపరచుటకు చర్యలు తీసుకొనుటకు బద్ధులు ఉన్నటువంటి సౌకర్యాలు, చదువులకు సంధ్యలకు అయితేనేమి, కాలేజీలలో admissions అయితేనేమి ఉద్యోగాలలో వుండేటటువంటి కాస్తో కూస్తో సౌకర్యాలనుకూడా సమగ్రంగా ఊకబెరికే ప్రయత్నం జరగడం ఇది రాజ్యాంగ చట్టంలో చెప్పబడ్డ హామీలకు భంగపరచడమే అవుతుందని మనవి చేస్తున్నాను. అందువల్ల తద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే — యీనాడు ఆంధ్రప్రదేశ్ High Court యిచ్చిన జడ్జిమెంటు వల్ల కాముఁ అనుసరిస్తున్న Backward class పట్ల కాస్తో కూస్తో చూపుతున్న సౌకర్యాలు అమలు జరపకపోవడంలో ఇబ్బంది

దులు ఉన్నట్లయితే వెంటనే వారు అప్పీలుకు పూనుకోవలసిన కనీస కర్తవ్యం వుందని మాత్రం మనవి చేస్తున్నాను.

Flood రిలీఫ్ గురించి చెపుతాను—ఏఏ ప్రాంతాలలో Floods వచ్చాయో అని observe చేసినటువంటి సందర్భాలు లేవు. చేలు మునిగిపోయి కంపుకొడు తున్న ప్రాంతాలను గురించి వెంటనే రిలీఫ్ అనేది పూర్తి రెమిషన్ డిక్లేర్ చేయడం కాకుండా, ఇసుక మేటలు వేసినటువంటి ప్రాంతాలలో వాళ్ళకు 'రిక్లమేషన్' కి Grant-in-aid ఇవ్వడం విత్తనాలు, గడ్డి వగయిరాలు వరద బాధిత ప్రాంతాలకు సరఫరా చేసే చర్యలు వెంటనే తీసుకోవాలనీ, ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు పంపడానికి బదులు మేము యింకా ఆలోచిస్తున్నాం, పరిశీలిస్తున్నాం, watch చేస్తు న్నాం అని చెప్పడం న్యాయం కాదని మాత్రం మనవి చేస్తున్నాను. Additional Land Revenue గురించి 1931 మార్చి నెలలో కరాచీలో కాంగ్రెసు పవిత్ర మైన ప్రణాళికను తయారు చేసినది. ఆ ప్రణాళిక వలననే భారతదేశంలోని ప్రజలం దరూ కాంగ్రెసుపట్ల గౌరవం చూపారని మనవి చేస్తున్నాను. దాన్ని గురించి ప్రత్యే కంగా చెప్పవలసిన అవసరం లేదు. కరాచి కాంగ్రెసు ఆర్థిక ప్రణాళికలో యీ విధం గా చెప్పబడ్డది :

"The system of land tenure and revenue, the rent shall be formed by an equitable adjustment made of the burden on agricultural land immediately giving relief to the small peasantry by a substantial reduction of agricultural rent, the revenue now paid by them and *in cases of uneconomic holdings, exempting them from rent.*"

చిన్న చిన్న రైతులమీద ఇప్పుడు చెల్లిస్తున్న భూమిశిస్తు తగ్గించడానికి పూనుకుం టామని గాంధీగారి సమక్షమున తయారుచేసి 1931 మార్చిలో కరాచి కాంగ్రెసులో చేసిన తీర్మానాన్ని యీనాడు కాంగ్రెసు అధికారంలోనికి వచ్చిన తరువాత పూర్తిగా భగ్నపరచి ధిక్కరించడమేగాక భారతదేశంలో తలపెట్టిన శిస్తులు 100 కి నూరుపాళ్ళు అంటున్నారు కానీ అవి ఐదు వందల పాళ్ళు ఆరువందల రెట్లు అధికంగా పెంచి బ్రతు కులే దుర్భరమైపోయేలాగా చేస్తున్నారని వేరే చెప్పవలసిన పనిలేదు. ఒక ద్రూపాయికి మూడు నుండి ఆరు రూపాయలు శిస్తు పెరిగింది. ఆ విధంగా ప్రజలు బాధపడు తున్నారు. కాబట్టి నేను మనవిచేసేదేమిటంటే ఈ బిల్లును ఉపసంహరించుకోవలసిన అవసరం యెంతయినావుంది. ప్రజలకు స్తోమతవుండి ఆ శిస్తులు కట్టడం లేదు. కట్టక తప్పదు కాబట్టి కడుతున్నారు. దీనివల్ల చాలా విషమ పరిణామాలు జరిగే అవకాశం కూడా వుంది, కాబట్టి అట్టి పరిణామాలు రాకుండా చూచుకోవడం ఎంతయినా అవ

పరం. Waste lands గురించి కొంత చెప్పదలచాను. మీరు డబ్బు కట్టుకోండి మీకు పట్టాలు యిస్తామని అనేక communications ఇచ్చి డబ్బు deposit చేయించుకొని పట్టాలు యివ్వవలసిన stage లో కొత్త policy ఆటంకపరచడం వల్ల యివ్వలేదు. అది అంత భావ్యమైనది కాదు. ధర్మమైనటువంటి విషయం కాదు. అందువల్ల ఏఏ కేసులలో ప్రభుత్వం వారు పట్టాలు యివ్వలేదో విచారించి వెంటనే కొత్త పాలసీవల్ల యేవిధమైనటువంటి ఆటంకాలు లేకుండా వాటిని ఉపసంహరించుకొని వారి వారికి వెంటనే పట్టాలు యిప్పించే ప్రయత్నం చేయాలని మాత్రం నేను మనవి చేస్తున్నాను.

Food production గురించి కేంద్రప్రభుత్వం అయితేనేమి, రాష్ట్ర ప్రభుత్వం అయితేనేమి చాలా ప్రకటనలు చేస్తున్నారు. వాస్తవానికి food production యేవిధంగా జరుగుతోందని ఆలోచిస్తే ముఖ్యంగా మన కేంద్ర ప్రభుత్వమువారి Policy మనము విచారించినట్లయితే ఒక ప్రక్క 17 వ amendment అనేది తెచ్చి భూములమీద వున్న హక్కును తొలగించి భారతదేశంలో వుండే ప్రతి అంగుళం కూడా estate క్రింద పరిగణించబడుతుంది. అందువల్ల రాజ్యాంగ సవరణ బిల్లును ఒక ప్రక్క పార్లమెంటులో పెడుతూ, రైతులకు సౌకర్యాలు యిస్తామని చెప్పడం, ఉత్పత్తి యెక్కువ కావాలని చెప్పడం కేవలం వాక్ రూపంలో వుండిపోతుంటే కానీ, సహకార సేద్యం అనేది యేవిధంగాను, యెంత చెప్పినా గత అయిదు సంవత్సరాల నుంచి ఘోషిస్తున్నా, యెంత ప్రచారం చేసినా ప్రచారం చేసినవారు సైతం సహకార వ్యవసాయానికి పూనుకోలేదు. కాబట్టి వారికి యీవిధంగా కాదు అంతకంటే మార్గం లేదని మొత్తం భూమిమీద వుండే ప్రాథమిక హక్కునే ప్రభుత్వం సంక్రమింప చేసుకునేటటువంటి రాజ్యాంగ చట్టాన్ని యీ సవరణ తెచ్చిపెడుతుంది. ఇది న్యాయంకాదని మాత్రం నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా! దానిమీద అనేకమంది ఇందులో ఏమీలేదు, అదంతా అబద్ధ ప్రచారం, ఇదంతా స్వతంత్ర పార్టీవారు చేస్తున్నారు. నమ్మవద్దని కూడా మంత్రులుగావున్న పెద్దలందరూకూడా గ్రామాలమీదకు వెళ్ళి ప్రచారం చేస్తున్నారు. ఒక్క విషయం మాత్రం మీ దృష్టికి తేదల్చుకొన్నాను. దానియొక్క అర్థాన్ని మాత్రం తమరు పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

"Any land held under ryotwari settlement is an Estate."

"Any land held or let for purposes of agriculture or for purposes ancilliary thereto including forest land, waste land, land for pasture and sites and sites of build-

ings and other structures occupied by cultivators, agricultural labourers and village artisans...."

ఇది estate అంటున్నారు. దానియొక్క అర్థం యేమిటి? పెద్దలయిన తమరే ఆలోచించాలి. ఈవిధంగాఆఖరుకి Village artisans అంటే యెవరు? గ్రామాల్లో వుండే మంగలి, చాకలి, కమ్మరి, కుమ్మరి సహితంగా వ్యవసాయ కూలీతో సహితంగా అతనికి ఉన్న గుడిసెతో సహితంగా అంతకూడా Estate గా పరిగణింపబడుతుందట. రాజ్యాంగచట్టం సూత్రం 31 Sub-Clause 2 లో చెప్పబడిన ఎస్టేటనే నిర్వచనము విస్తరింపచేసే Amendment అనేది తెచ్చిపెడుతూ, దానికి మీరు యేమీ భయపడనక్కరలేదు, మీ భూములు తీసుకోం, మీ భూములకు హక్కులు ఇస్తాం అంటున్నారు. అంటే హక్కులు ఇచ్చినవాళ్ళం మనం ఎంతకాలముపుంటామో, మనకి హామీ యెవరూ ఇవ్వలేరు. మన భగవంతుడుకూడా ఇవ్వలేడు. మనమక్కడ శాశ్వతంగా వుంటామని నమ్మకం లేదు. ఇది ప్రజాస్వామ్యయుగం. ఎవరు, ఎప్పుడు, ఏరోజున, ఏసమంగా మారిపోతారో తెలియని పరిస్థితి. అందుచేత యీవిధమైనటువంటి ప్రచారాన్ని చేసేదానికంటె, ఇది న్యాయం అనుకొంటే, భూములు మీద హక్కులను ప్రభుత్వమే అపహరిస్తూంటే — రైతులకు మేము సాయం చేస్తాం, బంజరు భూములను పంచిపెడతాం అని ఆందోళనచేసినా రైతులకు సర్వసౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని మాటలు చెప్పినా ఇది మోసం అవుతుందో కాదో తమరు కొద్దిగా పరిశీలించాలని ఇది సరయినటువంటి వ్యవహారం కాదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా! గాంధీగారు ఒక సందర్భంలో అన్నదానిని మనవి చేయాలనుకొంటున్నాను, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 1947 నవంబరు 26 వ తేదీన మన కేంద్ర ప్రభుత్వంవారు ఆహార కంట్రోలుమీద అవలంబిస్తున్న విధానాన్ని గురించి ఒక మెమోరాండం గాంధీగారికి present చేసేటప్పుడు — వారు ఆనాడు సాయంత్రం వారి prayer సమావేశంలో గాంధీగారు చెప్పిన మాటలను నేను మీకు మనవి చేస్తున్నాను.

"Gandhiji went on to relate how the Secretary of a Provincial Congress Committee, who was a farmer himself had come to see him and told him that while formerly all men and women in the villages used to lend a helping hand at harvesting time, to-day the farmers had to hire labour for that purpose. That increased the cost of food grains and removed the spirit of free and willing co-operation which was an asset in itself. He knew of the good custom. He advised with all the emphasis at his

command not to practice it. It was unfortunate that to-day none of the Ministers, Kisans....

"The Sardar was born in a farmer's family and though he knew of agriculture, he had become a barrister by profession. The Prime Minister was a learned man, a great historian, a great writer; but he knew nothing about agriculture and farming. The other Ministers were all well-to-do men who had never worked on the land .."

గాంధీగారు చెప్పినదిది. 1947 నవంబరు 2౦ వ తేదీన – వారి pooja ఉపన్యాసంలో చేసిన విషయం తమ దృష్టికి ఎందుకు తెస్తున్నానంటే–ఈ నాడు నెహ్రూగారు సహకార సేద్యం అమలు జరుపుతాం అంటూ—రష్యాలో కమ్యూనిస్టు పార్టీ 46 సంవత్సరాలు అధికారంలోకి వచ్చిన తర్వాత, సమష్టి సేద్యవిధానం నడిపిస్తూ, ఈ నాడు గోధుమల కొరకు కెనడా దగ్గర ఆస్ట్రేలియా దగ్గర చాలక, అమెరికాలో వారు వ్యవహారాలు నడిపి, కొనుక్కోవలసినటువంటి పరిస్థితి, పర్యవసానం ఏర్పడింది. అన్ని పరిస్థితులు మనం ఒకప్రక్క చూస్తూనే—పై తీర్మానం రైతుసమూహానికి వెన్నెముక అని చెప్తూ—ఆ వెన్నెముకను పూసలుపూసలుగా విడదీసి—ఆఖరుకి సర్వనాశనం చేసే ఈ విధానం, సూత్రం, ఈ పాలసీలో మార్పురానిదే—అధికాహారోత్పత్తి జరుగుతుందని అనుకోవటం వట్టి పేరాశ. దేశంలో అవసరపు పన్నులువేసి, ధరలు పెరిగితే, ధరలు తగ్గించడానికి చర్యలు తీసుకొంటామంటూంటే–పన్నులు, ధరలు పెరిగిపోతూ ఉన్నవి. అగ్గిపెట్టె మీద పన్నువేస్తే–అగ్గిపెట్టె ధర పెరిగిన సంగతి మీకు అందరికీ తెలిసినదే. ఈనాడు గ్రామాల్లో కిరసనాయిలు సీసా ఒకటికి 0–3–0, 0–3–6 చేసేది 0–6–6 ఇచ్చి కొనుక్కొంటున్నారంటే అది వ్యాపారస్థుల మోసం అంటారా లేక కేంద్రప్రభుత్వం వేస్తున్నటువంటి Excise duty ల వల్ల పెరిగినటువంటి ధర కాదని వారు ఏమైనా చెప్పగలరా? T. T. కృష్ణమాచారిగారు, వారికి ఏదో మెజారిటీ ఉన్నదని, ప్రభుత్వ ఆర్థికవిధానంవల్ల ధరలు పెరగటంలేదు – దేశంలో ఉత్పత్తి తగ్గినందువల్ల పెరిగిందని–పార్లమెంటు Debate కు సమాధానం చెప్పటం అంటే—అది సాహసమైన విషయమని మనవిచేస్తున్నాను. ఆర్థికవిధానంవలన ధరలు పెరగటం అనేది, తప్పనిసరైన విధానమని సామాన్య మానవుడు కూడా అర్థంచేసుకోవలసిన విషయం. అట్లాంటిది దానిని కప్పిపుచ్చుకోడానికి—యీ ప్లాన్ అంతా తప్పు, యీ ప్లాన్‌ను ఎంత మేము ప్రయత్నం చేసినా సరిగా చేయలేకపోయాం అని ఒప్పుకోవలసిన పరిస్థితి ఆర్థికమంత్రిగారికి ఏర్పడిన సంగతి మీకు అందరకు తెలిసినదే. అందుచేత నేను మనవిచేసేది ఆహారఉత్పత్తి సరిగా జరగాలంటే వ్యవసాయ అభివృద్ధి సక్రమంగా దేశంలో జరగాలంటే వ్యవసాయ

(Mr. Speaker in the Chair)

దారునికి స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకోడానికి అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను. మరి food production అంటూ Sugar control పెట్టారు. బెల్లం మీద కంట్రోలు పెడతాం అంటున్నారు. ఈ కంట్రోలు గురించి కూడా గాంధీగారు చెప్పినటువంటి విషయాన్ని తమరు పరిశీలించినట్లయితే—

"He felt that it was criminal to have Controls. The Control system might have been good during war time. It might be good also for a military Nation. It was harmful for India. He was sure that there was no scarcity of food or of cloth in the land. Rains had not failed them. They had enough cotton on the land and enough hands to work at the spinning wheel and at the loom. Moreover, they had mills. He felt therefore that the two controls were bad."

ఈవిధంగా వారు, 1947 లో అప్పుడు ఉన్నటువంటి కంట్రోల్సును condemn చేస్తూ—ఈ కంట్రోల్సు తీసివేయడానికి చాతకానప్పుడు, ఈ మంత్రివర్గం రాజీనామా చేయటం మంచిదని, నాకు ఇష్టమేనని వారు ప్రకటించిన విషయం, నేను ఇప్పుడు ప్రత్యేకంగా గుర్తుకు తేవలసిన అవసరం లేదనుకొంటాను. ఇప్పుడు గాంధీగారి మాటలు ఎందుకు మనవిచేస్తున్నానంటే మేమే గాంధీగారి సిద్ధాంతాలు, గాంధీగారి ధర్మాలు అనుసరిస్తున్నాం, గాంధీగారి వారసుడనని చెప్పుకొంటున్న నెహ్రూగారి నాయకత్వాన ప్రభుత్వ వ్యవహారాలు మేము చేస్తున్నాం అని పదేపదే చెప్పుకొంటున్న కాంగ్రెస్ మంత్రులు గాంధీగారు ఏ ఏ సూత్రాలను, ఏ ఏ ధర్మాలను చెప్పి ఉన్నారో, వాటిని భగ్నపరచే ప్రతికూల కార్యక్రమాలను ఏవిధముగా అవలంబించుచున్నారో—ఇది గాంధీగారి ధర్మాన్ని అనుసరించడమా, లేక గాంధీగారి పేరుతో, గాంధీగారి ధర్మాన్ని బుగ్గిలో కలుపడమా, తుంగలో త్రొక్కడమో అనే విషయాన్ని తమరు పరిశీలించవలసి ఉంటుంది. అందువల్ల నేను మనవిచేసేది ఈ కంట్రోల్సు ఏరూపంగా పెట్టినాసరే, అది అనర్థదాయం అని మనవిచేస్తున్నాను.

ఈ Gold Control పెట్టారు. ఇంతవరకు ఈ బంగారం, బహిరంగంగా స్వేచ్ఛగా అమ్మబడుతోంది. ఇది మాత్రం ఎందుకు Black-market కాకూడదనే ఉద్దేశ్యంతో కాబోలు Gold Control పెట్టినారేమో అనుకోవలసివస్తోంది. ఈనాడు Gold Control పెట్టినందువల్ల ఎంతటి బీదవాడు అయినా సరే, తన ఆడబిడ్డకు పెళ్ళి పేరంటాలు చేసుకొనేటప్పుడు విధిలేక, గతిలేక దొంగచాటుగా తులం ఒక్కంటికి 140 రూపాయలు, 150 రూపాయలు ఇచ్చి దొంగబంగారం కొనుక్కోవలసిన దుర్గతి, దుస్థితి ఈనాడు పట్టింది. ఈ రోజునే మీ మంత్రి T. T. కృష్ణమాచారిగారు ఒక సవరణ

తెచ్చామని చెప్పి, మొత్తం వ్యాపారస్థులు, ప్రజలు, స్వర్ణకారులు యావత్తు అందరూ కూడా దొంగలుగా, మేము పాతవస్తువులనే క్రొత్తవస్తువులుగా చేసుకొంటున్నాం అని చెప్పి బ్రతకండి అన్న ఉద్దేశ్యంతో కాబోలు ఇది తెచ్చారు. నేను అది చెప్పలేనుకాని, పాతవస్తువును క్రొత్తగా చేసుకొంటే, అదే బంగారం వాడవచ్చు, కాని క్రొత్తవి చేసుకొంటే. 14 carat, Fourteen పాళీ బంగారమే వాడండి, లేకపోతే పనికిరాదని చెప్పడం—ఇది ఏవిధంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళుతుందో అర్థంకావడంలేదు. Minor irrigation గురించి 3 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో, 3 వ సంవత్సరంలో minor irrigation ప్రాముఖ్యాన్ని Planning Commission గుర్తించిందంటే, ఎంతటి దూరదృష్టి, ఎంతటి ముందుచూపు ఉన్నదో ఆలోచించండి. ఈ 16 ఏండ్ల స్వరాజ్యకాలంలోనే కాదు, సామాన్య రైతులు గత 30 ఏండ్లనుంచి కూడా చెరువులు, వాగులు, మైనర్ ఇరిగేషన్ మరమ్మతులు ముందుచేయండి, తరువాత భారీప్రాజెక్టుల సంగతి ఆలోచిద్దాం అన్నారు. భారీప్రాజెక్టులు మాకు అక్కరలేదని కాదు. అవి కూడా జరగాలి. కాని భారీప్రాజెక్టుల పేరుచెప్పి, చిన్నచిన్న వాగులు, చెరువుల మరమ్మతులను నాశనం చేయవద్దని చెపుతున్నాం. చిన్నచిన్న minor irrigation కు ప్రాముఖ్యం చూపించండి. 3 ఏళ్ళనుంచి భారతదేశంలో పేదరైతులు గోలపెడుతూఉంటే, దానిని విస్మరించి, అడుగంటజేసి, దానిని సర్వనాశనంచేసి ఈరోజు దీనిని గుర్తించామని మాటమాత్రంగా అంగీకరిస్తూ, పెద్దపెద్ద ప్రచారాలు, ప్రకటనలు, కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం చేస్తూ డబ్బులుమాత్రం లేవు అంటున్నారు. ఈరోజున 12 లక్షల రూపాయలు శ్రీకాకుళంజిల్లాకు ఇవ్వవలసి ఉంటుందని కలక్టరు అడుగుతూ ఉంటే, అది వీలులేదని Finance Dept. చెపుతూఉంటే—ఉపన్యాసాలు మాత్రం తాటికాయలంత అక్షరాలతో పత్రికల్లో ప్రకటిస్తూ మైనర్ ఇరిగేషన్‌కు మేము ప్రథమస్థానం ఇస్తామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం అని ప్రచారాలు, ఉపన్యాసాల ద్వారా ప్రకటనలు చేయటం, ప్రజలకు కావలసిన డబ్బు కేటాయించవలసి వచ్చినప్పుడు మాత్రం డబ్బు లేదనటం—ఒక్క విషయం అన్యాయం ! నాకు జ్ఞాపకం ఉన్నంతవరకూ, కర్నూలులో ఆంధ్రప్రభుత్వం ఉన్నప్పుడు—ఒక్కొక్క సబ్‌డివిజన్ వేసి విశాఖపట్టణం, శ్రీకాకుళంజిల్లాలలో మరమ్మతులు చేయవలసిన మైనరు ఇరిగేషన్ పనుల ఆర్థికమంత్రి గారు పరిశీలన చేయిస్తే 140 లక్షల రూపాయల విలువగల మరమ్మత్తు చేయవలసి ఉన్నదని తేలింది. ఆ ఎస్టిమేట్లు ప్రభుత్వమువారివద్ద ఉన్నవని నా నమ్మకం. మైనరు యిరిగేషన్ పనులు చాలా ముఖ్యమైనవి. చెడిపోయిన వనరుల మరమ్మతులకు డబ్బు యివ్వకుండా కొత్తవాటికి అవకాశం కల్పించడం ఎంతవరకు అనేది గమనించాలి. ఉన్న వాటిని విడిచిపెట్టి కొత్తవాటిని మేము కడతామని పునాదిరాళ్లు మాత్రం వేసి విడిచి వేయడం మంచిదా అని అడుగుతున్నాను.

వంశధార ప్రాజెక్టు గురించి మనవిచేస్తున్నాను. నేరడి వద్ద సంజీవయ్య మంత్రి వర్గంవారు 1961 లో పునాది రాయి వేశారు. ఇప్పటికి 9 లక్షల రూపాయలు

యీ రెండు సంవత్సరములలో ఖర్చుపెట్టారు. హెడ్‌వర్క్సుకు ఒక సబ్‌డివిజన్, ఛానల్స్ త్రవ్వడానికి ఒక సబ్‌డివిజన్ ఏర్పాటుచేశారని పత్రికలలో చదువుకున్నాము. క్రిందటి సెప్టెంబరు 27 వ తేదీనాడు నేను బత్తిలి ప్రాంతానికి వెళ్ళినప్పుడు నేరడికి దారి అని ఉన్నది చూచి నేరడికి వెడితే అక్కడ ఏమీపనిలేదు. ఇంజనీర్ గారి దగ్గరకు వెళ్ళి అడిగితే గ్రాంటు లేదు మేము ఏమి చేస్తాము అన్నారు. మా జీతాలకు మాత్రం లక్షరూపాయలు ఉన్నది. పనిచేయడానికి డబ్బు లేదన్నారు. డబ్బు యిస్తే పనిచేస్తామని చెప్పినారు. ఛానల్స్ డివిజన్ గురించి పరిశీలిస్తే కొత్తూరు దగ్గర ఉన్నారని తెలిసి అక్కడకు వెడితే కొత్తూరు ఛానల్స్ సబ్‌డివిజన్ గురించి 60, 70 వేలు ఖర్చుపెట్టి కట్టిన యిండ్లలో కుక్కలు, నక్కలు ఉన్నాయిగాని మనుష్యులు లేరు. సబ్‌డివిజన్ మరొకచోటికి తరలించబడింది. వంశధార ప్రాజెక్టు గురించి 60 ఏండ్లుగా ఆందోళన జరుగుతున్నది. ప్రతి ఏటా కూడా మంత్రులతో మొరపెట్టుకుంటున్నాము. ఏ మంత్రివర్గం ఉన్నప్పటికి కూడా మీకు వంశధారప్రాజెక్టు యిస్తున్నాము ; స్వర్గలోకానికి నిచ్చెన వేస్తున్నాం ; రెండు మెట్లు కట్టాం. మూడవమెట్టు కడుతున్నాం ; అనే రీతిగా ఉపన్యాసాలే మిగిలిపోతున్నాయి కాని పనిజరగడంలేదు. కీర్తిశేషులు బెండి కూర్మన్నగారు చనిపోయినప్పుడు చీఫ్ మినిష్టరుగారు సానుభూతిని తెలియజేసే సందర్భంలో వంశధార, వంశధార అంటూ కూర్మన్నగారు చనిపోయారు ; ఆ వంశధార ప్రాజెక్టు కట్టి నేను వారి ఆత్మకు శాంతిచేస్తాను అని చెప్పి ఉన్నారు. అటువంటిది యీరోజున ఉన్న గ్రాంటును ఊడబెరకడం ద్వారా కూర్మన్నగారి ఆత్మకు శాంతి కలుగుతుందేమో నాకు అర్థం కావడంలేదు. వ్యవహారం యీవిధంగా జరిగితే ఎంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధి పరచగలం ; పరిశీలించమని మనవిచేస్తున్నాను.

Plan achievements గురించి చెప్పాలంటే చాలా చరిత్ర ఉంది. ఒకటి మాత్రం యథార్థము. 16 ఏండ్లు అయినది. రెండు పంచవర్ష ప్రణాళికలు అయినాయి. మూడవదానిలో 3 వ కాలం అవుతున్నది. మనకు ఈమధ్యనే ఇచ్చిన statement of promises ఉన్నది. జైపూర్‌లో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీవారు 1977 వ సంవత్సరం ఆఖరుకు ప్రజలకు కావలసిన కనీస అవసరాలను మేము పూర్తి చేయగలమని హామీ ఇచ్చినా ఇంకా 12 సంవత్సరాలు ఇప్పుడున్న తరంవారు బ్రతికి ఉండాలని వారి ఉద్దేశమా, లేక మేము ఇక్కడే ఉండడానికి మీరు గ్యారంటీ ఇవ్వాలనే ఉద్దేశమా ?

"This statement promises that national minimum of the essential requirements of the people in respect of food, clothing, housing, education and health will be available by the end of the Fifth Plan i. e., 1977."

అంటే 14 ఏండ్లవరకు మేము ఇక్కడ ఉండటానికి ఒప్పుకొని తీరాలి, చచ్చి తీరాలి, మరొక మార్గములేదు, అప్పుడు మీరు మంచినీళ్లు పోసుకుంటాయి, మీకు కావలసినటువంటి requirements ఇస్తామనే తీర్మానము ఎంత సాహసముతో చేయగలరో అనేది చాలా శోచనీయమైన విషయమని మనవిచేస్తున్నాను.

16 ఏండ్లకాలము అయినది స్వరాజ్యము వచ్చి. అప్పటినుంచి కాంగ్రెస్‌వారి పాలన జరుగుతున్నది. ఒకే నాయకత్వాన్ని, దైవముగా దేవునిగా గుర్తించి, 40 కోట్ల భారతజాతి ఆడింది ఆటగా, పాడింది పాటగా ఏమి చెప్పమంటే అది చెప్పి ఏమిచేయమంటే అది చేసి, అగచాట్లుపడుతుంటే ఈనాడు గ్రామాలలో మంచినీళ్ళకు గతిలేకుండా ప్రైమరీ స్కూల్స్‌కు గతిలేకుండా ఉన్నారు. హాస్పిటల్స్‌లో మందులు లేవు. మందులుంటే డాక్టర్లు లేరు. ప్రణాళికలను అమలుచేస్తున్నాము, మా ప్రణాళికలు విజయవంతమౌతున్నాయి అని ఉపన్యాసాలు, సెమినార్‌లు, ఉత్సవాలు, ఊరేగింపులు చేసుకొంటూ లక్షలు కోట్లకొలది ఖర్చుపెట్టటంవల్ల దేశాభివృద్ధి జరుగుతుందేమో గమనించగోరుతున్నాను. ఇది దేశాన్ని అభివృద్ధిపరచే మార్గమో లేక దేశాన్ని సర్వనాశనంచేసే విధానమా అని పునరాలోచన చేయవలసినదని, మన రాష్ట్రప్రభుత్వంద్వారా కేంద్రప్రభుత్వాన్ని నేను అర్థిస్తున్నాను. దానికి తగినటువంటి ఆలోచనచేయవలసిన అవసరం ఉన్నది. జరిగినంత కాలం జరిగిపోతుంది. కాని ఎల్లకాలం ఒకేమాదిరిగా జరిగిపోదని మనవిచేస్తున్నాను. దేశంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తిరుచెంగోడు, చిత్తూరు, ఫరూకాబాద్, అమరోహా, రాజకోట ఎన్నికలలో ప్రజలకు కాంగ్రెస్‌పైగల కోపం వెల్లడిచేయబడింది. అయితే ఆ కోపాన్ని తగ్గించడానికి కామరాజ్ పథకమని ఒక plan వేసి, అసలు policies మార్చము, plans మార్చము, కాని సీనియర్ మంత్రులను తీసివేసి, జూనియర్ మంత్రులను, చెప్పినమాట వినేవారిని ఉంచుతామని అన్నంత మాత్రాన ప్రజలకు కాంగ్రెస్‌మీద కోపము పోదు. సంజీవయ్య కాంగ్రెస్ ప్రెసిడెంటు అయినాడు, కామరాజనాడార్ కాలేదు అని కాదు ప్రజల కోపము. ఎవరు కాంగ్రెస్ ప్రెసిడెంట్ అయినా ప్రజలకు అవసరంలేదు ప్రజలకు కావలసినది కనీస అవసరాలు నెరవేరడం. ప్రజలలో వచ్చిన కోపాన్ని నివారించడానికి తగిన చర్యలు తీసుకోకుండా, ఆ విషయాన్ని కప్పిపుచ్చడానికి ఎత్తుగడలు వేసినంత మాత్రాన ప్రజలయొక్క సానుభూతి పొందజాలరు అది ఎప్పుడూ సాధ్యము కాదని మాత్రము మనవిచేస్తున్నాను.

ఆఖరిసారిగా 17 వ రాజ్యాంగ సవరణ ప్రాథమిక హక్కులకు భంగకరమని మనవిచేస్తున్నాను. రాజ్యాంగచట్టంలోని మూడవ అధ్యాయంలో ఉన్నటువంటి 14, 19, 31 సూత్రాల 51 (a) (ii) ద్వారా సవరణ తెచ్చి ప్రజల ప్రాథమిక హక్కులను భంగపరచడం హక్కులేదని న్యాయంకాదని మనవిచేస్తున్నాను. భూమిమీద హక్కు రైతులదేనని బ్రిటిష్‌వారు కూడా అంగీకరించారు. మధ్యవర్తులను, దళారులను తొలగిస్తున్నామనే నెపముతో ఎస్టేటు అనే పదముయొక్క నిర్వచనాన్ని విస్తరింపజేసి, ఆ నిర్వచనం ప్రకారం ఎస్టేటులను రద్దుచేయుటకు శాసనములను pass

చేసే హక్కు ప్రభుత్వాలకు సంక్రమింపజేయబడుతుంది. ఈ సవరణ ప్రకారంగా, గ్రామాలలో ఉన్న విలేజ్ ఆర్టిజాన్స్—చాకలి, కమ్మరి, కుమ్మరి, వ్యవసాయకూలీ మొదలైనవారు నివశించే గుడిసెలకు కూడా ఎస్టేటు నిర్వచనం వర్తింపచేయడం న్యాయం, ధర్మం కాదని మనవిచేస్తున్నాను. అందుచేత ఈ రాజ్యాంగ సవరణ ప్రతిపాదనను ఉపసంహరించవలసినదని మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరవలసిన కనీసధర్మమని మనవిచేస్తున్నాను. నిజముగా రైతాంగం యొక్క ప్రాథమికహక్కులను రక్షించాలనే సంకల్పము ప్రభుత్వానికి ఉంటే ఆవిధముగా చేయమని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. పున్నయ్య (పొందూరు) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగముపై మిత్రులు లక్ష్మణదాసుగారు ప్రతిపాదించిన తీర్మానమును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయములు చెప్పదలచుకొన్నాను. రాజమండ్రి పేపర్ మిల్స్‌పై ప్రభుత్వ యాజమాన్యముకంటె ప్రైవేట్ మానేజ్‌మెంటు ఉంటే మంచిదని చెప్పి ప్రభుత్వం సూచనప్రాయంగా అభిప్రాయం తెలియజేయడం చాలా సమంజసమని నా ఉద్దేశ్యం. ఈవిధమైన ఏర్పాటు చేయుటవల్లనే సామ్యవాదసిద్ధాంతం అంతా సర్వనాశనం అయిపోతుందనే అభిప్రాయముతో కొందరు మిత్రులు చెప్పినదంతా వారికి తృప్తి కలిగించవచ్చును గాని, ఒక్క రాజమండ్రి పేపరు మిల్స్‌వల్లనే సామ్యవాదము నశించిపోతుందనే అభిప్రాయము సరైనది కాదని చెబుతున్నాను. ఎందుచేతనంటే అక్కడ ఉన్నటువంటి సాధకబాధకాలు ప్రభుత్వం స్పష్టముగా తెలియజేసి ఉన్నది. మూడవ plan లో 4 కోట్లవరకు ఏర్పాటుచేసినా ఇంకా 2 కోట్లు సంపాదించుకోవలసిన అవసరం ఉన్నది. మరము ఈవిధముగా రు. 6 కోట్లు ఖర్చుపెట్టుకొనుటకంటె ఆ రు. 6 కోట్లు వేరే ప్రాజెక్టువిషయమై, లేక మిగిలిన అభివృద్ధి కార్యక్రమముల విషయంలో ఖర్చుపెట్టడం మంచిది. ప్రభుత్వం సాధకబాధకాలను తెలియజేసింది. ఉన్న కష్టములను కూడా తెలియజేయడం జరిగింది. అందుచేత private management కు వదలితే మనకు రు. 6 కోట్లు మిగిలి మరొకరకంగా ఖర్చుపెట్టడానికి వీలు అవుతుందనడం సమంజసముగా ఉన్నది. ప్రభుత్వం ఒక్కసారిగా ఈ నిర్ణయము తీసుకోవడం లేదు. Industrial Advisory Committee అనేది ఈసందర్భంలో ఏర్పాటు చేయడం, ఈ విషయమై తెలియజేయడం, ఇందుకు సంబంధించినటువంటి ఎక్స్‌పర్ట్సు కూడ private management కు ఇస్తే మంచిదనే అభిప్రాయం తెలియజేయడం జరిగింది. కాబట్టి ఇంతమాత్రానికే సామ్యవాదమును ప్రభుత్వం మూలపడవేస్తున్నదనడం శోచనీయమైన పరిస్థితి. అందుచేత, ఈరోజు ఆంధ్రపత్రిక ఎడిటోరియల్‌లో వ్రాసిన ప్రకారంగా ఏదైనా industry అభివృద్ధికావలెనే పద్ధతిలో మనము ఆలోచించాలి కాని ఫలానా సిద్ధాంతంకోసం, అది అవకాశవకలపాలైనా, ఎంత దౌర్భాగ్యస్థితిలో ఉన్నా అదే విధముగా జరుగనీయాలనే ధోరణి సరైనది కాదు. అందుచేత సరైనటువంటి పద్ధతిలో పటిష్టముగా ఈ industry అభివృద్ధి కావాలనే అభిప్రాయముతోనే private management కు ఇవ్వాలనడం జరిగింది.

మరి ఈ ఆరుకోట్లు అనేటటువంటిది ఇతరత్రా ఖర్చుపెట్టడం బాగుంటుందని చెప్పి ఒకవిధమైన సిద్ధాంతం ఉన్నది. కాబట్టి ప్రభుత్వము ఖచ్చితమైనటువంటి నిర్ణయం తీసుకోవాలి. ఈరకంగా private management కు అప్పగించే ఆరుకోట్ల రూపాయలు ఇతర కార్యక్రమాలకు ఖర్చుపెట్టాలని ఈ సందర్భంలో ప్రభుత్వాన్ని నేను అర్థిస్తున్నాను. తరువాత additional taxes విషయమై కూడా, ఈ మధ్యన పత్రికలలో వచ్చింది. మధ్యప్రదేశ్‌లో గాని, ఉత్తరప్రదేశ్‌లో గాని ఎక్కడా కూడా ఈ tax అనేటటువంటిది రద్దుచేశారు. మహరాష్ట్రంలో కూడా రద్దుచేస్తే మంచిదని ఒక అభిప్రాయము ఈ మధ్యనే రావడము, కొందరుమంది సభ్యులు కూడా తెలియ జేయడము జరిగింది. అయితే ఉత్తరప్రదేశ్‌లో గాని, మధ్యప్రదేశ్‌లో గాని రద్దుచేసింది surcharge మాత్రమే అని సభ్యులు గుర్తించుకోవడం మంచిది. Land tax అనేటటువంటిది ఎక్కడా రద్దు కాలేదు. అందుచేత మనం కూడ surcharge అనే టటువంటిది తీసివేసి అన్నికూడా కలిపి ఈరకమైనటువంటి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అయితే ఇందులో సాధకబాధకాలు లేవనిగాని, ప్రజలు కష్టపడడం లేదనిగాని, రైతులు ఇబ్బందులకు గురి అవడంలేదనిగాని మేము చెప్పడంలేదు. కాని, మన లక్ష్మణ్‌దాసుగారు చెప్పినట్లుగా, రైతులయొక్క ఆర్థిక సౌష్టవానికి కావలసిన వసతులు, వారు అభివృద్ధి పొందేందుకు తగిన సౌకర్యాలు ప్రభుత్వము కల్పిస్తున్నదా లేదా అనేది మనం గమనించాలి. వారిమీద taxes వేస్తున్నప్పుడు. దానికి తగినట్లుగా రైతులకు సౌకర్యాలు కల్పిస్తున్నారా అని ప్రశ్నవేస్తే అది సమంజసంగా ఉంటుంది. అందుచేత రైతుల అభివృద్ధి గురించి సరియైన ప్రతిపాదనలు, అంచనాలు చేస్తే చాలా సమంజసంగా ఉంటుంది. ఈ ప్రభుత్వం మాత్రం రైతులకు సరియైనటువంటి సౌకర్యాలు చేయక పోయినా, చేసినటువంటి సౌకర్యాలు మాత్రం సంతోషించదగినవని చెప్పక తప్పదు. మరి minor irrigation సందర్భంలో లచ్చన్నగారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాకు tanks repairs కు 12 లక్షలు కూడా ఇవ్వలేదని చెప్పారు. అది వారు దేనిని ఆధారంచేసుకొని చెప్పారో తెలియడంలేదు. ఇటీవల జిల్లాపరిషత్తువారు, ఇంజనీర్లతోను, కలెక్టరుతోను మాట్లాడడం జరిగింది. మిత్రులు కృష్ణమూర్తినాయుడు గారు చెప్పిన ప్రకారం, విశాఖపట్టణం — శ్రీకాకుళం రెండింటికి కలిపి ఒక కోటి రూపాయలవరకు, irrigation కొరకు మంత్రిగారు ఇవ్వాలని తెలియజేసినట్లుగా తెలుస్తున్నది. అందుకు సంబంధించిన estimates కూడా prepare చేసి ప్రభుత్వానికి పంపించడం కూడా జరుగుతున్నది. మరి శ్రీకాకుళంజిల్లాకు కనీసం 60 లక్షల వరకు ఈ సంవత్సరం వస్తుందని మేము విశ్వాసంతో ఉన్నాము. అందుకు అవసరమైనటువంటి ఏర్పాట్లుకూడా చేయడం జరిగింది. అందుచేత 12 లక్షల వరకు కూడా ఏర్పాట్లు జరగలేదని మిత్రులు లచ్చన్నగారు చెప్పినటువంటిది సరిఅయినది కాదేమో. కనుక వారు ఒకసారి దీనిని verify చేసుకోవడం మంచిది. శ్రీకాకుళమునకు 50 లక్షలకు తక్కువగా రావని జిల్లాపరిషత్తువారు మాకు ఇచ్చిన లెక్కలనుబట్టి, instructions, advices బట్టి స్పష్టంగా కన్పడుతున్నది.

శ్రీ జి. బాపనయ్య : వారు ఇచ్చినారని చెప్పుతున్నారు, మీరేమో ఇస్తారని చెప్పుతున్నారు. ఇందులో తేడా ఏమి ?

శ్రీ కె. పున్నయ్య : Allotment ఉన్నదండి. 40 లక్షలు ఇవ్వడం అయిపోయింది కూడాను. ఇంకా 50 లక్షలు కావాలని estimates కూడా prepare చేసి, ప్రభుత్వానికి ఇవ్వడానికి తీసుకువచ్చి. జిల్లాపరిషత్తువారు కూర్చొన్నారు. అవన్నీ కూడా సఫలీకృతం అవుతాయని మేము ఆశిస్తున్నాము. రెండవది, subsidy wells scheme అనేదికూడా రైతుల సౌకర్యార్థమై ఏర్పాటుచేయడం జరిగింది. అది కూడా పూర్వంలాగా 750 రూ. లకు మాత్రమే కాదు, రెండువేల రూపాయల వరకు ఇవ్వడం జరుగుతున్నది. Co operative Societies ద్వారా తక్కావి loans ఇవ్వడం జరుగుతున్నది. Land Improvement loans ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పెద్దపెద్ద ప్రాజెక్టుపనులు కూడా మనరాష్ట్రంలో బ్రహ్మాండంగా జరుగుతున్నాయి, నాగార్జునసాగర్ లాంటివి. భారతదేశానికి భాగ్రానంగల్ ఎటువంటిదో, ప్రధానమంత్రిగారు చెప్పుతూ, భారతదేశపు పట్టుదలకు, ప్రగతికి అది ఒక చిహ్నంగా ఉన్నదని వారు చెప్పడం జరిగింది. ఆవిధంగానే మన ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు, ఈ నాగార్జునసాగర్ మన ఆంధ్రదేశముయొక్క ప్రగతికి, మన అభివృద్ధి కార్యక్రమాలతో పట్టుదలకు నిదర్శనము, ఒక చిహ్నమని చెప్పడానికి అవకాశముగా ఉన్నది. అట్లాగే ఇటీవల మన ప్రధానమంత్రి foundation వేసినటువంటి శ్రీశైలం, పోచంపాడు వంటి బ్రహ్మాండమైన కార్యక్రమాలు సాగుతున్నాయి. మరి వంశధార విషయంలో కూడ మన ప్రభుత్వం ఏమీ అశ్రద్ధచేయడంలేదు. మిత్రులు లక్ష్మణ్ దాస్ గారు, నేను,. మరి జిల్లాపరిషత్తు ఛైర్మన్ గారు ఆ ప్రాంతాలకు వెళ్ళడం జరిగింది. మరి దానికి allotment ఉన్నదా లేదా అనే విషయం గురించి ఈ మధ్యన Chief Minister గారితో మేము మాట్లాడడం కూడా జరిగింది. Barrage విషయమై తగిన ఏర్పాటుచేయుటకు ప్రభుత్వము ఖచ్చితమైన ఒక నిర్ణయానికి రావడం జరిగింది. కాబట్టి ఇకమీదట ఆ కార్యక్రమం తొందరగా జరుగుతుందని ఆశిస్తున్నాము. అక్కడ స్థానికంగా ఉన్న ప్రజలు దాన్నిగురించి ఒందోళన కూడా చేశారు. ఆ ప్రాజెక్టు వస్తే 30 వేల ఎకరాలకు ముంపు రాబోతుందని, ఆ తాలూకా అంతకు ముంపు వస్తుందని అక్కడ ప్రజలు ప్రభుత్వానికి represent చేయడం జరిగింది. అందుకని ఆ barrage విషయమై ఇదివరకే సంజీవయ్యగారు నిర్ణయం తీసుకొన్నారు. ఆ నిర్ణయాన్ని ఈ ప్రభుత్వము కాదనడంలేదు. అందుచేత ఆ బ్యారేజ్ విషయమై త్వరగానే ఏర్పాట్లన్నీచేసి రేపు జనవరిలో Chief Minister గారు దానికి foundation వేసేందుకు అంగీకరించారని ఆ జిల్లాలో ఉండే ప్రజలు ఆనందపడుతున్నారు. పాతపట్నంతాలూకాలో ఈ బ్యారేజ్ విషయమై ప్రజలందరు కూడా సంతోషభరితాన్ని తెలుపుతున్నారు. మాకు ఈ సమస్యలు పరిష్కారంచేశారని వారు తమ ఆనందాన్ని వెల్లడించడం జరిగింది. వర్షాభావం గురించి కూడా 2, 3 మాటలు చెప్పాలి. అసలు

draught conditions వచ్చేటటువంటి పరిస్థితులలో Finance Minister బ్రహ్మానందరెడ్డిగారు, మా జిల్లా పర్యటన చేయడం జరిగింది. వారు పార్వతీపురంనుంచి ఇచ్ఛాపురం వరకు మూడురోజులు పర్యటనచేసి ప్రతిగ్రామంయొక్క వ్యవహారం తెలుసు కోవడం జరిగింది. మంత్రిగారు అంతశ్రద్ధ తీసుకొన్నందుకు వారిని నేను అభినందిస్తున్నాను. వారు వెళ్ళిన తరువాతనే, వర్షాలు రావడం జరిగింది. ఆ వర్షాలు చాలా ఉపయోగకరమైనవే. ఏదో ఒక సోంపేట తాలూకాలో మాత్రం, లచ్చన్నగారు చెప్పిన ప్రకారంగా కొంత ముంపు వచ్చి ఉండవచ్చు. ఆ ప్రాంతానికి కలెక్టరుగారు వెళ్ళి inspection చేశారు. దానికి సంబంధించి report కూడా ప్రభుత్వానికి అందజేసి ఉంటారని అనుకొంటున్నాను. అయితే పంటలు పూర్తిగా బాగా ఉన్నాయని నేను చెప్పలేను. మరి మిత్రులు లక్ష్మణ్‌దాసుగారు చెప్పినట్లుగా పూర్వపు పద్ధతిలాగా పంట నాలుగు అణాలకు లోపుగా ఉంటేనే remission ఇస్తాము అనే ధోరణిలో కాకుండా, కనీసం ఆరుఅణాలు లోపల ఉన్నప్పుడు remission ఇవ్వవచ్చునని ఒక సిద్ధాంతం ఏర్పాటుచేస్తే బాగుంటుంది. నేటి పరిస్థితులకు అనుగుణంగా ఆవిధంగా చేయాలని నేను ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. ఎందుచేతనంటె ఎనిమిది అణాలకంటె ఎక్కువగా పంట ఉండదని మా లెక్కల ప్రకారంగా తెలుస్తున్నది. అయినప్పటికీ శ్రీకాకుళంజిల్లాలో 1, 2 తాలూకాలలో ఒకమాదిరిగా ఉన్నప్పటికీ, మిగతా అన్ని తాలూకాలలో కూడా ఎనిమిది అణాలకంటె ఎక్కువ పండిన పరిస్థితిలేదు. కాబట్టి ఈ remission విషయంలో కొంత జాగ్రత్తగా ప్రభుత్వము ఆలోచించి నేటి పరిస్థితులకు తగినవిధంగా చేయాలని ఈ సందర్భంలో ప్రభుత్వానికి మనవిచేసుకొంటున్నాను.

మొన్న 6 వ తేదీన N. G. Os. Demands Day అని ఒకసభ ఏర్పాటు చేశారు ; ఆ సందర్భంలో నేను, లక్ష్మణదాసుగారు, కృష్ణమూర్తిగారు వెళ్ళాము. ఇతర మిత్రులందరు కూడా మమ్ములను రమ్మంటే, మేముకూడా హాజరైనాము. ఆ సభలో ధరలు అధికంగా పెరిగిపోయినాయి, కాబట్టి తమకు ఒక పదిరూపాయలు Dearness allowance హెచ్చు చేయండి అని వారు కోరారు. వారి కోరికకు వ్యతిరేకభావము ఎవరు కూడా వెల్లడించుటకు సాహసించలేరు. ఎందుకంటె ధరలు విపరీతంగా పెరిగిపోయినమాట నిజము. ఇది ప్రభుత్వానికి మాత్రం తెలియనటువంటి విషయం కాదు. కాబట్టి వారికోరిక సమంజసంగా ఉన్నదని మేము అందరము కూడా అభిప్రాయాన్ని వెలిబుచ్చాము. ఇప్పుడు ఇక్కడ Finance Minister గారు కూడా ఉన్నారు. వారికి ఈ విషయం గురించి వినయపూర్వకముగా మనవిచేసు కొంటున్నాను. ప్రస్తుత పరిస్థితులనుబట్టి అది చేయజాలమనే అభిప్రాయాన్ని Finance Minister గారు నిన్న శాసనసభలో ఆవిధంగా చెప్పాలనేమో చెప్పారనుకొంటాను. అయితే వారు చాలా సానుభూతితో పరిశీలిస్తున్నారని N. G. Os అందరు కూడా ఉపన్యాసములో చెప్పారు. Chief Minister గారు కూడా చాలా సానుభూతితో ఈ విషయం చక్కబెట్టుటకు ప్రయత్నం చేస్తున్నారనే అభిప్రాయం N.G.O మిత్రులందరు కూడా తమ ఉపన్యాసములలో వెల్లడిచేయడం జరిగింది, ఇది చాలా సంతోష

మైనటువంటి విషయం. చక్కని వాతావరణం ఉన్నది. అందుచేత మన Chief Minister గారు, Finance Minister గారు ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలన చేయవలెనని కోరుతున్నాను. మద్రాసులో అయిదురూపాయలు D. A. హెచ్చుచేశారట. ఆమాత్రమైనా ఇక్కడ వీరికి కూడా చేస్తే వారు చాలా సంతోష పడతారు. పదిరూపాయలు ఇస్తే చాలా సంతోషము. కాని, అది కానప్పుడు, అసలు లేనిదానికంటె కనీసం అయిదురూపాయలైనా హెచ్చుచేస్తే, చాలా సంతోషపడతారు. కనుక Finance Minister గారు ఈవిషయంలో సానుభూతితో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉన్నది. ఈవిషయంగురించి ఒక announcement ఎప్పుడైనా చేయాలని నేను ఈ సందర్భంలో వారిని ప్రార్థిస్తున్నాను.

సోషల్ వెల్ఫేర్ సందర్భంలో హరిజన సభ్యులందరూ ఒక అభిప్రాయంతో ఉంటారు. దీనికి సమితులకు ఇవ్వడంవల్ల హరిజనాభ్యుదయం కుంటుపడుతోందనే అభిప్రాయం తెలియజేస్తున్నాము. రుక్మిణమ్మగారు రంతటివారు, emotion లేకుండ ప్రశాంతంగా మాట్లాడేటటువంటివారు అనంతపురంజిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతూ ఈ సోషల్ వెల్ఫేర్—సమితులకు ఉండకూడదని చెప్పారు. అప్పుడు సదాలక్ష్మిగారు కూడ హాజరయినారు. వారుకూడ ఆ అభిప్రాయాన్ని బలపరచినట్లు కనబడుతోంది. కనుక మా అందరి అభిప్రాయం ప్రభుత్వం స్వీకరించాలని ప్రార్థిస్తున్నాను. ఆ శాఖను జిల్లా పరిషత్తులు దాటి కలెక్టర్సుకు ఇస్తే సంతోషం. లేకపోతే జిల్లా పరిషత్తు లెవెల్లో ఉంచండి; సమితులకువద్దని ప్రార్థిస్తున్నాను.

గత బడ్జెటు సమావేశ సందర్భంలో— ప్రమోషన్సుకు సంబంధించిన Communal G. O. ను రద్దుచేస్తే మంచిదనే అభిప్రాయాన్ని తెలియజేశాను. ఈమధ్య ఆ G. O. ను రద్దు చేశారని తెలుసుకొని సంతోషపడుతున్నాను. ఆ G. O. వచ్చి అంతకుపూర్వం ఉన్న వాతావరణాన్ని కలుషితం చేసింది. హరిజన ఆఫీసర్సుకు ప్రమోషన్స్ రావలసిన సందర్భంలో కూడ లేకుండాపోయాయి. మెరిట్ ఉన్నప్పుడు వారి personal record బాగుంటే తప్పకుండ ప్రమోషన్సు రావాలి. కాని ఆ G. O. వచ్చిన తరువాత personal record పాడుచేయాలనే అభిప్రాయం ఏర్పడినట్లు మా ఆఫీసర్సు తెలియజేస్తూండేవారు. ఇప్పుడు ఆ G. O. రద్దయిన తరువాత సరైన వాతావరణం ఏర్పడినందుకు సంతోషం. అయితే ప్రభుత్వంమీద ఒక బాధ్యత ఉన్నది. హరిజన ఆఫీసర్సును రక్షించేవా రెవరున్నారు? ఇతరులకు ప్రమోషన్సు సందర్భంలో చెప్పుటకు చాలమంది ఉండవచ్చును.. హరిజన ఆఫీసర్సు సందర్భములో ఎవరూ ఉండరు. ఘూలాటివారం వెళ్ళి రక్షణ కల్పించాలని ప్రార్థిస్తూంటాము. ఫైనాన్సు మినిష్టరుగారికో, చీఫ్ మినిస్టరుగారికో, మాకు కనబడిన మంత్రులతో చెప్పగలం. కాని మిగతావారికే అన్నివిధాలా అవకాశాలుంటాయి. కనుక ఆ G.O.ను రద్దు చేయటంతో బాధ్యత తీరినదని అనుకోకుండా వీరికి ఈ విషయంలో పూర్వం ఏ విధంగా ఆదరాభిమానాలు చూపించుమండిరో ఆదేవిధంగా ఇప్పుడుకూడ చూపించాలని, అటువంటి దృక్పథం ప్రదర్శించాలని ప్రార్థిస్తూ వీరికి సహజంగా principal of

reservation ప్రకారం ఉండాల్సిన కాపాడవలెనని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

Solidarity and integrity విషయమై గవర్నరుగారి ఉపన్యాసములో చెప్పారు. శ్రీ సంజీవరెడ్డిగారు ఈ సందర్భంలో ఒక బ్రహ్మాండమైన పిలుపు, సందేశాన్ని ఇచ్చారు. మనది మాడెల్ రాష్ట్రంగా తయారుచేయవలసిన అవసరం ఉన్నదని చెప్పారు. అందుకు అన్నివిధాలా పురోగమించడమే కాదు, స్థానిక సమస్యలు పరిష్కారంచేసి administative efficiency పెంచాలని, integrity పెంపుచేయాలని అభిప్రాయం వెలిబుచ్చినందుకు సంతోషంగా ఉన్నది. వారియొక్క పిలుపు, సందేశాన్ని తీసుకొని సభ్యులందరు సహకారం యివ్వాలని ప్రార్థిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదములు సమర్పించుకుంటున్నారు.

శ్రీ ఎ. పి. వజ్రవేలు చెట్టి : అధ్యక్షా, గవర్నరుగారు చేసిన ప్రసంగానికి అభినందనలు తెలుపుతూ తెచ్చిన ప్రతిపాదనలో నేను ఏకీభవించలేక పోతున్నాను— ఆ ప్రసంగం చేసిన తీరు చూసినా, అందులోని అంశములను పరిశీలించినా ఒక గట్టి అభిప్రాయం ఏర్పడుతోంది. ప్రజలను ఈనాడు వేధిస్తున్న అనేక సమస్యలతో నిమిత్తం లేకుండ పరిపాలనా యంత్రాంగంలో ఉన్న అనేక లోపాలను గుర్తించకుండా ఏదో మానవులకు అతీతంగా గగనసీమల్లో విహరించే రోదసీ యాత్రికుడు చేసే ఉపన్యాసంలా ఉన్నది తప్ప వాస్తవిక సమస్యలను సమీక్షించలేదు. ప్రజలను వేధించే సమస్యలు ఎన్నో ఉన్నవి. నిన్న అధికధరలగురించి చెప్పారు. ఆ సమస్యయొక్క తీవ్రతను గుర్తించి ఎక్స్‌ప్రెస్ పత్రికలో అంకెలు ప్రముఖంగా ఇచ్చారు. దైనందిన అవసరాలకు కావలసిన వస్తువుల ధరలు దాదాపు 20%, 25% వరకు ఎట్లా పెరిగినదో చెప్పారు. కాని మన గవర్నరుగారి ప్రసంగంలో దానినిగురించి ఒక్క మాటకూడలేదు. నిరుద్యోగ సమస్య ఉన్నది. అనేక స్కూల్సు, కాలేజీలు ఏర్పాటు చేస్తున్నారు. విద్య కంపల్సరీ చేసి ఎక్కువమందికి లభ్యం అయేట్లు చేస్తున్నారుగాని విద్య ముగించి బయటకు వచ్చే యువకులకు ఉద్యోగాలు ఇవ్వలేక పోతున్నారు. వందలకొలది ఇంజనీర్సు ఉద్యోగాలు లేకుండా ఇక్కడా అక్కడా తిరుగుతూంటే ఈ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో అర్థం చేసుకోవాలి. N. G. O. ల సమస్యలగురించి మిత్రులు చెప్పారు. వారియొక్క ఆదాయాలు పెరగకపోవడంచేత కరువుభత్యం సంగతి ఎన్నిసార్లు అడిగినా వెనక్కు వేయటంవల్ల వీరి పరిస్థితి ఎంత దుర్భరంగా ఉన్నదో మిత్రులు వివరించారు. తరువాత ప్రభుత్వ యంత్రాంగంలో మామూలుగా ఉండే redtapism కాకుండా అసమర్థతే కాకుండా అవినీతి ఎట్లా పెరిగిపోతున్నదో, పెద్ద సమస్యగా ఎట్లా తయారవుతున్నదో అందరూ గుర్తిస్తున్నారు. ప్రతిపక్షంవారు అతిశయోక్తిగా చెబుతున్నారనుకున్నారుగాని ఇప్పుడు కాంగ్రెసు నాయకులుకూడ అది చాల తీవ్రసమస్యగా పరిపాలనా యంత్రాంగంలో ఏర్పడిందని గుర్తిస్తున్నారు. దాని నిర్మూలనకు తీసుకోదలచిన చర్యలగురించి గవర్నరుగారి ప్రసంగంలో ఏమీలేదు.

బీదప్రజలను వేధిస్తున్న బంజర్ల సమస్య ఉన్నది. బంజర్లు అంటే ముఖ్యమంత్రి గారికి కోపం వస్తుంది. దేశ రక్షణకుగాను వెళ్ళి కష్టపడి ప్రాణాలు ఒడ్డి పనిచేస్తున్న జవాన్లకొరకు వీటిని ప్రత్యేకించాముగదా అంటున్నారు. ఈ సమస్యవల్ల బీదవారికి, జవాన్లకు పరస్పర వైరుధ్యం రేకెత్తించే విధంగా చేస్తే ఈ సమస్య పరిష్కారంకాదు. 10, 15 ఏండ్లుగా బంజర్లను వేరే ఆధారంలేని బీదవారు సాగు చేసుకొంటున్నారు. వారికి అదితప్ప ఇతరత్రా జీవనోపాధిలేదు. జవాన్లకు భూములు ఇవ్వకూడదని కాదు. మనరాష్ట్రంలో కావలసినంత బంజరుభూమి సర్‌ప్లస్ ఉన్నది. ఇప్పుడు గ్రామాలలో బీదవారు చేసుకొంటున్న భూములను వారికే వదిలిపెట్టి మిగిలిన లక్షలాది ఎకరాలను జవాన్లకు కేటాయిస్తే సరిపోతుంది. గాని 10, 15 పళ్లుగా సాగు చేసుకొంటున్న బీదవారికి, ఏదో కారణంచేత పాలనాయంత్రం అసమర్థతవల్ల పట్టాలు రానందువల్ల వాటిని జవాన్లకు కేటాయిస్తామంటే ఆ గ్రామాలలో రేపు ఆ జవాన్లపైన అసూయ, ఆక్రోశం, కలుగుతుంది. పది పదిహేను సంవత్సరాలనుండి ఆ భూమి పేద వారు చేసుకొంటున్నారు. ప్రస్తుతం ఆ భూమి వారి స్వాధీనంలో ఉంది. ఆ భూమి జవాన్లకు కేటాయించినపుడు, ఆ జవాన్లు వచ్చి వారిభూమిని ఆక్రమించుకోటానికి ప్రయత్నం చేసినపుడు, ప్రభుత్వం జవాన్లుకు అండగా వచ్చినపుడు, గ్రామాలలోని ప్రజలలో ఎంత తీవ్రత వస్తుందో గమనించండి. ప్రజలలో దేశంలో ఇంటిగ్రేషన్, అన్యోన్యత కల్పించటానికి బదులు; జవాన్లకు, ఆ భూమి చేసుకొంటున్న పేదవారికి మధ్య పరస్పర వైషమ్యాలు, కలతలు పెంచటానికి మనమే కారకులు అవుతున్నామా— అన్నది ఆలోచించాలి. బంజరు భూములన్నీ జవాన్ల కివ్వాలనికాకుండా, పేదలు సాగుచేసుకొంటున్న భూములుగాక, మిగిలిన బంజరు భూములన్నీ జవాన్లకు కేటాయించాలనే విధంగా G. O. సవరించాలని కోరుతున్నాను. ఈ భూములకు సంబంధించి మా జిల్లాలలో కాళహస్తిలో ఒక పెద్దసమస్య ఉంది. అది మంత్రిగారికి కూడా తెలిసిన విషయమే. కాళహస్తిలో ఇటీవల తాత్కాలికంగా పేదవారికి 5, 6 వేల ఎకరాలకు పట్టా ఇచ్చారు. వారిలో చాలామంది హరిజనులు ఉన్నారు. అయితే యీ G. O. ఆసరాగా తీసుకొని వారందరికిని ఆ భూములనుండి తొలగించటానికి తీవ్రమైన ప్రయత్నాలు కుట్రలు సాగుతున్నాయి. ఆ G. O. ను అడ్డంపెట్టుకొని సాగు చేసుకొంటున్న హరిజనులను భూములనుండి తొలగించటానికి చేస్తున్న ప్రయత్నాలను అరికట్టాలని; హరిజనులు, పేదవారు సాగుచేసుకొంటున్న భూములకు వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. ప్రణాళికక్రింద డబ్బు వ్యయము చేస్తున్న విధానంలో ఒకపద్ధతిగాని, ఊంపోగాని లేదు. మొదటి ఒకటిరెండు సంవత్సరాలలో 50కోట్ల రు.లు చొప్పున కేటాయించి, నెమ్మదిగా సాఫీగా ఖర్చుపెట్టారు. ఇంకా 205కోట్ల రు.ల్లు పెట్టవలసి ఉంది. మూడవ సంవత్సరంలో 60 కోట్ల రు.లు మాత్రమే ఖర్చు పెడతామని చెప్పుతున్నారు. 60 కోట్ల రు. మాత్రమే కేటాయించారు. ఆడబ్బు పూర్తిగా ఖర్చు పెడతారనే నమ్మకం నాకు కనుపించటంలేదు. ఆ డబ్బు ఖర్చు పెట్టినా, ఇంకా 150 కోట్ల రూపాయులు చివరి రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టవలసి ఉంది. దానిని రెండు

సమభాగాలు చేసి 4, 5 సం॥లలో 75 కోట్ల రూపాయలు చొప్పున ఖర్చు చేయవలసి వస్తుంది. 4, 5 సం॥లో ఖచ్చితంగా 75 కోట్ల రు. చొప్పున ఖర్చు చేస్తామని ప్రభుత్వం నుండి హామీ ఉన్నదా అంటే లేదు. "సెంట్రల్ గవర్నమెంట్ నుండి తగినంత ఆర్థిక సహాయం వచ్చినట్లయితే" అని అన్నారు. మన స్టేటు గవర్నమెంట్ 75 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే స్థితిలో లేదని చెబుతున్నారు. మనకు రావలసిన ఎలాట్‌మెంట్ కోటా ప్రకారం సెంటర్ నుండి డబ్బు తెచ్చుకోవలసిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉన్నది. ఆ డబ్బు ఎవరో ప్రతిపక్షంవారు తెచ్చేది కాదు. మనకు లభ్యం కావలసిన ఆ కోటాను, ఆ ఎలాట్‌మెంట్‌ను తప్పక తెస్తామని ఆత్మవిశ్వాసంతో మన ప్రభుత్వం ఎందుకు చెప్పలేకపోతున్నదో నాకు అర్థం కావటంలేదు. మొదటి సంవత్సరాలలో కొద్దికొద్దిగా ఖర్చుచేసి, చివరి సంవత్సరాలలో 100 కోట్ల రూపాయలు చొప్పున ఒకేసారి ఖర్చుచేయాలంటే, అందుకు తగిన పరిపాలనా యంత్రాంగం మన దగ్గర సరిగా ఉన్నదా? అందుకు తగిన, సరైన ఆఫీసర్సు ఉన్నారా? ఈ ప్రణాళిక క్రింద ఇంత మొత్తం ఖర్చుపెడుతున్నా దానియొక్క ఫలితం ప్రజలకు దక్కటానికి వీలవుతుందా? అంటే వీలుకాదనే నా అభిప్రాయము. చిన్న చిన్న విషయాలలోనే మన అనుభవం ఏమిటో తెలుసు. మైనర్ ఇరిగేషన్ గ్రాంట్సు వస్తాయి. దాదాపు జనవరి ఫిబ్రవరివరకు నిద్రపోతూ ఉంటారు. మార్చినెలలో కొన్ని లక్షల రూపాయలు సమితులపైన వేసి మార్చిలోపల ఆ డబ్బు ఖర్చు చేయమంటారు. మన్నుతోనే కడతారో, సున్నంతోనే కడతారో— మార్చి 31వ తేదీకి పనులు చేసినట్లుగా రికార్డు అయిపోతుంది. అయితే ఆ కట్టడం వర్షం కురవగానే కొట్టుకుపోతుంది. అదెందుకు కొట్టుకుపోతుందో కంట్రాక్టర్‌కు బాగా తెలుసు. మనం నెమ్మదిగా, సాఫీగా step by step, stage by stage కార్యక్రమాలు గట్టిగా నిర్వహించుకొనేవిధంగా మన ప్లానింగ్ లేదు. మన ఎగ్జిక్యూషన్ విధానం ఆ విధంగా లేదు. మనం ఖర్చుపెడుతున్న డబ్బుయొక్క ఫలితం ప్రజలకు వినియోగపడటంలేదు. ఏదో, పూర్తిగా డబ్బు ఖర్చుపెట్టామనే తృప్తి తప్ప, దాని ఫలితం ప్రజలకు వినియోగపడే విధంగా చేసే ప్రయత్నం జరగటం లేదు. ఈ లోపాలు సరిదిద్దటానికి గవర్నమెంట్ ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. బ్లాకులయొక్క సంఖ్య తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నందుకు నాకుమాత్రం సంతోషం అయినది. బ్లాకుల సంఖ్యను తగ్గించటానికి న్యూ డి-లిమిటేషన్ కమిటీ ఒకటి వేశామని చెప్పారు. ఇప్పుడున్న అసమర్థతను, Waste ను అరికట్టటానికి యీ నిర్ణయం తీసుకొన్నామని చెప్పారు. అంతవరకు చాలా బాగానే ఉంది. అయితే ఆ డి-లిమిటేషన్ కమిటీలో ఎవరు ఉన్నారో, ఇతర పార్టీలవారు కూడ ఉన్నారో, కాంగ్రెసు పార్టీవారే ఉన్నారో, ఇతర పార్టీలవారు కూడ ఉన్నారో— ఆ వివరాలుమాత్రం చెప్పలేదు. అసలు ఆ కమిటీ ఇంతకుముందే వేశారో, లేక ఇకమీదట వేయబోతారో ఆ సంగతికూడా చెప్పలేదు. ఆ కమిటీలో ఎవరిని వేసినప్పటికీ— ఆ కమిటీ చేసిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం ఫైనలైజ్ చేయటానికిముందు, దానిపైన ప్రజాభిప్రాయం, వివిధ పార్టీలయొక్క అభిప్రాయం తెలుసుకోవాలని నేను కోరుతున్నాను.

ఇక "ముఖ్యసేవికలను పూర్తిగా తీసివేయాలనేది" ఇదివరకే యీ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఆ విషయం అన్ని పార్టీలవారు ఏకగ్రీవంగా అనుకొన్నదే! వారివల్ల అనేక సమస్యలు సమితులలో ఏర్పడుతున్నవి. వారి ఉపయోగము కూడా చాలా తక్కువ. ఈనాడు గ్రామసీమలలో ఉన్న చైతన్యం చూసినపుడు — ఈ ఉద్యోగములు అవసరం లేదు. రేపు ఆర్థిక చైతన్యం ఎక్కువైన రోజున ఆ ముఖ్యసేవికలు అవసరం కావచ్చును. కాని ఇప్పుడుమాత్రం అవసరంలేదు—వారివల్ల డబ్బు waste తప్ప ఏమీ ఉపయోగం లేదు—కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ ఉద్యోగాలకు పూర్తిగా రద్దుచేయాలి. సమితులలో సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉన్నాడు. ఇండస్ట్రీస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉన్నాడు. ఆయనకు ఏమి పనిచేయాలో తెలియదు. అసలు మనరాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రీసే తక్కువ. ఏదో ఒకటి రెండు కాటేజ్ ఇండస్ట్రీస్ మాత్రమే ఆయన చూడవలసి ఉంటుంది. ఒక్కొక్క బ్లాకులో ఇండస్ట్రీస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్సు పెట్టినందువల్ల ఆయనచేసే పని ఆయనకే అర్థంకాదు. ఏదైనా ఒక ప్రపోజల్ వస్తే, ఆ ప్రపోజల్లో రెండుమూడేళ్లు గడిచిపోతున్నవి. ఇంత తక్కువపనికి వేరే ఒక ఉద్యోగి ఎందుకుఉండాలో అర్థంకాదు అయితే ఆ ఉద్యోగాలను ప్రభుత్వం రద్దు చేయాలంటేమాత్రం నేను ఒప్పుకోను. బ్లాక్కు ఒక ఆఫీసర్ అని కాకుండా, జిల్లాను రెండు మూడు రీజియన్స్గా విభజించి, ఇద్దరు ముగ్గురు ఇండస్ట్రీస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ను వేస్తే సరిపోతుంది. ఆవిధంగా పంచాయితీరాజ్లో ఉద్యోగాలను కోటాచేసి, కొంత పొదుపు చేయాలని కోరుతున్నాను. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్గురించి మిత్రులు ఆంథోనీరెడ్డిగారు చెప్పినదాంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సబ్జక్ట్ను ఇక పంచాయితీ సమితుల చేతులలో పెట్టకండి. అందులో ఎంతో గందరగోళము, అనవసరమైన ట్రాన్స్ఫర్స్ జరుగుతున్నవి. స్కూల్సుకు కావలసిన బిల్డింగ్స్ ఉండవు; ఎక్విప్మెంట్ ఉండదు. కాని వేలమంది విద్యార్థులను చేర్చుకోవాలని చెబుతారు. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్యొక్క స్టాండర్డ్ తగ్గిపోతున్నది. కాబట్టి ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ను పరిషత్ల చేతులలోనో లేదా డైరక్ట్గా ప్రభుత్వమే తన చేతులలోను ఉంచుకొనే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. అవి పంచాయితీ సమితుల చేతుల్లోమాత్రం పెట్ట కూడదు. రాజమండ్రి పేపరు మిల్లు గురించి గవర్నర్గారి ప్రసంగంలో చాలా ప్రాధాన్యత ఇవ్వబడింది. దానిని ప్రయివేట్ సెక్టార్కు ఇవ్వాలని అనుకొంటున్నారు. దానిపై ప్రభుత్వం ఇంతవరకు 5 కోట్లు ఖర్చుపెట్టారు. ఇంకో రెండుకోట్లు కావాలంటున్నారు. ఈ రెండుకోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చుకొనేదానికి వీలులేదా అని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్కు ఆస్థి ఎంతో ఉంది. మనకు సంవత్సరానికి ఆదాయం 125 కోట్లవరకు వస్తున్నది. ఈ సంవత్సరం ఎన్నో అదనపు పన్నులు వేశాము. అదనపు శిస్తువల్ల 5 కోట్ల రులు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెప్పినప్పటికి. 15 కోట్ల రులు వచ్చే మార్గం ఉంది. నీరా అని చెప్పబడే కళ్ళంగళ్ళను వేలం వేసి కోట్లకొలది రూ.లను తెస్తున్నది. వీటిల్లోనుండి పేపర్ మిల్కు కావలసిన రెండు కోట్ల రూ.లు తెచ్చేదానికి వీలుకాదా అని అడుగుతున్నాను. ప్రయివేట్ సెక్టార్కు ఇచ్చేది ఇది ఒక్కటేకాదు. మనం వాటాలు పెట్టినవి; మనం డిస్కౌంట్స్ ఇచ్చి వాటాలు కొన్న ఇతర పరిశ్రమలలోని మన వాటాలనుకూడ అమ్మివేయాలని గవర్న

మెంట్ అనుకొంటున్నారు. దీనినిబట్టి మన గవర్నమెంట్‌కు ప్రయివేట్ సెక్టర్‌పైనే నమ్మకం ఉందిగాని, పబ్లిక్ సెక్టార్‌పైన నమ్మకంలేదని నేను అనుకోవలసి వస్తున్నది. లేదా ఆ పేపర్ మిల్‌కు కావలసిన రెండుకోట్ల రు.లు ఇండస్ట్రియల్ కార్పొరేషన్ నుండి తీసుకోవచ్చును. లేదా రిజర్వు బ్యాంక్‌నుండి — లేదా స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నుండి (అది మనపేరుతో ఉన్న బ్యాంక్) 2 కోట్ల రు.లు తీసుకోవచ్చును. వారు ఇండస్ట్రీస్‌కు ఎవరెవరో ప్రయివేట్ వ్యక్తులకు డబ్బు ఇవ్వగా లేనిది, మనకు ఇవ్వకుండా పోతారా? ఎల్. ఐ. సి. వారు 2 కోట్ల రు.లు ప్రభుత్వ రంగంలో ఉన్నదానికి ఇవ్వరా? పైగా పేపర్‌మిల్ ప్రయివేట్ వ్యక్తులకు అమ్మటం ప్రభుత్వం యొక్క ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణ్యంగా ఉన్నదని చెబుతున్నారు. అదెట్లాగో తెలియటంలేదు. మూడవ కేటగిరిగా పేపర్ ఇండస్ట్రీ ఉంది. అది ప్రయివేట్ రంగానికి ఇవ్వాలని ఉంది. నేను ఇండస్ట్రియల్ పాలసీ అంతా చదివాను. ఇప్పుడు పబ్లిక్ రంగంలో ఉన్నదానిని ప్రయివేటు రంగానికి ఇచ్చేయవచ్చునని ఆ పాలసీలో ఎక్కడా చెప్పలేదు. పబ్లిక్ రంగంలో ఉన్నదానిని ప్రయివేట్ రంగానికి ఇస్తున్నారంటే— (నన్ను దయచేసి క్షమించాలి) ఆ మొరార్జీగారికి పబ్లిక్ రంగానికి వ్యతిరేకముగా వున్న ఉద్దేశాల గట్టి ఛాయలు ఇక్కడ మన ప్రభుత్వంపైన, సంజీవరెడ్డిగారిపైన పడుతున్నాయా? — అన్న అనుమానం నాకు కలుగుతున్నది. అది డబ్బు సమస్యగా చూడడంలేదు. అది సిద్ధాంత సమస్యగా కూడ చూడడంలేదు. ఆచరణలో కూడ సాధ్యం అవుతుందనేదే నా యొక్క నమ్మకం. అది public రంగంలోనే పెట్టవచ్చు. ప్రైవేటు రంగానికి యివ్వవలసిన అవసరంలేదు అని నా గట్టినమ్మకం.

Social Welfare Department గురించి చెప్పారు. ఎంత నెమ్మదిగా జరుగుతున్నదో ఒక ఉదాహరణ చెపుతాను. నా constituency లోని బళ్ళ అనే గ్రామంలో 150 హరిజన కుటుంబాలు ఉన్నాయి. 5 ఏండ్ల క్రింద వాళ్ళకు యిళ్లు కావాలని ప్రభుత్వం గుర్తించి 3½ ఎకరాల భూమిని acquire చేశారు. వాళ్ళకు డబ్బుకూడ 4, 5 వేల రూపాయలు యిచ్చేశారు, కాని ఆ రోజునుంచి ఈ రోజువరకు దానిని localise చేయలేదు. plotsగా విభజించలేదు. వాళ్ళు ప్రతిరోజు తిరుగుతున్నా వాళ్ళచేతికి లభ్యం కానందువల్ల అక్కడ యిళ్లు కట్టుకునే పరిస్థితి ఏర్పడలేదు. ఇది ఏమిటని ఆలోచనచేస్తే acquire చేసినది, యిచ్చినది, ఉత్తరువులు pass చేసినది Social Welfare Department అనీ దానిని localise చేసి plots గా విభజించి వారికి యివ్వవలసిన బాధ్యత రెవెన్యూ డిపార్టుమెంటుకు యిచ్చారని తేలింది. 5 ఏండ్లకి ఎందరో Revenue Inspectors మారిపోయారు. ఎన్నోసార్లు మేము కూడ (Collectors కు), అందరికి చెప్పాము. అది inter-departmental jealousy అనో లేకపోతే అలక్ష్యం అనో ఏమైనా అనుకోండి. ఈవాడు Social Welfare Department వారు చేసి వదలిపెట్టిన పనిని Revenue Department వారు పూర్తిచేసేదానికి నిరాకరిస్తున్నారు, సహకార నిరాకరణ చేస్తున్నారు అనే చెప్పాలి.

శ్రీ పి. వెంకటరెడ్డి : అధ్యక్ష మహాశయా, ఉభయసభల సంయుక్త సమా వేశంలో 9వ తేదీన గవర్నరుగారు సందేశం యిచ్చినందుకుగాను వారికి హృదయ పూర్వక అభినందనలు అర్పిస్తూ కొన్ని ముఖ్యవిషయాలు మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. మొదట గవర్నరుగారు ఈ దేశంయొక్క పరిస్థితి, ఎటువంటి క్లిష్టపరిస్థితిలో మనం ఉన్నది, రక్షణ విషయంలో మనం ఎటువంటి త్యాగాలు చేయవలసింది, యింతకుముందు ఎలా చేసినది అన్నీకూడ వివరించారు. వారు యిచ్చిన సందేశం చాల హుందాగాను, ఉత్తేజకరంగాను కూడ ఉన్నది. మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్‌నుంచి Defence Fund కు ఏమాత్రం వసూలు కాలేదు అన్న అప వాదును తొలగించేదానికి ముఖ్యమంత్రిగారు పిలుపు యివ్వగానే దాదాపు $4\frac{1}{2}$ కోట్ల రూపాయలు వసూలుచేసి ప్రజలు యిచ్చారు. మిగతా అన్ని రాష్ట్రాలకంటె ఎక్కువ మంది డాక్టర్లను పంపించిన ఘనత మన ప్రభుత్వానికే దక్కింది. ఎల్లప్పుడు కూడ అప్రమత్తతగా మెలుగుతూ ప్రజలు ఎప్పటికప్పుడు దేశంకోసం త్యాగం చేయడానికి ఏవిధ ముగానైనా సరే సిద్ధంగా ఉన్న విషయం అందరికీ కూడ తెలిసినదే. నిన్న ప్రతిపక్ష నాయకులు ప్రధానమైన దేశరక్షణ విషయం, దేశం క్లిష్టపరిస్థితిలో ఉన్న విషయం గురించి ఒక్కమాట అయినా చెప్పకపోవటం చాల ఆశ్చర్యకరంగాను, విచారకరంగాను ఉన్నదని చెప్పకతప్పదు. పంచాయితీ రాజ్యాన్ని గురించి చాలమంది గౌరవసభ్యులు చాలవిధాల చెప్పారు. ఇది చాల అర్థదాయకం, ఈ పంచాయితీ రాజ్యం పనికిరాదని చెప్పినవారు కూడ చాలమంది ఉన్నారు మొదటిసారిగా elections జరిగాయి. ఒక period జరుగుతున్నది. దీనిలో ఎన్నో లోపాలు ఉండవచ్చు. కొన్ని సమితు లలో అన్యాయం జరిగి ఉండవచ్చు. కొన్ని సమితులలో చాలబాగా జరిగి ఉండవచ్చు. వీటి నన్నిటిని పునఃపరిశీలించుకొని, దానినిగురించి సంస్కరణలు చేసి పంచాయితీ రాజ్యాన్ని యింకా పటిష్టం చేసుకోవాలిగాని పూర్వం బ్రిటిష్ కాలంలో ఉన్న రాజ్యాంగ పద్ధతి అలాగే ఉండాలని అనుకోవడం ఏమంత మంచిదికాదని నేను భావిస్తున్నాను. ఇటీవల ప్రాంతీయసదస్సులు తిరుపతిలో, రాజమండ్రిలో, హైదరాబాద్‌లో జరగడం చాల సంతోషించదగ్గ విషయం. పై అధికారులు, పంచాయితీ రాజ్యం అమలు జరిపే వారు అందరుకలిసి హృదయం విప్పి మాట్లాడుకొని పంచాయితీరాజ్యం అమలు జరిపే దానికి ఏ ఏ సాధకబాధకాలు ఉన్నాయో అవన్నీ తెలుసుకోడానికి మంచి అవకాశం ఉన్నది. అటువంటి అవకాశాలు పదేపదే కల్పించడం చాలమంచిది. సమితులు బ్లాకుల విభజనలో కొంత అన్యాయం జరిగిందని చెప్పకతప్పదు. కొన్నిచోట్ల 200 చ. మై. బ్లాకులు ఉన్నాయి. 500, 600 చ. మై. బ్లాకులు ఉన్నాయి. 50 వేలు, 60 వేలు జనాభాలోపు ఉండే వాటికికూడ బ్లాకులు ఉన్నాయి. అదే విధంగా 90 వేల జనాభాకు కూడ బ్లాకులు ఉన్నాయి. అయితే C. D. grants, యితర grants విషయంలో అన్నిటికీ సమానంగా యిస్తున్నారు. అందువల్ల రెండేసి బ్లాకుల పైన ఉండే బ్లాకులలో వాళ్ళ అవసరాలకు సరిపోయినంత grants రానందువల్ల ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. పునర్విభజన చేసే సందర్భంలో యివన్నీ దృష్టిలో పెట్టు

కొని చేస్తారని ఆశిస్తున్నాను. పంచాయితీ రాజ్యం వచ్చిన తరువాత వెనుకబడిన ప్రాంతాలలో ఒక కష్టమైన పరిస్థితి ఎదుర్కోవడం ఖాయంగా జరుగుతున్నది. ఇంతకు ముందు neglect చేయబడి ఆ ప్రాంతాలు ఉన్నాయనే దృష్టికూడా లేకుండా వెనుకటి ప్రభుత్వాలుకూడ ఆ మాదిరిగానే చేస్తూ ఉన్నందువల్ల రోడ్లు విషయంలోగాని యితర విషయాలలోగాని ఎటువంటి అభివృద్ధి జరగకుండా పోయింది. కొన్ని బ్లాకులలో Highways roads గాని వేరే రోడ్లుగాని 10, 12 మైళ్లు తప్ప ఎన్నో చ. మై. వి స్తీర్ణం ఉండికూడ రోడ్లులేని దుస్థితి ఉన్నది. బ్లాకులలో 40 మైళ్ళు 50 మైళ్ళు మట్టి రోడ్లు వేసుకొని కంకర వేసుకోవలసినవి బోలెడన్ని ఉన్నాయి. మామూలుగా గ్రామ గ్రామానికి link roads మాత్రమే కాకుండా ప్రధానమైన రోడ్లుకూడ అలాగే ఉన్నాయి. ఆ రోడ్లుకూడ సమితిద్వారా చేయా ల్సిందేతప్ప Highways department గాని ప్రభుత్వంగాని ఏమి చేయడానికి వీలులేదని చెప్పడం వల్ల చాల అన్యాయం జరుగుతోంది. సమితికి యిచ్చే grant చాల తక్కువ. రు. 70, 80 వేలకంటె ఎక్కువ ఉండదు Communications క్రింద 5 సంవత్సరాలకు ఆ grants చాలకపోవడమే కాకుండా అందులోనే contribution కూడ పెట్టుకోవలసిన అవసరం వస్తుంది. పెద్ద పెద్దరోడ్లకు contribution యివ్వాలంటే 5, 6 పంచాయితీలు కలవవలసి ఉంటుంది. అందులో ఏ పంచాయితీ కాదన్నప్పటికి ఆ రోడ్డు ఆగిపోయేపరిస్థితి ఉన్నది. పైగా వాటికిచ్చే funds ఏమాత్రం కూడ చాలే పరిస్థితిలో ఉండవు. రోడ్ల విషయంలో మిగతా విషయాలలో వెనుకబడి ఉండే దుస్థితిలో ఉన్న బ్లాకులకు కావాలంటే కలెక్టరుగారిని report అడిగి, ఏ ఏ బ్లాకులలో ఎక్కడెక్కడ ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో తెలుసుకొని అటువంటివాటికి special grants యిస్తే తప్ప అలాంటి ప్రాంతాలు బాగుపడేదానికి అవకాశంలేదని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

నీటి పారుదల విషయంలో ఈమధ్యనే గొప్ప చరిత్రాత్మక విషయం సాధించు కోవడం జరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్రం తీసుకుంటే తప్ప, సంవత్సరానికి రు. 10 కోట్ల వంతున దానికిపెట్టి ఏ యితర ప్రాజెక్టులు చేపట్టటానికి వీలులేకుండా పోతోందనే విషయం ముఖ్యమంత్రుల సమావేశంలో మన ముఖ్యమంత్రిగారు కేంద్రం దృష్టికి, నెహ్రూగారి దృష్టికి తీసుకురావడం ఎంతో ముఖ్యమైన విషయం. అదేవిధంగా minor irrigation కు 10 లక్షలు కాకుండా 15 లక్షలకు మార్పించిన ఘనత కూడ మన ముఖ్యమంత్రిగారికి ఉన్నది. ఏనాడో నిర్ణయించిన పరిమితిని ఈనాడు 15 లక్షలు చేసినందువల్ల ఎన్నో ప్రాజెక్టులు మనం కట్టుకొనే దానికి అవకాశం ఉంటుంది. నీటిపారుదల విద్యుచ్ఛక్తి విషయంలో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు చాల ప్రధానమైనవి. River Water dispute లో ఎంతో క్లిష్టపరిస్థితిలో ఉన్నప్పటికీ మన ముఖ్యమంత్రిగారు వాటిని సాధించడం ఎంతో కీర్తిదాయకమైన విషయం. శ్రీశైలం విషయంలో నీటిని వాడుకోవడం కాదు Electricity కోసం అని నచ్చచెప్పి, పోచంపాడుకు కూడ అదేవిధంగా నచ్చచెప్పి రెండూ సాధించుకొని గత జూలై

మాసంలో నెహ్రూగారు యిక్కడకు వచ్చి శంకుస్థాపన చేయడం, ప్రభుత్వం సాధించిన వాటిలో చాల గొప్ప విషయం గర్వించవలసిన విషయంకూడ. Minor irrigationకు Third plan లో emergency రీత్యా ఎక్కువ ప్రాధాన్యం యిచ్చి చెరువులు వగైరా కట్టేదానికి ఎక్కువ అవకాశం యిస్తున్నారు. మారుమూల ప్రాంతాలలో investigation చురుకుగా జరగడంలేదు. అధికారులు అక్కడికి పోవాలంటే కష్టంగా ఉన్నది. మంత్రిగారు శ్రద్ధవహించి వెనుకబడిన ప్రాంతంలో తొందరగా minor irrigation స్కీములు వచ్చేదానికి అవకాశాలు కల్పిస్తారని ఆశిస్తున్నాను. సబ్సిడి బావుల పథకం క్రొత్తపద్ధతిలో పెట్టారు. ఇంతకుముందు 750 రూపాయలు subsidy యిస్తే మిగతా డబ్బు అంతా ఎవరి దగ్గరనైనా అప్పు తెచ్చుకొని అప్పులపాలై పోయేవారు. ఇప్పుడు రెండువేల రూపాయలు యిచ్చినందువల్ల - 100కి 75 మంది అయినా యితరచోట్ల అప్పులకుపోకుండా జరిగేదానికి అవకాశం ఉంటుంది. కొన్నిచోట్ల మూడు, నాలుగువేల రూపాయలుకూడ కావచ్చు.

విద్యుచ్ఛక్తి విషయంలో ఏ యితర ప్రాజెక్టు లేక శాశ్వతంగా కరువుకు గురి అయిన ప్రాంతాలలో విదుచ్ఛక్తి యిస్తే బావులలోనుంచి నిరు తోడుకొని వ్యవసాయం చేసుకొనేదానికి అవకాశం ఉంటుంది. Electricity supply చేసే దానికి క్రొత్త పథకాన్ని అమలు చేస్తారని ఆశిస్తున్నాను.

పరిశ్రమల విషయంలో కేంద్రం మనరాష్ట్రమును ఉదాసీనముగా చూస్తున్నదనే నింద ఉన్నది. ఆ నిందను తొలగించడానికి మన ముఖ్యమంత్రిగారు చాలా కృషి చేస్తున్నారనే విషయంలో సందేహమేమీ లేదు. తప్పకుండా మనకు పరిశ్రమలు వస్తాయని నేను ఆశిస్తున్నాను. రాజమండ్రి పేపర్ మిల్లు ప్రైవేటు రంగమునకు యివ్వడం మంచిదికాదని చాలామంది చెప్పారు. సభ్యులయొక్క అభిప్రాయాలను తెలుసుకొనడానికే ప్రభుత్వం యీ విషయాన్ని శాసనసభ ముందుకు తీసుకువచ్చినది. ఈ అత్యవర పరిస్థితిలో దానిని పబ్లిక్ రంగములో వుంచి, ఆరేడుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టేకంటె దానిని ప్రైవేటు రంగములో వుంచి, ఆ ధనాన్ని నీటి పారుదల, ఎలక్ట్రిసిటీ స్కీముల కొరకు వినియోగించితే ఎక్కువ ఉపయోగము జరుగుతుంది. దానివలన ఇతర స్కీములు పూర్తికావడము, ప్రైవేటు రంగములో కూడా ఒక పరిశ్రమ అభివృద్ధి కావడం జరుగుతుంది. కనుక దీనికి అభ్యంతరం చెప్పవలసిన అవసరమేమీ లేదు. దీని వలన ప్రభుత్వంయొక్క పాలసీ కూడా ఏమీ దెబ్బతినదు. మూడవ తరగతిలో యిది వున్నది. కనుక దీనిని ఆ విధముగా ప్రైవేటు రంగమునకు యిచ్చినందుకలన ప్రభుత్వము యొక్క పాలసీ ఏమీ భంగమురాదని మనవిచేస్తున్నాను.

చిన్న తరహా పరిశ్రమలు మన రాష్ట్రమునకు చాలా ముఖ్యమైనవి. వాటిపైననే గ్రామాల అభివృద్ధి ఆధారపడివున్నది. పంజాబ్‌వంటి రాష్ట్రములలో యివి చాలా అభివృద్ధి చెందినట్లుగా అక్కడకు వెళ్ళి చూసివచ్చిన సభ్యులు చెబుతున్నారు. వీటిని

మన రాష్ట్రములో కూడ చాలా అభివృద్ధి చేయడానికి కృషి చేయవలసివున్నది.

అదే విధముగా గ్రామాలలో వైద్య సౌకర్యము గూర్చికూడ తగు శ్రద్ధ వహించవలసి ఉన్నది. అనేక ప్రైమరీ హెల్తు సెంటర్స్‌లో డాక్టర్స్ లేరు. రెండు మూడు సంవత్సరాలుగా ఆ విధంగా జరుగుతున్నది. వాటికి సంబంధించిన నిబంధనలను సడలించి అక్కడ డాక్టర్ల కొరకు క్వార్టర్సు ఇతర బిల్డింగ్సు కట్టించి సౌకర్యమును చేయవలసినదిగా కోరుతున్నాను. నెల్లూరుజిల్లా ఋతు పరిస్థితులు (సీజనల్ కండిషన్స్) చాలా అధ్వాన్న పరిస్థితిలోనున్నవి. ఈ సంవత్సరం చాలా ప్రాంతములలో క్షామం వ్యాపించినది. పంటలకు తగు వర్షాలులేవు. బావులక్రింద సాగు చేద్దామన్నా నీరులేదు. పరిస్థితులు చాలా దుర్భరముగానున్నవి. ఈ పరిస్థితులను బాగు పరచడానికిగాను అక్కడ రోడ్డు పనులు మొదలైనవి వెంటనే ప్రారంభించి రిలీఫ్ కలిగించవలసినదిగా కోరుతున్నాను. ప్రభుత్వం యీ విషయాన్ని చాలా ముఖ్యంగా గుర్తించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను. లేకపోతే ఆ ప్రాంతములో పెద్ద అలజడి ప్రారంభమవుతుందని మనవిజేస్తూ యీ అవకాశ మిచ్చినందుకు తమకు ధన్యవాదములు తెలియజేస్తూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి : అధ్యక్షా, మూడవ పంచవర్ష ప్రణాళిక 1961-62 లో ప్రారంభమైనది. అప్పుడు కొన్నిలక్ష్యాలను సాధించాలని ఉద్దేశించాము. మన వ్యవసాయోత్పత్తి సాలీనా 6 శాతం పెరగాలని, జాతీయాదాయం 5 శాతం పెరగాలని ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ 14 శాతం పెరగాలని అన్నారు. ఇది యీ అయిదేళ్లలో సాధించాలనుకున్నది. ఈ విధంగా కొన్ని లక్ష్యాలను, కొంత కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రజలముందు పెట్టినది. కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలలో కూడా నిర్వచించబడినది. అయితే యివన్నీ శాంతికాలపు నిర్ణయాలు—లక్ష్యాలు. యుద్ధ పరిస్థితి దేశాన్ని ఆవరించుకున్న సమయములో ఆలోచించుకోవలసిన లక్ష్యాలు కూడా కొన్ని ఉన్నాయి. 25 శాతం కాకపోయినా, కనీసం 10 శాతం వరకైనా ఆ లక్ష్యాలను హెచ్చించవలసిన సమయము ఆసన్నమయినది. కాని, విచారకరమైన విషయమేమంటే— శాంతికాల లక్ష్యాలను చేరలేకపోతున్నాము. గత మూడేళ్ళలోను 2.1 శాతం, 2.4 శాతం, 2.7 శాతం మాత్రమే జాతీయ ఆదాయం పెరిగినది. మన ఆశయం 6 శాతం వరకు సాధించాలని. అదేవిధంగా వ్యవసాయోత్పత్తి కూడా చాలావరకు తగ్గిపోయినది. వ్యవసాయోత్పత్తి తగ్గిపోవడానికి గల కారణాలేమిటి? వాతావరణం సరిగా లేకపోవడం వలన వ్యవసాయోత్పత్తి దెబ్బతిన్నదని మంత్రిగారు అంటున్నారు. వాతావరణం ఎప్పుడు బాగున్నది? క్రిందటి సంవత్సరం బాగుండలేదు, అంతకు ముందు సంవత్సరాలలో బాగుండలేదు. వచ్చే సంవత్సరాలలో కూడా బాగుండదు. వాతావరణ పరిస్థితి బాగుండలేదనే కారణం చెప్పడంమాత్రం సరికాదు. మనకు సరియైన ప్లాన్ ఉండాలి.

ఇతర దేశాలలో చూడండి. వాతావరణ పరిస్థితి బాగుండలేదని ఊరుకుంటున్నారా? అసాధ్యమైనది సాధించటానికి యత్నిస్తారు. వర్షాలు లేనందున పంటలు లేవు; వర్షాలు అధికమైనందున పంటలు పోయినవి: ఈ రకమైన సమాధానం సరియైనది కాదు. ఇది సాధారణ రైతు చెప్పుకొనేమాటలు. మన దేశంలో వ్యవసాయోత్పత్తి పెరగాలంటే ముందు భూసారాన్ని కాపాడాలి. సేద్యయోగ్యమైన భూమి ఏర్పడుటకు వెయ్యి సంవత్సరాలు పడుతుందని మన వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ఈ అమూల్యమైన భూసారాన్ని రక్షించనిచో యాభై సంవత్సరాలలో భూమి నిస్సారమైపోతుంది. అందుకనే యిరవై సంవత్సరాలక్రిందట అమ్మోనియం సల్ఫేటు ఇతర ఎరువులు వాడకుండానే రైతులు 10, 20 పల్లాలు పండించేవారము. మొత్తం భారత దేశంలో 12 కోట్ల ఎకరాలలో మాత్రమే సాయిల్ సర్వే జరిపామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా శ్రద్ధ వహించవలసి వున్నదని మనవి జేస్తున్నారు.

మరొక ముఖ్యమైన విషయము మన అడవులు, అడవులను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. దీనివలన మన అటవీ సంపద అంతా నాశనమై పోతున్నది. 1975వ సంవత్సరం నాటికి, ప్రస్తుతం అంచనా ప్రకారం, పదికోట్ల టన్నుల వంట చెరకు కొరత ఏర్పడి యితర దేశాలనుండి దిగుమతి చేసుకొనవలసి వస్తుంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం చాలా శ్రద్ధ వహించవలసి వున్నదని మనవిజేస్తున్నాను. కాలం గడిస్తేచాలు అనే ప్రభుత్వం విధానం మంచిదికాదు. ఇటువంటి విచారణ ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీస్తాయి. కనుక అశ్రద్ధవహించకుండా మొదటి నుండీ జాగ్రత్త వహించవలసివున్నది.

మూడవ విషయం, రైతులకు ఆ సౌకర్యం కలిగించాము, యీ సౌకర్యం కలిగించామని చెబుతున్నారు. రైతుకు–ఎంత సహాయం చేస్తే, దేశానికి అంత సహాయం చేసినట్లుగా భావించాలి. ఎందుకంటే — రైతు ఉత్పత్తి చేస్తున్నది దేశం కొరకు. రైతుకు కలిగించవలసిన సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే దేశంలో దరిద్రం తాండవిస్తుంది. నిజాం సుగర్ ఫ్యాక్టరీ ప్రాంతమునకు సంబంధించిన రైతులకు కొంత సౌకర్యం కలిగించామని గవర్నరుగారి ప్రసంగంలో ఉన్నది. 12 నుండి 18 నెలలలో అప్పు తీర్చే విధంగా వడ్డీలేకుండా 350 రూపాయిలు ఎరువులు యిస్తామన్నారు. ఇది చాలా సమంజసమైన నిర్ణయం. అయితే అది యీ ఒక్క ప్రాంతమునకే కాకుండా తణుకు, సామర్లకోట, ఉయ్యూరు మొదలైన యితర కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలుగల ప్రాంతాలకు కూడా వర్తించేట్లు చేస్తే అధికోత్పత్తికి ప్రభుత్వం చాలా దోహదం చేసినదవుతుందని మనవిజేస్తున్నాను. వచ్చే రెండు సంవత్సరాలలో ప్లానింగ్ కమిషన్ చక్కెర ఉత్పత్తిని రెట్టింపు చేయాలని నిర్ణయించింది. అంటే 21 లక్షల టన్నులనుండి 40 లక్షల టన్నులు చేయాలని వారి ఉద్దేశం. అది సాధించాలంటే—ప్రతి రైతుకు ఎరువులు సప్లయ్ చేయాలి. గత సంవత్సరం కూడా నేను యీ

విషయం చెప్పాను, ప్రెస్‌కు కూడా ఒక స్టేట్‌మెంటు ఇచ్చాను. మన వ్యవసాయ శాఖామంత్రిగారికి రెండు మూడు మెమోరాండములు ఇవ్వడం కూడ జరిగింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారికి కూడా అందజేస్తున్నాను. చక్కెర ఉత్పత్తి నిజాం చక్కెర ఫ్యాక్టరీలో 1963-64 వ సంవత్సరంలో పదివేలటన్నుల తక్కువకాగల సూచనలున్నాయి. ఒక సంవత్సరం పూర్వమే ఆ విషయం నేను ప్రభుత్వదృష్టికి తెచ్చాను. కాని ఎట్టి చర్య తీసికోలేదు. ఇంతవరకూ నిర్లక్ష్యం చేసి యిప్పుడు ఒక్కసారిగా ఉత్పత్తి పెంచాలంటే అది ఎలా సాధ్యమో ఆలోచించండి.

ప్రభుత్వం యీ విషయంలో విచారణ చేయాలంటున్నాను. లభించిన దానితో తృప్తిపడే పద్ధతి పాతకాలపు పద్ధతి, ఉత్పత్తి తగ్గుకారణాలు వెదకాలి. ఇమ్మీడియేట్‌గా ఎంక్వయిరీ చేయాలి. If you are going to let off every body saying what he has done is very good, it will be a disaster. ఈ విషయం ఎంక్వయిరీ పెట్టాలని నేను డిమాండు చేస్తున్నాను. బంజర్ల పంపకంవిషయంలో చాలా ఉపన్యాసాలు జరుగుతున్నాయి. ఈ ఉపన్యాసాలవల్ల గ్రామాలలో ఓట్లు సాధించుకోవచ్చుగాని దానిలో లాభంలేదు. భూమి యిదివరకే చాలా బలహీనమైపోయింది. పృథివిలోని పశువులలో నాలుగవవంతు పశువులు భారతదేశములో వున్నాయిఅనిఅంచనావున్నది.50%of the cattle alone are getting fodder; the rest are starving. సారహీనమైన భూమి ఏమి ఫలసాయం యిస్తుంది. అట్టి భూమి హరిజనుల దగ్గర ఎన్నిఏండ్లు వుంటుందో అన్ని ఏండ్లుకూడ దేశంలో దరిద్రం వుంటుంది. వేయి సంవత్సరాలనుండి ఎవరూ సేద్యం చేయని భూమిని హరిజనులకిస్తే వారుమాత్రం ఏమి చేస్తారు? కాబట్టి యీ సమస్య అట్లా పరిష్కారంకాదు. వారందరినీ పరిశ్రమలలో పెట్టాలి. ఏ దేశంలోనైనా ఒక్కమనిషి కూడ వృథాగా వుండకూడదు. ఒక్క మనిషికూడ తిండిలేకుండా వుండకూడదు. ప్రతి మనిషికి తిండి, బట్ట సరిగా అందాలంటే మనం ప్రతి అంగుళం భూమిలో ఎరువులు వాడాలి. ఆంధ్రప్రదేశ్‌లో పదిలక్షల టన్నుల కెమికల్ ఫర్టిలైజర్స్ — ఇన్ టరమ్స్ ఆఫ్ అమోనియం సల్ఫేట్ కావాలి. ఎంత తక్కువ వాడితే అంత దరిద్రం దేశంలో ఎక్కువ అవుతుందన్నమాట; మరచిపోకూడదు. హరిజనులకు సారహీనమైన భూములను యిచ్చి ఉద్ధరిస్తామంటే అది పొరపాటు. కృష్ణా గోదావరి, నిజామాబాద్ జిల్లాలలోని మంచిభూములున్న భూస్వాములు బ్రతకలేకపోతున్నారు. హరిజనులకు ఎడ్లు వుండవు, పెట్టుబడి వుండదుకదా ఎట్లా సేద్యం చేయగలుగుతారు. . అందుచేత వారికి భూములిచ్చి ఉద్ధరిస్తామంటే అది నమ్మకం కలిగించే విషయంకాదు. మనిషికి పనిచేసే శక్తి వున్నది. అది దేశానికి సంపద. ఆ శక్తిని వాడుకొనేటట్లు చేయలేకపోతే దేశానికికూడ కళంకం అని తమద్వారా మనవిచేస్తున్నాను. పరిశ్రమలు పెట్టి వాటిలో వీరందరికీ పనులు కల్పించాలి. హరిజనుల యిళ్ళ సమస్యవుంది. ఇది అపరిష్కృతంగా ఉన్నది. కాంగ్రెసు ఎలక్షను మానిఫెస్టోలో పెద్దపెద్ద అక్షరాలతో ప్రతి హరిజన కుటుంబానికి 250 గజాలభూమి ఉచితంగా గృహ నిర్మాణంకొరకు యిస్తామని చెప్పారు.

ఏ గ్రామంలోనైనా, ఏ హరిజనుడైనా 5 సెంట్ల భూమికాదు. ఒక్క సెంటు భూమి అయినా యిచ్చిన పాపానపోయారా అంటే లేదు. ప్రభుత్వంవారు ఒక్కొక్క సమస్య తీసుకొని పరిష్కారం చేయాలి. వచ్చే సంవత్సరంలోగా ఒక్క హరిజనుడు కూడ గృహవసతి లేకుండా ఉండేటట్లు చేయుట ప్రభుత్వపు కనీసధర్మం.

ముఖ్యమంత్రిగారు 31వ తేదీన ఒక స్టేటుమెంటు యిచ్చారు. అది చూచి నాకు చాల సంతోషం కలిగింది. మూడవ ప్రణాళికకు 53 కోట్ల రూపాయలు కావలసి వుంది. దానికోసం పన్నులువేసి సేకరించినది 42 కోట్లు మాత్రమే. ఇంకా 11 కోట్ల రూపాయలు కావాలి అన్నారు. నిజమే, తప్పక కావాలి. పైకం లేనప్పుడు ఏ పని కూడ జరుగదు. లడ్డులు కావాలంటే చెక్కెర, నేయి కావాలి. చక్కెర, నెయ్యి మినహా లడ్డు యిస్తామంటే మనం నమ్మలేము. అభివృద్ధి కావాలంటే డబ్బు కావాలి. ముఖ్యమంత్రిగారు 11 కోట్ల రూపాయల సేకరణకు పన్నులు వేయము, బాకీలు 15 కోట్ల రూపాయలు వసూలు చేస్తాము అన్నారు. అంతవరకు బాగానేవుంది, కాని బాకీలు వసూలుచేసే పద్ధతిగురించి చెప్పవలసియున్నది. దీనికి స్పెషల్ సిబ్బందిని పెడతామన్నారు. వీరు వెళ్ళి గ్రామాలలో 100, 50, 20 బాకీ వున్నవారి కుండలు, ముక్కుపోగులు మరియు గంటె పుస్తె బయటకు లాగుతారు. దానిపై అసెంబ్లీలో అడ్జరన్ మెంటు మోషను వస్తుంది. ఉంగరం తీసుకున్నారని, ముక్కుపుడక తీసుకున్నారనీ, నేను ముఖ్యమంత్రిగారికి బాకీదారుల లిస్టు ఒకటి అందజేస్తాను. కొందరు 70 వేలు, 80 వేలు, లక్ష రూపాయలవరకు కూడ బాకీ పెట్టారు. లక్ష రూపాయలు బాకీ పెట్టినవారు వారి భూమి, ఇండ్లు 500 లకు, 1500 లకు వేలం వేయించుకొని, తమ చుట్టాలపేర తీసుకొని ఇప్పుడు అందులోనే నివశిస్తున్నారు. అది విచారకరమైన విషయం. ప్రభుత్వం సమగ్రవిచారణ జరిపి కోర్టుకు పోయి డిక్రీలు పొంది, అట్టివారిని కారాగారానికి పంపిస్తే 15 కోట్ల రూపాయలు వసూలు కాగలవు. పేదవారిని కష్టపెట్టి 1-2 కోట్ల రూపాయలు వసూలుచేస్తే మళ్ళా పన్నులకోసం అసెంబ్లీ ముందుకు ప్రభుత్వం రావలసివుంటుంది. కాబట్టి ప్రభుత్వం మహాజాగ్రత్తగా యీ బాకీలను వసూలు చేయవలసివుంటుంది. నిజామాబాద్ జిల్లాలో ఒక ఫారెస్టు గుత్తేదారు 80 వేల రూపాయలకు కోపు వేలం తీసుకొని తరువాత, నేను ఆ కాంట్రాక్టు చేయలేను, రీ-ఆక్షను చేసుకోండి, తక్కువ వచ్చిన పైకము యిస్తాను అన్నారు. అది మళ్ళా 51 వేలకు వేలం వేయబడి ఆ కంట్రాక్టరు బంధువు పుచ్చుకున్నాడు. 1959-60లో యీ కథ జరిగింది. ఇంతవరకు అట్టి బకాయి రాలేదు. ఈ లిస్టులో వారిపేరుకూడ వున్నది. ముఖ్యమంత్రిగారికి అందజేస్తున్నాను. ప్రతిపక్షం వారు నిర్మాణాత్మకమైన సూచనలు చేయరని విమర్శలు వస్తాయి. 10 వేలు 5 వేలు బాకీవున్న వారందరి లిస్టులు రెవిన్యూమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడ తమ దగ్గరపెట్టుకొని ప్రతినిత్యం ఎంత వసూలు అయినది, యింకా ఎంత రావాలి అనేది చూడవలసివుంటుంది. అంతేగాని స్పెషలు సిబ్బందిని వేస్తే ముక్కుపోగుల తగాదా, గంటెపుస్తె తగాదా — కె. వి. నారాయణరెడ్డిగారి అడ్జర్న మెంటు

మోపన్సు వసాయి. చిన్నవాళ్ళు యిచ్చే 100 రూపాయలు యీవేళ యిచ్చినా, కొద్దికాలం పోయాక యిచ్చినా పెద్దభేదం వుండదు. ప్రభుత్వం ప్రత్యేకంగా యీ 15 రూపాయలు వసూలుచేస్తే యీ ప్రభుత్వమును యీ అసెంబ్లీ అభినందిస్తుందని చెప్ప డము సాహసం కాదు.

శ్రీ కె. కాంతయ్య (పాలేరు) : అధ్యక్షా, గవర్నరుగారు ప్రసంగమును అభి నందిస్తూ, శ్రీ ఎల్. లక్ష్మణదాసుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. అత్యవసర పరిస్థితులలో రైతులు అధికోత్పత్తి చేయుటకు ప్రభుత్వంద్వారా వచ్చే సహాయాలు సరిగా లభించాలి. చిన్న నీటివనరులు, తక్కావి రుణాలు, సబ్సిడీ బావులు, ఎరువులు, విత్తనాలు రైతులకు సకాలంలో యిచ్చి సహాయం చేయకపోతే దేశాన్ని అభివృద్ధి పరచలేము. ఇప్పుడు సబ్సిడీ బావులకు 2 వేల రూపాయలు యిస్తామంటు న్నారు. చాల మంచిది. కాని అది మధ్యతరగతి రైతులకు దొరకదేమోనని నేను సంశయిస్తున్నాను. ఈసబ్సిడీ తీసుకోడానికి రైతు సాల్వెంటు కావాలి. తెలంగాణా ప్రాంతంలోవుండే భూముల హాల్డింగ్సునుబట్టి చూస్తే సామాన్యరైతులకు యీసబ్సిడీ దొరకదు. ఒకరైతుకు 4-5 ఎకరాలు వుంటాయి. పండించే రైతులకు సబ్సిడీ బావులకొరకు యిచ్చే 2 వేలు దొరకవని నేననుకొంటున్నాను. రైతులుకూడ అదే విధంగా నాతో చెబుతున్నారు. తక్కావి రుణాలు, సబ్సిడీ బావులు వున్నవారికే దొరి కాయి కాని సామాన్య బీదరైతులకు ఏలాంటి అప్పులుకూడ దొరకలేదు. 4–5 ఎక రాలనుంచి 10 ఎకరాల లోపువుండే సామాన్య రైతులకుకూడ యివి దొరికేటట్లు ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

సాంఘిక సంక్షేమంగురించి చాలామంది మాట్లాడారు. సాంఘిక సంక్షేమం ద్వారా దొరికే సహాయం చాలవరకు తగ్గించారు. హరిజనులకు ఎడ్లు కొనుక్కో డానికి, ఇల్లు కట్టుకోడానికి వృత్తిసామానులు కొనుక్కోడానికి యిచ్చే సహాయము యిప్పుడు బందుచేశారు. ప్రతి గ్రామంలోను వుండే హరిజనులకు కనీసం వుండడానికి యిల్లు కట్టుకోడానికైనా స్థలాలు యిచ్చినట్లయితే హరిజనులకు మేలు చేసినవారము అవుతాము. వారు ఇరుకు యిళ్ళలోవుండి, అనారోగ్యానికి గురవుతున్నారు.

(Mr. Deputy Speaker in the Chair.)

కొన్నికొన్ని గ్రామాలలో 20–30 నుండి కుష్టువ్యాధితో బాధలు పడుతున్నారు. పాతర్లపాడు, గువ్వలగూడెం మొదలగు గ్రామాలలోనే చాలామంది కుష్టురోగు లున్నారు. కులంకానివారి యింట్లో అయినాకూడు తినవచ్చుగాని కుష్టురోగియింట్లో తినకూడదని పూర్వపుసామెత వున్నది.

అలాంటి అనారోగ్యంతోవున్న హరిజనులకు సరియైన వైద్యసౌకర్యాలు కల్పించి, వారి నివాసస్థలాలను మార్చి విశాలంగా ఇల్లు కట్టుకొని ఆరోగ్యమైన గాలి పీల్చుకునే

సౌకర్యం కలుగచేస్తే దేశంలో అలాంటి అంటువ్యాధులను దూరంచేసిన వారము అవుతాము నిరుద్యోగసమస్య బ్రహ్మాండంగా ఉన్నది. నాలుగవ తరగతి ఉద్యోగులు తమకు యిచ్చే వేతనాలు సరిపోవు అని సభలు, సమావేశాలు జరిపి ప్రభుత్వదృష్టికి తెస్తున్నారు. నవంబరు నాలుగవ తారీఖునాడు ఖమ్మంలో నాలుగవ తరగతి ఉద్యోగులు బహిరంగసభ పెట్టారు. వారి కనీస కోరికలు చాలా సులభమైనవి. నెలకు 10 రూపాయలు మాత్రమే పెంచుట. ప్రభుత్వం శాసనసభ్యులకు మాత్రం వేతనాలను హెచ్చిస్తామని అంటున్నారు. అలాంటి నాలుగవతరగతి ఉద్యోగులకు (ఎన్.జి. వోలకు) సౌకర్యాలు కలుగకముందే శాసనసభ్యులకు ఏమైనా గౌరవ వేతనాలు హెచ్చిస్తే మేము గ్రామాలకు వెళ్ళడానికి వీలులేదు. శాసనసభ్యులు తమ అవసరాలకొరకు డబ్బు హెచ్చించుకున్నారేకాని తరతరాలుగా బాధపడుతూ చాలీ చాలని డబ్బుతో కుటుంబాలు గడుపుకుంటున్న వారిస్థితి చూడలేదని అనుకోవలసి వస్తుంది. నాలుగవతరగతి ఉద్యోగులను కొంతమంది అధికారులు తమఇంటిముందు నౌకర్లుగా వాడుకొంటున్నారు. ఆవిధంగా పనిచేయము అని వారు ఎప్పుడైతే అంటారో అప్పుడే ఉద్యోగంలోనుంచి వారిని తీసివేస్తారనే భయం ఉన్నది. తల్లితీయని మైలకూడా నన్ను తీయాలని అంటున్నారు, తీయను అంటే ఉద్యోగంనుంచి తీసివేస్తారని భయపడుతున్నానని ఒక చప్రాసి చెప్పాడు. నేనుపోయి మాట్లాడతాను అంటే మీరుపోయి మాట్లాడవద్దు, రేపే నాఉద్యోగం తీసివేస్తారు. ప్రభుత్వంలోని పెద్దలముందు చెప్పండి, నాకేకాక నా స్నేహితులకుకూడ ఇలాంటి అన్యాయాలు జరుగుతున్నాయి. అయినా నోరు మూసుకుని ఉన్నారు అని చెప్పాడు, ప్రభుత్వ ఉద్యోగంలోఉండే చప్రాసీలను ఇంటి పనులకు వాడుకోకుండా చేసి ఆఫీసర్లద్వారా వారికి భయం లేకుండాచేస్తే కొంతవరకు బాగుంటుందని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. దేశంలో పరిశ్రమలను వృద్ధిచేస్తున్నారు. బాగానేవుంది, తోళ్ళపరిశ్రమ మనకు బ్రహ్మాండమైన పెద్దసంస్థ. నిన్నటి ప్రసంగంలో ఆపరిశ్రమ గురించి రాలేదు. ఏసభ్యులు దానినిగురించి మాట్లాడలేదు. చర్మకారులు దేశంలో ఎక్కువ నిరుద్యోగులుగా ఉన్నారు. చదువుసంధ్యలు లేవు. వేరేవృత్తులు లేవు. పూర్వంనుంచి చర్మాలు బాగుచేసుకుంటూ అట్లాగే జీవనోపాధి చేసుకునేవారికి ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరుచేసినట్లు ప్లాన్‌లో చూపారు. కాని 50లక్షలు కూడా అమలులోనికి వచ్చినట్లు లేదు. తోళ్ళ పరిశ్రమను దేశంలో అభివృద్ధిపరిస్తే తరతరాలుగా బాధపడే హరిజనులు దానిని స్వంతవృత్తిగా చేసుకుని దానిద్వారా లాభం పొందడమే కాకుండా దేశంలో ఉత్పత్తిని ఎక్కువ చేసినవారవుతారు. ప్రభుత్వంవారు ఈ పరిశ్రమకు ఇచ్చిన కోటి రూపాయలు తగ్గకుండా హరిజన సంక్షేమానికి ఖర్చుచేసి ఆ పరిశ్రమను అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలోని భూములు సారవంతమైనవి కావు. ఆ భూములకు ఉండే Valuation ప్రకారం రైతులకు డబ్బు దొరకడం కష్టం, తెలంగాణా ఆదాయము 45 కోట్ల రూపాయలు తెలంగాణా అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేస్తే తెలంగాణాను ప్రభుత్వ దృష్టిలో పెట్టుకుని అభివృద్ధిచేసినట్లు అవుతుంది, విద్యుచ్ఛక్తి చాలా అవసరం, ప్రతిగ్రామంలోను

మాకు లైట్లులేవు, రోడ్లులేవు అనే బాధలేకుండా పోతుంది. తెలంగాణా fundsలో నుంచి తీసుకుని తెలంగాణాను ఆంధ్ర మాదిరిగా అభివృద్ధి చేయగలుగుతారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. పనసరామన్న (అనపర్తి) : అధ్యక్షా. గవర్నరుగారి ఉపన్యాసమును నేను బలపరచలేనందుకు విచారిస్తున్నాను. ఈనాడు ప్రజలను వేధించుకుంటున్న అత్యవసర సమస్యలు అందులో తడవడం జరుగలేదు. వరదలవల్ల, అధిక ధరలవల్ల నిరుద్యోగంవల్ల అనేక ఈతిబాధలతో ప్రజలు బాధపడుతున్నారు. వాటివిషయం ప్రస్తావించకపోవడం చూస్తే చాలా విచిత్రంగా కనిపిస్తోంది. ఈమధ్యవచ్చిన వరదలవల్ల అంతకుముందు అనావృష్టివల్ల ఆంధ్రదేశంలోని రైతాంగం చాలా దెబ్బతినడం జరిగింది. వర్షాలులేక పంటలు సక్రమంగా లేకపోవడం, డెల్టా ప్రాంతాలలో పంట లకు తెగుళ్ళుపట్టడం, పండినది కొద్దో గొప్పో అధిక వర్షాలవల్ల పాడైపోవడం—రెండు వైపులనుంచి రైతాంగం దెబ్బతినడం జరిగింది. తూర్పు గోదావరి జిల్లాలోని మెట్ట తాలూకాలైన తుని; పిఠాపురం, పెద్దాపురం, రాజమండ్రి మొదలైన తాలూకాలలో విపరీతమైన నష్టం సంభవించింది. ఏలేరు, తాండవనదుల పొంగువల్ల అధికంగా పంట నష్టపోవడం జరిగింది. దాదాపు 50, 60 చెరువులు గండ్లు పడిపోవడంవల్ల, ముంపునీరు పోవడానికి సరియైన మార్గాలులేక రైతాంగం ఈతిబాధలకు గురికావడం పేదప్రజల ఇండ్లు నాశనంకావడం, ఈవిధంగా విపరీతమైననష్టం సంభవించింది. సామాన్యప్రజలకు పనులు చూపడానికి వెంటనే ఆగండ్లను పూడ్చడం, పాడైపోయినరోడ్లను మరమ్మతు చేయడం అవసరం. డెల్టాప్రాంతంలో రైతాంగానికి నష్టంవచ్చింది. మెట్ట ప్రాంతాలలో వచ్చినంతనష్టం కాకపోయినా ఎకరానికి కనీసం అయిదారుబస్తాలు తక్కువగా కాకుండాపోయే పరిస్థితి ఈనాడు ఉన్నది. మొత్తంమీద రైతాంగానికి చాలా ఇబ్బంది ఏర్పడిందనేది ప్రభుత్వం గుర్తించిందాలేదా అనే అనుమానం నాకు కనిపిస్తోంది. ఈ ఉపన్యాసం ఏకోంచెం దానినిగురించి తడవకపోవడంవల్ల, వెంటనే రైతాంగానికి తగినసహాయం ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకోవాలి, నాలుగుఅణాలుపంటా, ఆరణాల పంటా అనేది ప్రశ్నకాదు. రైతాంగం పూర్తిగా దెబ్బతిన్నది కాబట్టి పూర్తిగా రిమిషన్ ఇవ్వాలి. మెట్టప్రాంతాలలోను పల్లపు ప్రాంతాలలోను కూడా అధికంగా రైతాంగం దెబ్బతిన్నది. గతసంవత్సరం పెంచిన పన్నులను సాధారణంగానే కట్టుకోలేని పరిస్థితి, అత్యవసర పరిస్థితిపేరుతో తలఒగ్గి కట్టుకోవడం జరిగింది. రైతాంగం ఈ ఈతిబాధలనుండి బైటపడేమార్గం ఆలోచించవలసి ఉంది. సహనశక్తిఅయినా కొంత కాలమే ఉంటుంది; ఎల్లప్పుడూ సహనశక్తి ఉండదు. రైతాంగం సహనశక్తిని పరీక్షకుపెట్టడం మంచిదికాదు. ఈ అధికపన్నులను రద్దుచేయడం సరియైన విధానం. దీనిని పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఏదో ఉత్తర ప్రదేశ్‌లో రద్దుచేశారు. మధ్యప్రదేశ్‌లో రద్దుచేశారు కాబట్టి ఇక్కడకూడ రద్దుచేయండని అడుగుతున్నారు. అక్కడ సర్చార్జి వేశారు, అది రద్దు

చేశారుకాని అధికపన్నులు రద్దుచేయలేదని అన్నారు. పేరులో మార్పు వుండవచ్చు కాని అక్కడి రైతాంగముపైన భారముపడింది. ఇక్కడి రైతాంగముపైన భారము పడినది. అక్కడికంటె ఇక్కడ ఎక్కువభారం పడింది. తక్కువగావున్న భారమే రైతాంగము భరించలేదని విజ్ఞతతో ఆలోచించి తగ్గించినప్పుడు నూటికి నూరు పెంచామని, అది 4,00,500 వరకు పెరిగేవిధముగా అధికపన్నులు వేయడము దాని పైన రైతాంగము తీవ్రమైన ఆందోళనచేయడం అందరు ఎరుగుదురు. ఈ అత్యవసర పరిస్థితి లేకపోతే సత్యాగ్రహముచేసే పరిస్థితి ఆరోజున వచ్చింది. కాబట్టి ఇప్పుడయినా రైతాంగముయొక్క సహనశక్తిని పరీక్షకుపెట్టక అధికపన్నులను రద్దు చేయాలని మనవి చేస్తున్నాను. లేకపోతే పోరాడి అయినప్పటికి తగ్గించుకొనే పరిస్థితిని రైతాంగము పైన నెట్టినవారు అవుతారని మనవిచేస్తున్నాను. ధరలు విపరీతముగా పెరిగిపోతున్నవి. ఉత్పత్తిదారులకు తగినధరలు రావడములేదు. కొనుగోలుదారులు కొనుక్కోలేక బాధపడుచున్నారు. మధ్యవున్న దళారులు లాభపడుచున్నారు. దీనిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. చౌకడిపోలు open చేయడంద్వారా సామాన్య ప్రజానీకానికి అందుబాటులో వుండేటట్లు చూడాలి. ఇక పేపరుమిల్లు విషయము. ఇది అమ్మివేయడమువల్ల 6 కోట్లు పొదుపు ఏర్పడుతుందని, ఇతర పరిశ్రమలలో పెట్టుకోవచ్చును. ఈమాత్రందానికే సోషలిజం పోతుందని గోలపెడుతున్నారు అని ఒకమిత్రుడు చెప్పారు. ఒక పేపరుమిల్లు ప్రైవేటు సెక్టరుకు పోతోందని కాదు. ప్రభుత్వపరముగా పరిశ్రమలు పెరగడానికి ఆలోచించడములేదు అని మనవిచేస్తున్నాను. సిరిపూర్ పేపరుమిల్లును ప్రైవేటు సెక్టరుకు ఇవ్వడం జరిగింది. సర్ సిల్కు ప్రైవేటు సెక్టరుకు అప్పచెప్పడం జరిగింది. భూస్వామ్య మనస్తత్వంతో యీప్రభుత్వం వ్యవహ రిస్తుంది. అదే మనస్తత్వము ఈ పేపరుమిల్లును అప్పచెప్పే పరిస్థితికి దారితీస్తోందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వము దీనిని కొన్నపుడు స్తోమతవున్నదా లేదా అనేది ఆలో చించుకోలేదా? 4 1/2 కోట్లు, 5 కోట్లు పెట్టుబడి పెట్టేటప్పుడు ప్రభుత్వానికి ఆలో చనలేదా ? నెమ్మదిగా ఈ పరిశ్రమలను పెట్టుబడిదారులకు ధారాదత్తముచేసే ధోర ణిలో ఆలోచిస్తున్నారు. కాబట్టి ప్రజలకు అన్యాయముజరిగే మార్గాలను చేపటవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగముపైన చర్చ సాగు తోంది. ఏవో కొన్ని విషయాలను తెలియపరచే విధముగా ఈ ప్రసంగము వుంది కాని, ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చూపే మాదిరిగా లేదు. ఆ చూపిన మేరలో అయినా ఒక విషయము మనవిచేస్తాను. భూసంస్కరణ చట్టాన్ని pass చేసి 3 సంవత్సరాలు అయినది. అది ఏ దశలో వున్నదో చెప్పే స్థితిలో లేదు. సంవత్స రాలు గడచినకొద్ది ఆ చట్టముయొక్క ప్రాముఖ్యతపోయి బూటక సంస్కరణల మాది రిగా మిగిలిపోతున్నవి. ఈ చట్టాన్ని అమలులో పెట్టాలనే ఉద్దేశము లేనట్లుగా బోధ పడుతున్నది. అధికోత్పత్తి చేయాలని చెబుతున్నారు. కాగితాలపైన సంస్కరణలు

చేస్తున్నారు కాని ఆచరణలో ఏమీ జరగడంలేదు ఇక బంజరుభూములను సేద్యము చేస్తున్నవారికి వారిపేర పట్టాలు ఇవ్వక సంవత్సరాల తరబడి వారిపైన పెనాల్టీలు విధించి ఆ భూమికంటె ఎక్కువ ధరను గుంజటము జరుగుతోంది. దీనివల్ల రైతాంగం ఎక్కువ పండించాలనే కుతూహలముతో ముందుకు పోవడములేదు. రైతు పెట్టే పెట్టుబడికి తగిన ఫలితము గిట్టే విధముగా ప్రభుత్వము చూడ్డము లేదు. రైతులు పంట పండించిన సమయమున ధరలు పడిపోవడము, తరువాత ధరలు పెరగడము అనేది చూస్తున్నాము. ఈ విధానముపైన ప్రభుత్వము ఏమీ చర్య తీసుకోలేదు. రైతుకు కావలసిన ఎరువులు తగిన ధరలకు లభించడములేదు. అధిక ఉత్పత్తి చేయాలని కబుర్లు చెప్పడము కాదు. వాస్తవిక పరిస్థితులనుగమనములోకి తీసుకొని ఆ ప్రకారం చేయడానికి పూనుకోవాలి. జులై నెలలో శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు పండిట్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. పోచంపాడు ప్రాజక్టుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించినప్పటికి administrative sanction దొరకలేదు. ఈ సంవత్సరం 15 లక్షలు మాత్రమే కేటాయించారు. కొన్ని కారణాలవల్ల కోటి రూపాయలకు పెంచినట్లు తెలుస్తున్నది. మహారాష్ట్రకు, మనకు వున్న తగాదాలవల్ల ఆలస్యము జరిగింది. కోటి రూపాయలేగాక ఇంకా ఎక్కువ డబ్బును మంజూరుచేసి పని ప్రారంభించాలని మనవి చేస్తున్నాను. అధిక శిస్తు చట్టము ఏ పరిస్థితులలో అమలు జరిగినదీ అందరికి తెలుసు. ఈ సంవత్సరము కొన్ని ప్రాంతాలలో వరదలు వచ్చినవి. కాని మా నల్గొండజిల్లాలో వర్షాభావమువల్ల చెరువులు, కుంటలు ఎండిపోయి పంటలు ఎండిపోవడము తటస్థించినది. రామన్నపేట తాలూకాలో 10,000 ఎకరాల మాగాణిభూమి ఎండిపోయింది. పునాస పంటలు దెబ్బతిన్నవి. కాని శిస్తు మాఫీ ఇచ్చే పద్ధతిలేదు. ఈ బకాయీలు వసూలు చేయడానికి పూనుకొంటున్నారు. అవి వాయిదా వేయాలి. అసలు అదనపు శిస్తు చట్టాన్ని రద్దు చేయడానికి, మిగతా శిస్తుకు రెమిషన్ ఇచ్చే పద్ధతులు ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఈ సంవత్సరం ఆంధ్రప్రాంతంలో నీరా తీయటానికి వేలం వేశారు. కొంత మంచిదే. కాని అసలు మద్యనిషేధాన్ని తొలగిస్తే ఎక్కువ ఆదాయం రావటానికి వీలువుంటుంది. ఈ విషయాన్ని గురించి ఎసంబ్లీలో అనేకసార్లు చెప్పాము. ఇప్పటికైనా ప్రభుత్వం దీనినిగురించి శ్రద్ధగా ఆలోచించి ఆదాయాన్ని సంపాదించాలనుకొన్న అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేసి మద్యపానాన్ని ప్రవేశపెట్టటంద్వారా ఆదాయాన్ని రాబట్టటానికి తగిన చర్యలు తీసికోవాలని మనవి చేస్తున్నాను. నల్గొండజిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని రామన్నపేటతాలూకా తహసిల్దారు, దేవరకొండ తాలూకానుండి డిప్యూటీ కలెక్టరు, మిగిలిన సమితులన్నీ రిపోర్టులు పంపినవి. కాని ఇంతవరకు ఎలాంటి చర్యలూ తీసికొన్నట్లు కనిపించలేదు. ఇప్పటికైనా మొత్తం జిల్లానంతా కరువుప్రాంతంగా ప్రకటించాలని కోరుతున్నాను.

ఇక, ప్రణాళికల విషయం వచ్చినప్పుడు సమితులను పునర్వ్యవస్థీకరించే ఉద్దేశం వున్నట్లు గవర్నర్ గారి ప్రసంగములో వుంది. మంచిదే. కాని సమితి వ్యవహారాలు చూస్తే, డబ్బు పంపకం విషయాల్లో కాని, గ్రామసేవికల విధానాల్లో కాని చూస్తె ప్రజలలో ఎలాంటి సంబంధం వున్నట్లు కన్పించదు. డబ్బు వృధాచేయటం జరుగుతున్నది. ఒక చిన్న సంఘటన చెప్పి ముగిస్తాను. రామన్నపేట సమితిలో ప్రైమరీ హెల్త్ సెంటర్ గురించి తగాదా వచ్చింది. 21–12 ఓట్లతో తీర్మానం పాస్ చేశారు. కాని 2/3 మెజారిటి రావాలని చెప్పి అలా రాలేదు కనుక ఆ తీర్మానాన్ని అక్కడి ప్రెసిడెంట్ వీగిపోయిందని ప్రకటించారు. అక్కడ health centre establish అయి నడుస్తున్నప్పుడు దానిని మార్చాలంటే 2/3 మెజారిటీ రావాలన్నది నిజమే. కాని అక్కడ health centre ఇంకా establish కాలేదు. కేవలం propose చేశారు. 24వ తేదీని సమావేశం అవుతుంటే 23వ తేది అక్కడ establish అయినట్లు ఇక్కడ ప్రభుత్వంనుండి ఒక ఉత్తరువు వచ్చింది. అక్కడకు యింతవరకు డాక్టర్ రాలేదు. సమితి వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం కల్గించుకొన్నది. గవర్నమెంట్ రూల్స్ ప్రకారంగా ఏ ఏ వసతులు వుండాలని తెల్పబడిందో అవన్నీ ఆత్మకూరు గ్రామానికి వున్నాయి కనుక అక్కడ centre ఏర్పాటు చేయాలని 21 వోట్లు వేశారు. వేములపల్లికి రావాలని 12 మంది ఓటు చేశారు. వేములపల్లికి గవర్నమెంటు తెల్పిన వసతులు లేవు, దూరంగావుంది. అయినా గవర్నమెంట్ జోక్యం కల్గించుకొని ఒక G.O.ను పంపటం విచిత్రంగా వుంది. దానిగురించి డీసెంట్ నోట్ పెట్టటం జరిగింది. డీసెంట్ నోట్ పెట్టినప్పుడు గవర్నమెంట్ దానిని విచారణ చేయవలసివున్నా అలా విచారణ జరపలేదు. హైకోర్టులో రిట్ కూడా వేయటం జరిగింది. వ్యక్తుల ప్రయోజనాలకు గ్రూపుల ప్రయోజనాలకు ప్రభుత్వం సమితి వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవటం మంచివికాదు. అక్కడ డబ్బు ప్రజలకొరకు, ప్రజాశ్రేయస్సుకొరకు ఉపయోగపడటం లేదు. అందువల్ల ప్రభుత్వం సమితుల వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోకుండా, ప్రజల డబ్బు సద్వినియోగం అయ్యేటట్లు చూడాలని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

POINT OF INFORMATION

re: The Representation of the Vazir Sultan Tobaco Factory Workers.

<u>श्री रामचन्द्रराव देशपांडे :</u> अभी अभी सूचना मिली है कि वज़ीर सुलतान टोबाको कंपनी के वरकर्स का एक वहुत वडा जुलूस असंबली

के सामने आया हुआ है। उनके साथ उनका प्रतिनिधि मंडल भी है। और वे एक विनंती पत्र के द्वारा कुछ बातें सभा और अध्यक्ष महोदय के सामने लाना चाहते हैं। वास्तविकता यह है कि इस यूनियन ने काफी अच्छा काम किया है। तीन लाख रूपये से एक बिलडिंग भी तैयार की है और अपने बच्चों के लिये एक हॉइ स्कूल भी चला रहे हैं। साथ ही साथ यह भी आनंद की बात है कि उन लोगों ने ४३ हजार रूपया नेशनल डिफेन्स फंड में दिया है। इस यूनियन के पैसे में कुछ ९६ हजार रूपयें की धान्दली हुई है और इस यूनियन का रेजिस्ट्रेशन भी केनसल कर दिया गया है। जब वरकर्स ने इस यूनियन के हिसाबात की जांच करने का डिमांड किया तो मालूम हुआ कि ५-१०-१९६३ को वह आफिस बिलडिंग ही उडादी गई ताकि हिसावात ही गायेब होजायें। इन धान्दलियों की जांच की जरूरत है। और यह मालूम होना चाहिये कि वह आफिस क्यों उडा दिया गया। यूनियन के लोगों की मांग योग्य है। यह वरकर्स अध्यक्ष महोदय द्वारा गवर्नमेंट का ध्यान इस ओर आकर्षित करना चाहते हैं।

मिस्टर डिप्टी स्पीकर। उनका प्रतिनिधि मंडल स्पीकर साहब से उनके चेम्बर में मिलसकता है। और अपने हालात उनके सामने रख सकता है।

श्री रामचन्द्रराव देशपांडे। यहां वह लोग भी यही चाहते हैं ॥

Sri Vavilala Gopalkrishnayya : I want to know what is spoken now in Hindi.

Mr. Deputy Speaker : I have told Mr. Deshpande that a fewrepresentatives of the petitioners could come and discuss with the Hon. Speaker and submit their petition.

Sri Vavilala Gopalakrishnayya : The petition is in English and they have sent a copy of it. It is with me. It is a petition and appeal to the Hon'ble Speaker and Members of the Assembly.

Mr. Deputy Speak r : You want to submit the petition on their behalf?

Sri Vavilala Gopalakrishnayya : Yes. I need not read the whole thing because something has already been said. Something happened in the trade union and they wanted the Government to enquire. They only want the matter to be expedited. This is the petition and I am sending it to the Chair. The petition is from Vazir Sultan Factory Workers Union and Vazir Sultan Tobacco Workers Union Hyderabad.

MOTION ON ADDRESS BY THE GOVERNOR

శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్) : అధ్యక్షా! శ్రీ లక్ష్మణదాసుగారు ప్రవేశపెట్టిన Resolution ను బలపరుస్తూ కొన్ని విషయాలు మీముందు మనవి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగం Agricultural Policy గురించి వివరించారు. ముఖ్యంగా మన ప్రభుత్వం pursue చేసే Agricultural Policy bold మరియు practical గా వుందని నిస్సందేహంగా చెప్పవచ్చును. Bold ఎందుకంటే నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల విషయం ఎంతో Troubled waters లో ఉన్నాయి అనుకునేటటువంటి రోజులు వుండేవి. మహారాష్ట్ర ఒక వైపున మైసూరు మరొకవైపున, కేంద్రప్రభుత్వం తటస్థంగా వుండటం, కొన్నిరోజులు ఆంధ్ర ప్రజానీకమునకు, ఇక్కడవుండే సభ్యులందరికి చాలా కష్టంగావుండేది. కానీ మన bold policy వుండి మనం దీక్షతో పనిచేసినా, ఆంధ్ర ప్రజానీకం బాగుపడాలంటే ప్రాజెక్టులు కావాలి. ఇవిరాక తీరదని దీక్షతో మనం ముందుకుపోయి

clearance వచ్చి anticipation లో కూడ కొత్తగా పని ప్రారంభించి clearance వచ్చినతరువాత మనం ఆ ప్రాజెక్టును pursue చేస్తున్నాం. అది కాక ఇంత collosal గా పెట్టుకున్నప్పుడు తగిన finance అవసరం. నాగార్జున సాగర్ కి 181 కోట్లు, పోచంపాడుకి 40 కోట్లు అయినా మనకు అవసరం. దాన్ని గురించి కూడా మన రాష్ట్రప్రభుత్వమువారు కేంద్ర ప్రభుత్వంతో పెద్ద ప్రాజెక్టుల నైనా తీసుకొని ఆంధ్ర ప్రజానీకమునకు వ్యవసాయరంగంలో తగినసహాయం చెయ్యాలి మరి అధికోత్పత్తి కావాలన్నప్పుడు వాటన్నింటికి కూడా కేంద్రం తగినసహాయం యిస్తేనే మన Agriculture policy బాగుపడుతుంది. మొత్తానికి భారతదేశంలో ఉత్పత్తిగురించి తగినశ్రద్ధ తీసుకుంటున్నారని నా ఉద్దేశ్యం. మన రాష్ట్రప్రభుత్వం తరఫునుంచి కేంద్రప్రభుత్వం ఎదుట పెట్టుతున్నారు. అయితే నేను మన Agriculture Policy practical ఎందుకు అంటున్నాను అంటే ఇంత collosal ప్రాజెక్టులు ఎంతైనా అవసరం. ముఖ్యంగా ఆంధ్రులు వ్యవసాయం గురించి ఎక్కువ పాటుపడేశక్తి గలవారు. Atmosphere కూడా చూచి ఇలాంటి ప్రాజెక్టులు ఎంతైనా అవసరమని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా మరి చిన్న schemes, village level లో ప్రతిరైతుకు రెండువేల రూపాయలు యివ్వాలి. పదువందలు యిస్తే సరిపోదు. ఇందుకు వారిని congratulate చేస్తున్నాను. ఏ పదువందల రూపాయలతో agriculture కావాలంటే అది సాధ్యము కాదని నేను మనవి చేస్తున్నాను. మరి practical గా చూస్తే ఒకరైతుకు బావి కావాలంటే రెండువేల రూపాయలు తక్కువకాకుండా కాదు. పదువందల రూపాయలకొరకు బ్లాక్ లో గానీ, తహసీల్ లో గాని ప్రయాసపడి వారు పదువందలు తెచ్చుకుంటే అది బావి త్రవ్వకోడానికి సరిపోదు. కాబట్టి కనీసం రెండువేల రూపాయలు యిస్తేగానీ రైతు సక్రమంగా ఒకబావి త్రవ్వకోడానికి అవకాశం వుండదు. అందుకొరకు మనం practical గా చూసి రైతుకు అప్పు యిచ్చినప్పుడు రైతు బావి త్రవుకుంటానికి అవకాశం వుంటుంది. అంతేకాకుండా ఇప్పుడు agriculture policy ముందు పెట్టాలి. రైతాంగం బాగుపడాలన్నా, అధికోత్పత్తి కావాలన్నా, బ్లాక్ లెవెల్ లోను, విలేజి లెవెల్ లోను, తాలూకా లెవెల్ లోను dynamic policy వేరే Government తరఫున pursue చేస్తూ సహాయం చేయవలసివుంది. దీనికి కారణం, మన Extention Staff Lower Level లో ఎలాగైతే Agriculture Extention యివ్వాలో అలా ఇవ్వడంలేదని అనుమానిస్తున్నాను. కారణమేమంటే Extention Staff తాత్కాలికంగా seeds గురించి గాని plots గురించిగానీ opinion యివ్వడం, జరుగుతోంది. కాని ఆభూమి పరిస్థితి ఎలావుంది ? ఏభూమిలో ఎలాంటి ఉత్పత్తి జరుగుతోంది అనే అభిప్రాయం యివ్వబడటం లేదు. అటువంటివి Extention Staff ద్వారా జరగాలని కోరుతున్నాను. American Study Team ఒకటి ఒక Book వ్రాసింది. జపానులో cultivation ఎలా జరుగుతుందో అక్కడ Extention Staff ఎలా రైతాంగానికి సహాయ పడుతున్నారో వ్రాయ

బడింది రెండు, మూడు సంవత్సరాలు అక్కడవుండి దీర్ఘంగా ఒకరిపోర్టు వ్రాశారు. అక్కడ soil test చేసి గ్రామాల్లో ఎలాంటి soil వుంది, ఆ soil లో ఎలాంటి పంట పండుతుందో ఒకరిపోర్టు తయారుచేసి, గ్రామాలలోవుండే రైతాంగానికి ఎలాంటి పంటలు పండిస్తే ఉత్పత్తి అధికంఅయ్యేది మొదలైన సూచనలు చేయడం జరిగింది. అలాగే మన policy కూడా Block, Taluka లెవెల్ లో రైతాంగమునకు సహాయపడాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈమధ్య నెహ్రూగారు కూడా బ్లాకులలో philosophy ఎక్కువగా వుంది—Philosophy కాకుండా agriculture out put ఎక్కువ అయ్యేటట్లు Blocks చొరవగా పనిచేస్తే బాగుంటుందని వారు సూచించారు. దానిదృష్ట్యా మన agriculture policy ని dynamic policy గా పెట్టుకోవాలంటే lower level ను సక్రమంగా పెట్టుకుంటే బాగుపడుతుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు వున్నాయి. అవి కరవుప్రాంతాలు. తెలంగాణాలో పోచంపాడుతప్ప మేజరు ప్రాజెక్టులు లేవు. Nizamsagar అంతకు ముందే వుంది. Medium size ప్రాజెక్టులు చాలాతక్కువ. చిన్న నీటివనరులు అక్కడక్కడ చేస్తూనే వున్నారు. కానీ మీడియమ్‌సైజు ప్రాజెక్టులు ఎంతైనా అవసరం. కేంద్ర ప్రభుత్వంవారు మీడియమ్‌సైజు ప్రాజెక్టులు వుండకూడదని వారు ప్రకటించినందున, State Government కూడా మీడియమ్‌సైజు గురించి ఎక్కువ కృషి చేయనట్లు కనుపిస్తోంది. కనీసం మీడియమ్‌సైజు ప్రాజెక్టులు ఏవైతే Committee అయివున్నాయో అవైనా ముందు చురుకుగా పనిచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మా జిల్లాలోని స్వర్ణ ప్రాజెక్టును 1960 లో ప్రారంభోత్సవం అయి అప్పుడే నాలుగు సంవత్సరములు అయినా చురుకుగా పని జరగడంలేదు. కారణం ఏమంటే ప్రతిసంవత్సరం 5, 6 లక్షల రూపాయలు కేటాయింపు మాత్రమే జౌతోంది. చురుకుగా పని జరగాలంటే కొంత ఎక్కువ డబ్బుకూడా అవసరమని నేను మనవి చేస్తున్నాను. అందుచేత ఆంధ్రరాష్ట్రంలో Agriculture out-put ఎక్కువ కావాలన్నా, మన Policy dynamic గా వుండాలన్నా చిన్న నీటివనరులు, మీడియమ్‌సైజు ప్రాజెక్టులు దృష్టిలో పెట్టుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Agricultural policy ఎలాగైతే practical గా వుందో Small Scale Industries, Village Industries, Industrial Co-operatives గురించి నేను మనవి చేస్తున్నాను. అంత Practical గా కనుపించడంలేదు. Industrial Co-operativeకు గాని small industriesకు కానీ ప్రభుత్వం నుండి డబ్బు కేటాయింపు చాలా తక్కువ, సహాయం సరిగా జరగడంలేదు. కారణం ఏమంటే ప్రయివేటు సెక్టారు competetion గానీ లేక societyలో 150 మంది మెంబర్సువుంటే వాళ్ళకు తగినపని దొరక్క, loon యిస్తేగానీ, Raw material కానీ యిచ్చి వారికొాక self generating society గా పని చేసేటట్లు డబ్బు

యివ్వకుండా Industrial Co-operation గానీ, Small Industries గానీ నడిపే వీలులేదని మనవిచేస్తున్నాను. ఉన్న చిన్న Societies register అయినా కానీ తగిన సహాయంలేక కుంటుపడి, ఎక్కువ ఉత్పత్తిలేక సాధారణంగా నడవడానికి వీలులేకుండా వుంది. అందుకొరకు మనం agricultural policy ఎలాగైతే Dynamic గా ముందుగా పెట్టుకుంటున్నామో అలాగే Industrial Policy లో కూడా, ముఖ్యంగా lower level లో small, medium industries లో కూడా అలాగే dynamic గా వుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అక్కడక్కడ చిన్నపరిశ్రమలు సిమెంటు కొరతవల్ల పని కుంటుపడు తోంది. ఈ Industrial Policy లో ముఖ్యంగా చిన్న Industries చురుకుగా చేస్తే బాగుంటుంది. శ్రీ శ్రీమన్నారాయణగారు ప్లానింగు మెంబరుగారు. Gandhian Policy అనే book లో Industrial Co-operatives would form the backbone of a democratic set up అని వారు అన్నారు. Industrial Co-operatives అధికంగా viable unit గా ఉండేటట్లు డబ్బు యిచ్చినప్పుడే industries బాగుపడతాయని మనవిచేస్తున్నాను. పోతే Municipal Water Works ను గురించి—సిటీ మునిసిపాలిటీలు అరు వుంటే వాటని urban areas గా భావించి తగిన సహాయం 3rd Five Year Plan లో యివ్వాలి. City Municipalities వెనుకబడిన ప్రాంతాలలో, తెలంగాణా రాయలసీమ యింకా ఇతర వెనుకబడిన ప్రాంతాలలో (ఆంధ్రరాష్ట్రంలో) వాటికిని resources లేక financial stability లేక కావలసిన పనులు చేయ లేకుండా ఉన్నాయి. Water works, Drainage అనేవి ప్రతి City Municipality కి, urban area కు ఎంతైనా అవసరం. కేంద్రప్రభుత్వంగానీ, రాష్ట్రప్రభుత్వంగానీ, ప్రతి వెయ్యి జనాభా ఉంటే ఒక పదివేల రూపాయలు ఖర్చుపెట్టి నీటి వసతి చేయాలని ప్రకటించారు. కానీ, City Municipalities ముఖ్యంగా తెలంగాణాలో 20, 25 సిటీ Municipalities ఉన్నాయి. తొమ్మిది మునిసి పాలిటీలలో తప్ప తక్కినవాటిలో Water works లేవు. మూడవప్రణాళికలో ఏమాత్రం కేటాయింపు లేకుండటంవల్ల ఈ మునిసిపాలిటీల పని కుంటుపడుతోంది. ఈ Municipalities కి అధికంగా Funds జారీచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

అయితే ఇవన్నీకూడా Medium Size projects. Industries పెద్ద ప్రాజెక్టులన్నీకూడా నడపాలంటే అధికంగా డబ్బు ఎంత అయినా అవసరం. డబ్బు అవసరం అన్నప్పుడు ఒకవైపు మనం ఈ land శిస్తు తక్కువ చేయాలని, ఇంకోవైపు రైతులమీద అధికంగా భారం మోపుతూ శిస్తు ఎక్కువచేయాలనటం మరోవైపు రాజమండ్రి పేపర్ మిల్లును public sector లో ఉంచి దానికి Finance చేయా లని—అట్లా అనేక రకాలుగా ఆలోచనలున్నాయి. మనం ఈ schemes, plans ఇవన్నీ కూడా ముందుకు ఎట్లా తీసుకుపోతామో ఒక్కసారి జాగ్రత్తగా ఆలోచించు

కోవాలి రాజమండ్రి పేపర్ మిల్లు గవర్నర్ ప్రసంగంలో 3rd category లో ఉన్నది గనుక—పబ్లిక్ sector లో నడపాలనే duty ఏమీలేదు. కాని ఇప్పుడు ఏమీ మన దగ్గర డబ్బులేదు. అందులోను మన ఈ క్లిష్టపరిస్థితిలో ఏదో ఒక private sector ఉన్నదని ఎలా అయినా క్రిందపడి, మీదపడి నడపాలంటే, ఏదో ఒక school boy కి చెప్పినట్లుగా చెప్పినారు.

అంటే principles మనం follow చేస్తాంకాని, డబ్బులేనప్పుడు అన్ని principles follow చేస్తే white elephants ముందుపెట్టుకొని, చురుగ్గా అయ్యే ప్రాజక్టులన్నీ వెనుకపెట్టి, ఏదో public sector లో డబ్బు ఉన్నా లేక పోయినా, అవి అట్లాగే మనం నడుపుకోవాలంటే, అది ఎట్లా సాధ్యం అవుతుందని నేను మీకు ఈ సభద్వారా మనవిచేస్తున్నాను. పూర్తిగా private sector కి ఇవ్వ కుండానే ఏదో 50%, 51%, 55% ప్రభుత్వ share లు ఉంచి, 45% private sector కి ఇచ్చి management ఇస్తే ఫరవాలేదని మీద్వారా మనవిచేస్తున్నాను. పోతే గవర్నరుగారి ప్రసంగంలో seasonal conditions బాగాలేవని, ఆదిలాబాద్ జిల్లాలో 73 villages చెడిపోయినవని చెప్పారు. వారికి తగిన సహాయం కూడా చేశామని చెప్పారు. వ్యక్తిగతంగా 30, 50 రూపాయలు ఇస్తేమాత్రం అక్కడి గ్రామస్తులకుగాని, పేదలకుగాని తగిన సాహాయం అన్నట్టు వారికి అన్పించడంలేదు. ఎక్కడ అయినా deserving cases ఉంటే అధికంగా డబ్బు కేటాయింపజేసి, కలక్టర్లకు ఉత్తర్వులు జారీచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం (నరసాపూర్) : అధ్యక్షా ! ప్రథమసారిగా గవర్నరు గారు ఉభయసభలను ఉద్దేశిస్తూ చేసిన ప్రసంగంపైన అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో మొత్తం దేశరక్షణ, చైనా దురాక్రమణ అందులో ఆంధ్రులయొక్క ప్రశంసనీయమైనటువంటి. పాత్రను గురించి ప్రథమంగా ఉద్ఘాటించారు. అందులో ఆంధ్రులయొక్క స్థిరమైనటువంటి సంకల్పాన్ని వారు పేర్కొన్నారు. ఆంధ్రదేశంలో ముఖ్యమైనటువంటి రాజకీయపార్టీగా ఉన్నటువంటి, నేటి శాసనసభలో ప్రత్యర్థిపార్టీగా ఉంటూ, నాయకత్వం వహిస్తున్నటువంటివారు సైతం ఈవేళ చైనా దురాక్రమణ చేసింది అనే మాటను నిలబడి చెప్పలేక పోతున్నారని నేను భావిస్తున్నాను.

ఇందులో ఈ మధ్యనే నేను విన్నటువంటి విషయం—ఈ మధ్యనే కమ్యూనిష్టు పార్టీవారియొక్క మహాసభ జరిగింది. అందులో చైనాపక్షీయులు, చైనా దురాక్రమణ చేయలేదు అనే అభిప్రాయానికి అనుగుణంగా ఉన్నవారు నూటికి 40 మంది ఉన్నట్లు కన్పించారు. చైనా దురాక్రమణచేసింది, చైనాయొక్క విధానాలు భారతదేశానికే గాక, ప్రపంచశాంతికికూడా అనర్థదాయం అనేవారు నూటికి 60 మంది కన్పించారు.

అంటే అర్థం, ఆంధ్రదేశంలో ఒకప్రధానంఅయినటువంటి పార్టీగా ఉంటూ, వారి నాయకత్వాన ఉండే శాసనసభ్యులు ఒక ప్రత్యేకస్థానాన్ని ఆక్రమిస్తూ ఉండేవారు సైతం ఈవేళ చైనాయొక్క దురాక్రమణ విధానాన్నిగాని, చైనాయొక్క విధానాలనుగాని పూర్తిగా సమర్థించేటటువంటి పరిస్థితిలో ఉన్నప్పుడు, వీరికి స్థిరమైనటువంటి సంకల్పం ఎంతవరకు ఉందనేది నాకు అనుమానాస్పదంగా ఉంది. ఇకపోతే, వ్యవసాయ విధానాన్ని గురించి గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. ఆంధ్రదేశంలో ఈనాడు ఉన్నటువంటి అధికధరలవిషయమై వారి ప్రసంగంలో లేదు. ఈవేళ బియ్యంధర కనుక చూసినట్లయితే, క్రితం సంవత్సరానికి, ఇప్పటికి సుమారు రెట్టింపుగా పెరిగిపోయినటువంటి సంఘటనలు మనకు ప్రత్యక్షంగా కన్పిస్తున్నవి, అనుభవిస్తున్నాం. ఉదాహరణకు ఒక్క అక్కుళ్ళ ధాన్యాన్ని మాత్రమే తీసుకొన్నట్లయితే ఒక క్వింటాల్ అక్కుళ్ళ ధర 48 రూపాయల నుంచి రూ. 65-50 nP. పెరిగింది. ఇదంతా మార్చినుండి నేటి వరకు హెచ్చినటువంటి విషయం మనకు స్పష్టంగా కనబడుతోంది. గత సంవత్సరం గనుక చూసినట్లయితే-అదే అక్కుళ్ళ ధర 21 రూపాయలు మొదలుకొని, 26, 28 వరకు ఉండేటటువంటిది, ఈ రోజున 42.66 nP. కు పెరిగింది. అదేవిధంగా మిర్చి మొదలైనవి తీసుకొంటే 180 రూ. నుంచి 230 రూపాయలవరకు పెరిగింది. ఈవిధంగా ప్రజలయొక్క జీవితం, ముఖ్యంగా మధ్యతరగతివారి జీవితం దుర్భరం అవుతున్న పరిస్థితినికూడా అందులో ప్రత్యేకించి పేర్కొని, వాటి నివారణోపాయాలు తెలిపినట్లయితే ఇంకా బాగుండేదని నేను భావిస్తున్నాను. ఇకపోతే వ్యవసాయ రంగాన్ని గురించి మాట్లాడారు. వ్యవసాయరంగంలో ముఖ్యంగా ఆంధ్రదేశం భారత దేశానికి ధాన్యాగారం అయితే, ఆంధ్రదేశానికి అన్నపూర్ణ అయినటువంటిది గోదావరి డెల్టా. గోదావరిడెల్టాలో నేడు ఉన్నటువంటి పరిస్థితి, గోదావరి ఆనకట్టయొక్క పరిస్థితి ప్రమాదభరితంగా ఉన్నదని, శాసనసభ సమావేశంలో అంతక్రితం చెప్పుకొన్నాం. చాలా కాలంనుంచి చెప్పుకొంటూనే ఉన్నాం ఎప్పుడు ఏవిధమైనటువంటి ప్రళయం సంభవిస్తుందో తెలియనటువంటి దుర్భరపరిస్థితిలో మనం ఉన్నారు. అల్లాంటప్పుడు గోదావరి బారేజి విషయం వారి ప్రసంగంలో ప్రస్తావించకపోవటం గోదావరి డెల్టా రైతులకేగాక ఆంధ్రదేశానికే చాలా నష్టదాయకం అని చెప్పడానికి చాలా విచారపడుతున్నాను. గోదావరిడెల్టా అనేది కేవలం రేపు డిశంబరులో శంకుస్థాపన జరుగుతుందనే ప్రకటనకూడా ఈమధ్య చూచాం. కాని ఇంతవరకు దాని ప్రస్తావనే లేకపోవటం, కనీసం రేపు నాలుగవప్రణాళికలో ఐనా ఉద్దేశిస్తున్నాం అనే భావన కాని, మాటలుగాని అందులో లేకపోవటం మరింత విచారం కలిగించింది. ఒకవేళ రామపాద సాగర్ లేకపోతే పోయే, ఇప్పుడు డామ్ లేకపోతేపోయే, కళా వెంకట్రావుగారు కలగన్నటువంటి శబరి రిజర్వాయర్ లేకపోతేపోయే, అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రవేశపెట్టినటువంటి, గోదావరి ఆనకట్ట తలుపులు అములులో పెట్టే ఏర్పాటు లేకపోతే పోయే, ఒక బ్యారేజి విషయం ఎక్కువ డబ్బుతో కూడుకొన్నటువంటిది. అయినా, దానిని 4వ ప్రణాళికలో మేము చూస్తాం అనేటటువంటి హామీ, మనకు స్థిరంగా ఇవ్వ

లేకపోంటం అనేది చాలా ఆందోళనకరంగా ఉంది. ఈ మధ్యనే Deltaలో ఎక్కడ అయితే పంటలు బాగా పండుతాయి అనుకొంటామో, ఆ గోదావరి డెల్టాలో, అధిక వర్షాల ప్రభావంగాను, వరదలవల్లనూ ఎకరానికి లేదంటే కనీసపక్షం 3వ వంతు, అంటే 6 బస్తాలకు తక్కువలేకుండా ధాన్యం కుంటుపడిందని రైతులు ఆందోళన పడుతున్నారు పాలు పోసుకొంటున్న తరుణంలో ఈ వర్షాలవల్ల పుప్పొడి రాలిపోయి, డిప్పలు రాలిపోయి ఆసలు ధాన్యం రాలేపరిస్థితి ఏ విధంగాను కనపడ్డంలేదు. ఒక్క నర్సాపురం తాలూకాలో ఒక లక్ష 30 వేల ఎకరాలు ఉంటే, ఎకరానికి 7 బస్తాల చొప్పున లెక్కవేసుకొంటే సుమారు 7 లక్షల బస్తాలు నష్టం అయ్యే ప్రమాదం ఉంది. ఒకవైపు అధికవర్షాలవల్ల, నీటి నదుపాయానికి, ప్రమాదభరితం అయినటువంటి పరిస్థితిలో ఆనకట్టకి హామీ లేకపోవటం, మరొకవంక వరదలవల్ల విపరీతమైనటువంటి నష్టాలు, రైతులు పడుతున్న కష్టాలు, ప్రత్యేకించి గవర్నరుగారి ప్రసంగంలో పేర్కొనక పోవటం కొంత విచారాన్ని కలిగిస్తున్నది. ఇక ఆఖరు విషయం రాజమండ్రి పేపరు మిల్లు.

రాజమండ్రి పేపరుమిల్లు ఆంధ్రులకు ఒక జాతీయసమస్య. ఆంధ్రులందరూ కలసి షేర్లు తీసుకొని పెట్టుకొన్న మిల్లు అది. ఆంధ్రులు ఏ కార్యక్రమం చేసినా ఆరంభ శూరులుగామాత్రమే మిగిలిపోతారనే ప్రథమ రాజమండ్రి పేపరుమిల్లు విఫలం అవడంతో రూఢి అవుతుందేమో. ఆంధ్ర ప్రభుత్వం దీనిని పుచ్చుకొనిన తర్వాత ప్రజలు ధైర్యంగా ఉన్నారు. ఈ ధైర్యమును ఆంధ్రప్రభుత్వంపబ్లిక్ సెక్టార్ లోనే దానిని నడుపుతున్నందువల్ల ప్రజలు కలిగి ఉన్నారు పబ్లిక్ రంగంలో ఉన్న యీ పరిశ్రమను నడుపలేమేమో అనేటటువంటిఅపఖ్యాతివస్తుందనే ఆందోళన ఉన్నది ఈనాడు రాజమండ్రిపేపరుమిల్లు సందర్భంలో 4కోట్లరూపాయలవరకు ఖర్చు చేయడంజరిగింది.ఇంకొక 2 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టాలనే కారణంచేత యీ పేపరు మిల్లును మనం పబ్లిక్ సెక్టార్ లో నుంచి తీసివేయాలంటున్నాము. దీనివల్ల యిక లాభమురాదు, ఇది కేవలం నష్టం తెచ్చిపెట్టే వ్యాపారము మాత్రమేనని ప్రభుత్వం భావించినట్లయితే యిచ్చి వేయవచ్చు. సరియైన పరిస్థితులలో యీ మిల్లును నడిపినట్లయితే లాభదాయకంగా ఉంటుందంటున్నారు. ఆ విధంగా లాభం రాదు. నష్టమే వస్తుంది, అన్నట్లయితే ప్రైవేటు సెక్టార్ కు గాని, యిక ఎవ్వరికైనాగాని యిచ్చినా తప్పులేదు. అయితే దానివల్ల లాభం రావటంలేదని ఎవరైనా చెప్పగలరా? లేరు, లాభాలు వచ్చే అవకాశం ఉన్నప్పుడు యీ పరిశ్రమను వ్యక్తులపరం చేయడం మంచిదేనా? ఎన్నో ప్రాజెక్టులు కడుతున్నారు, పదియేళ్ళ తరువాత ఇరవై ఏళ్ళ తరువాత లాభం ఉంటుందనే ఆశతో యీవేళ అష్టకష్టాలుపడి పెట్టుబడి పెడుతున్నారు. పబ్లిక్ సెక్టార్ పెంచడంలోని ప్రధాన ఉద్దేశ్యం వ్యక్తులయొక్క చేతులలో ఉత్పత్తిసాధనలను కేంద్రీకృతం చేయరాదని.

తక్కువ షేర్లు ఉన్నటువంటి యితర కంపెనీలలోని వాటాలను కూడారద్దుచేసుకుందామనే భావన చాలా ప్రమాదకరమైనది అనుకుంటాను. మనకు పబ్లిక్ సెక్టార్

మీద విశ్వాసం సన్నగిల్లుతుందేమోననే భయం కలుగుతోంది. వ్యక్తిగత వ్యవసాయం మీద ఎక్కువ లాభంవస్తుంది కనుక సహకార వ్యవసాయక్షేత్రాలను ఎత్తివేయండి అని చెప్పగలమా? బస్సు ట్రాన్స్‌పోర్టును జాతీయం చేసిన తరువాత బస్సు ఒకటికి సాలీనా 1000 రూపాయలు మాత్రమే లాభం వస్తోందని అంటున్నారు. అలాంటప్పుడు యీ జాతీయాకరణను తీసివేస్తామా? ప్రొహిబిషన్‌ను అమలు చేయడంవల్ల ఏటా 14, 15 కోట్ల రూపాయలు ఆదాయం పోతున్నది. అంత మాత్రంచేత ఆ పథకాన్ని వదులుకో గలమా? యీ విధంగా ఒక్కొక్క సమస్యనే చూచినట్లయితే మనం ఎక్కడికి తిరిగిపోతున్నామో అనేటటువంటిది జ్ఞాపకమునకు వస్తుంది. రాజమండ్రి పేపరు మిల్లును ప్రైవేటు యాజమాన్యం క్రింద పెట్టడం అంటే పబ్లిక్ రంగంలో పరిశ్రమలను జయప్రదంగా నడుపలేమని అసమర్థతను చాటడమన్నమాట. ఆంధ్రులు ఆరంభశూరులు అనేమాట రాకూడదని యీపరిశ్రమ లాభములేని పరిశ్రమ కాదని దానిని కొనసాగించవలెనని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగము చూచిన తరువాత చాలా నిరాశ, నిస్పృహ కలుగుతున్నది. దేశంలోగల కరువు పరిస్థితుల గురించి యీ ప్రసంగంలో తెలియజేయలేదు. చాలా కాలంనుంచి కరువులతో అనేక బాధలు అనుభవిస్తున్న ప్రజలకు నిరాశ, నిస్పృహలే మిగులుతున్నాయి. సకాలంలో వర్షాలు లేనందువల్ల జొన్న, సజ్జ, వేరుశనగవంటి పైరులు ఏప్రిల్, మే నెలలలో వేయుట సాధ్యపడలేదు. తరువాత మూడు, నాలుగు మాసాలు వర్షాలు లేనందువల్ల పైరులు దెబ్బతిన్నాయి. మాగాణి పైరులు వేసేచోట్ల కూడా చెఱువులు నిండలేదు. నా నియోజకవర్గంలోని ఒక ప్రాజెక్టుక్రింద 14 వేల యకరాలు సాగు అవుతుంది. కాని యీ సంవత్సరం నీరు లేనందువల్ల ఆయకట్టు భూమినంతను సాగుచేయడం సాధ్యపడలేదు. నెల్లూరుజిల్లాలోని మెట్టతాలూకాలైన కనిగిరి, పొదిలి, ఉదయగిరి ప్రాంతాలలో నీరు సరిగాలేక ఎంతో భూమి సాగుచేయలేదు. ఇటువంటి పరిస్థితులలో నూటికి నూరుపాళ్లు పన్నులు పెంచి గోళ్ళూడగొట్టి రైతులనుంచి నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ఒకవంక పంటలు పండక రైతులు బాధపడుతూంటే మరొకవంక రూపాయకు మూడుపావలాలు అదనంగా పన్ను విధించి వసూలు చేస్తున్నారు. ఈ అదనపు పన్నులను రద్దుచేసి ప్రజలకు సహాయపడవలెనని కోరుతున్నాను. ఈ కరువు ప్రాంతాలలో శాశ్వత కరువు నివారణకుగాను పెద్ద పథకాలు వేయలేకపోయినట్లయితే కనీసం చిన్న చిన్న పథకాలనైనా అమలుపఱచి ప్రజలను కష్టాలనుంచి రక్షించవలెనని కోరుతున్నాను. జమీందారీ ప్రాంతాలలో చిన్న చిన్న చెఱువులు ఎంతోకాలం క్రిందటనే చెడిపోయాయి. ఆ చెఱువులకు మరమ్మతులు చేయించి నీరు నిలువ ఉండేటట్లు చూడాలి. ముద్దపాడు ప్రాజెక్టు, మారెళ్ళ ప్రాజెక్టు, మానేరు ప్రాజెక్టు, తామర చెఱువు ప్రాజెక్టు వంటివి వెంటనే సాగుచేయించాలి. ఇటువంటి మైనరు ఇరిగేషన్ కార్యక్రమాలను

వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మెట్టతాలూకాలలోని పను లకు ప్రయారిటీ యివ్వాలి.

మాచ్ ఖండ్ నుంచి కనిగిరి పట్టణానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నారు. కనిగిరి చుట్టుపట్ల 5 మైళ్ళలో ఉన్నటువంటి పంచాయితీలకు కూడా విద్యుచ్ఛక్తిని యివ్వాలి. వ్యవసాయానికి కూడా విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలి. అప్పులు యివ్వడం ద్వారా తాత్కాలికంగానైనా రైతులకు సాయపడాలి. కరువును శాశ్వతంగా నివారించా లంటే నాగార్జున సాగర్, రెండవదఫా కార్యక్రమాన్ని కూడా అమలు చేయాలి. ఈ రెండవ దఫా చేపట్టడంవల్లనే నెల్లూరుజిల్లాలోని మెట్టప్రాంతాలైన కనిగిరి, దర్శి, పొదిలి, ఉదయగిరి తాలూకాలను సాగులోనికి తీసుకురావడం సాధ్యమవుతుంది. గ్రామోద్యోగస్థులు పంటల లెఖ్ఖలు వ్రాసేటప్పుడు రు. 0-8-0లు పంట, రు. 0-7-0లు పంట పండినట్లు పంటలు చూడకుండానే వ్రాసే అలవాట్లున్నాయి. అనేకచోట్ల రెండు అణాలు, మూడు అణాల పంటలు మాత్రమే పండాయి. వర్షాలులేక పంటలు పండక కరువుతో బాధపడుతున్న రైతులపై పంట దిగుబడికి సంబంధించి హెచ్చు అంచ నాలు వేసి అదనపు పన్ను వసూలు చేయవద్దని కోరుతున్నాను. పంటలు పాడైనచోట్ల రెమిషన్ ప్రకటించాలని ప్రార్థిస్తున్నాను.

పంచాయతీరాజ్ వ్యవస్థ ఉన్నది. పరిపాలనను వికేంద్రీకరణ చేసి పదవి ప్రజల పరం చేయడం మంచిదే. అయితే ఆ కార్యక్రమం సక్రమంగా జరగటం లేదని ఫెయిల్ అవుతున్నదని నా అభిప్రాయం,

ఎందుకంటె ఈనాడు ప్రత్యేకంగా education పంచాయితీలకు ఇచ్చారు. దీని వల్ల ఉపాధ్యాయులు చాలా బాధలు పడుతున్నారు. Transfers చేయడం, భార్యా భర్తలను విడదీసి చెరి ఒకచోట వేయడము, వారిని అనేక కష్టాలకు గురిచేయడం జరుగు తున్నవి. ఈనాడు ఈ సమితులకు ఉపాధ్యాయవర్గము బానిసలుగా తయారుచేసే టటు వంటి పరిస్థితిమాత్రం కన్పిస్తున్నది. అంతేకాదు, ఈనాడు అంతర్జాతీయ సమితి (Unit) వారు పాలపొడి సమితులకు supply చేసినప్పుడు, ఆ పాలపొడిని పిల్ల వాళ్ళకు పంచకుండానే దానిని అమ్ముకొని ఆ విధంగా దోపిడి చేస్తున్నటువంటి ఘటనలు కూడా ఈనాడు జరుగుతున్నాయి. కనిగిరి బ్లాకులో పిల్లలకొరకు ఇచ్చినటువంటి పాల పొడిని పదువేల రూపాయలకు అమ్ముకొని, ఆ ప్రసిడెంటు, B. D. O. వాళ్ళు తిని వేయడం జరిగినది. ఈ విషయం గురించి, కనిగిరి Bar Association వాళ్లుకూడా ప్రభుత్వానికి అర్జీలు పంపించి ఉన్నారు. అక్కడి ప్రజాసంస్థలు కూడా దీనిమీద తీర్మా నాలుకూడా చేసి ప్రకటించగం జరిగింది. అయినప్పటికీ, ఈనాటికికూడా ప్రభుత్వము దీన్నిగురించి సక్రమమైన enqiury చేయించకపోవడం అంటే అర్థం లేదన్నమాట. ఒక ప్రక్కన విద్యను అభివృద్ధి పరచవలెనని, 6–9 ఏళ్ళమధ్య వయస్సుగల పిల్లలందరికీ నిర్బంధ ప్రాథమిక విద్యను నేర్పాలని చెప్పుతూ, ఈ విధంగా అంతర్జాతీయ సమితివారు

సహాయంగా ఇచ్చినటువంటి పాలపొడికూడాను ఆ పిల్లలకు దక్కకుండా, మధ్యన ఉన్న వాళ్ళు అంతా దోపిడి చేస్తున్నారంటే దీన్నిగురించి ప్రభుత్వము గట్టిగా ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు : అధ్యక్షా, గవర్నరుగారు తమ ప్రసంగములో అనావృష్టివల్ల దెబ్బతిన్న ప్రాంతములు గురించి ఎక్కువ విస్తరించి మాట్లాడియుండలేదు. అది మిక్కిలి విచారకరమైన విషయము. ఈ అనావృష్టివలన East Godavari జిల్లాలో ప్రత్తిపాడు తాలూకాలో 75 percent, పెద్దాపురం తాలూకాలో చాలా భాగమున్నూ, పిఠాపురం తాలూకాలో కొంత భాగమున్నూ, తుని తాలూకాలో కొంత భాగమున్నూ, మెట్టప్రాంతాలు కూడా పోషింపబడకుండగా భూములన్నీ ఖాళీగా ఉండిపోయినవి. రైతాంగం మాత్రమే కాకుండా, వ్యవసాయకూలీలు కూడా మిగుల బాధ పడిపోతున్నారు. ఈ వ్యవసాయ కూలీలకు పనిపాట్లు కల్పించుటకు ప్రభుత్వము వెంటనే చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. మెట్టప్రాంతాలలో పైరులు వేయకుండా, ఖాళీగా ఉంచగా, తదుపరి ఆలస్యంగా, కొన్ని భూములలో మెట్టపైర్లు వేయగా, దరిమిలా వరదలవల్ల, అధిక వర్షం వల్ల ఆ మెట్టపైర్లు అన్నీ కూడా పూర్తిగా నాశనం అయిపోయినవి. ఏ విధంగా చూచినప్పటికి, మెట్ట తాలూకాలలో ఉన్న రైతులకు, రైతు కూలీలకు జీవనోపాధి కన్పడటంలేదు. Revenue Department వారు ఇచ్చే రిపోర్టులు సరియైనవి కావు. ఆ పొలములను సరిగా చూచి ఇచ్చిన రిపోర్టులు కావేమో అని సందేహంగా ఉన్నవి. Rulesకు అనుగుణంగా పరిస్థితులు కొంతవరకు ఉన్నప్పటికి, వాటిని కొంత కప్పిపుచ్చి తరువాత పంపుతా యేమో, తరువాత పరిస్థితి చూచి remission ఇవ్వవచ్చును అనే విధంగా రిపోర్టులు పంపుతూ ఉంటారు. మంత్రులు ఎవరైనా యథార్థపరిస్థితిని చూచినట్లయితే, మేము దానిని రుజువు చేయగలము. వరదలవల్ల పెద్దాపురంతాలూకా, పిఠాపురం తాలూకా చాలా భాగము దెబ్బతిన్నవి, రోడ్లు గండ్లు పడినవి, కాలువలు గండ్లు పడినవి, చెరువులు గండ్లుపడి చాలాపంటలకు విపరీతమైన నష్టము సంభవించింది. ఈ విషయంలో రెవిన్యూ శాఖామంత్రిగారు మా జిల్లాకు వచ్చి పెద్దాపురంతాలూకా పర్యటించి వెళ్ళారు. ఈవరదలు రాకుండా శాశ్వతంగా వాటిని నిరోధించడానికి, అధికాహారోత్పత్తికి ఎక్కువ దోహదం చేయడానికి తగిన కార్యక్రమం తీసుకోవడమనేది చాలా ముఖ్యము. మా జిల్లాలో ఏలేరు రిజర్వాయరు స్కీము ఒకటి ఉన్నది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో Irrigation శాఖామాత్యులుగా ఉన్నప్పుడు దానిని investigate చేయించారు. ఆ స్కీము అప్పటినుంచి ఇప్పటివరకు కూడా చేయలేదు. గత మార్చినెల 14 తేదీన Irrigation మంత్రిగారు. ఈ ఏలేరు రిజర్వాయరు స్కీము Central Government ఆమోదము పొంది వచ్చిందని ప్రకటించి ఉన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు, శాసనసభ్యుల సమావేశములో కాకినాడలో దానిని తప్పక తొందరగా చేయిస్తానని వాగ్దానం చేసినారు. అయితే ఇప్పుడు ఈ ఏలేరు రిజర్వాయరు స్కీముకుగాను ఎకరానికి నూరు రూపా

యలు చెప్పిన రైతులు అప్పుగా ఇచ్చినట్లయితే, వెంటనే దానిని ప్రారంభిస్తామని రెవిన్యూమంత్రిగారు 7–11–63 తేదీని దివిలి గ్రామంలో జరిగిన ఒక రైతుసభలో ప్రకటించారు. ఎకరాకు నూరు రూపాయలు కానివ్వండి, 50 రూ.లు కానివ్వండి ముఖ్యముగా గవర్నమెంటు అది చేయాలని ఒక పట్టుదల, ఉద్దేశము ఉంటే, ముందుకు వచ్చి ఆ జిల్లా కలెక్టరుద్వారా రైతు సమావేశము ఏర్పాటుచేసి engineers తో మాట్లాడి, ఆ పని ప్రారంభమవడానికి ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తే పని అవుతుంది. అంతేగాని, అప్పులు ఇస్తారా, ఇవ్వరా, ఎప్పుడు ఇస్తారు, ఏమిటి అని ఈ విధమైన ప్రకటనలు చేసినంతమాత్రాన రైతులకు తృప్తిగాని, ప్రజలకు నమ్మకంగాని ఉండదు. తూర్పు గోదావరిజిల్లాలో ఈ ఏలేరు రిజర్వాయరు స్కీమువల్ల 75,240 ఎకరాలు సాగులో ఉన్నటువంటి భూమి రెండవపంట పండడమేగాక ఇంకొక 40 వేలు ఎకరాలు మెట్ట ప్రాంతములలోని భూములకు irrigation సౌకర్యాలు ఏర్పడి ప్రభుత్వానికి ఎక్కువ లాభం రావడమేగాక, లక్షలాది వ్యవసాయ కూలీలకు పని కల్పించడం అవుతుంది. దానివలన రైతాంగానికి ఎక్కువ మేలు చేయడమేగాకుండా దేశములో ఆహార కొరత తీర్చడం కూడా జరుగుతుందని మనవిచేస్తున్నాను. కనుక ఇప్పుడు ముఖ్యమంత్రిగారు తొందరలో ఈ విషయమై శ్రద్ధ తీసుకొని ఈ ఏలేరు రిజర్వాయరు పథకముక్రింద రెవిన్యూ డిపార్టుమెంటువారిచే కావలసిన కార్యక్రమం వెంటనే ఏర్పాటు చేయించి, తొందరలో దానికి శంకుస్థాపన చేయుటకు సుముహూర్తం ఏర్పాటు చేయవలెనని ప్రార్థిస్తున్నాను.

తరువాత బెల్లం ఒక రాష్ట్రంనుంచి ఇంకొక రాష్ట్రానికి ఎగుమతి చేయడానికి వీలు లేదని, జిల్లా కలెక్టర్లు అనుమతిలేనిదే ఎగుమతి చేయడానికి వీలులేదని ఆంక్షలు పెట్టినారు. కేవలం పంచదార ఫ్యాక్టరీల క్షేమం గురించి ఈ ఆంక్షలు పెట్టారు. ఈ బెల్లము పండించే రైతులు ఇదివరకు మణుగు 1–8–0, 2–0–0 రూ. వరకు కూడా తక్కువ ధరకు అమ్మి విపరీతమైన నష్టానికి గురిఅయినారు. ఈ సంవత్సరం, ఏదో మోస్తరుగా ధర పెరిగింది. ఈ పెరిగిన సందర్భంలో చెరుకు factories క్షేమం గురించి, మొత్తం రాష్ట్రంలోని బెల్లము ఇతర రాష్ట్రాలకు వెళ్ళడానికి వీలులేదని ప్రకటించడంతోనే, market పూర్తిగా down అయిపోయింది. అందుచేత, చెరుకు factoriesకు ఇదివరకు ఎవరైతే చెరుకు supply చేస్తూ factoriesవల్ల లాభము పొందినారో ఆ రైతులనుంచే contracts తీసుకొని, దానిప్రకారం supply చేయించి, ఒకవేళ వారికి ఇంకా చెరుకు కావాలంటే, ఆ యా Sugar factoriesకు నిర్ణయించినటువంటి areasలో మిగతా రైతులనుంచి తీసుకొనేటట్లు ఆంక్షలు పెట్టి ఆ విధంగా ఏర్పాటు చేయాలిగాని, రాష్ట్రంలో పండించిన బెల్లము ఇతర రాష్ట్రాలకు వెళ్ళడానికి వీలులేదని అనడంవల్ల అపారమైన నష్టానికి రైతాంగం గురి అవుతుందని తెలియజేస్తున్నాను.

ఇప్పుడు అనావృష్టివల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో ప్రజలకు పనులు కల్పించడమే కాకుండగా, చౌక డిపోలు కూడా పెట్టించకపోతే, ఆకలి చావులు సంభవించే పరిస్థితులు

కూడా ఉన్నాయి. ఎందువల్లనంటే లక్షలాది ప్రజలు ఎక్కడకో వలస వెళ్ళరు. ఇంకొక గ్రామానికి వెళ్ళాలన్నా వెళ్ళలేరు. అందుచేత వారికి ప్రభుత్వము పనులు కల్పించడమే కాకుండ, చౌక డిపోలు పెట్టించడం కూడా చాలా ముఖ్యమైన అవసరమని తమద్వారా ముఖ్యమంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను.

తరువాత వ్యవసాయ కూలీల కనీసవేతనాల చట్టము ఇదివరలోనే శాసన సభ ఆమోదించింది. కాని ఇంతవరకు ఆ చట్టాన్ని అమలు జరిపించలేదు. అందువల్ల వ్యవసాయ కూలీలకు ప్రభుత్వంపైన నమ్మకం తగ్గి చాలా నిరుత్సాహంతో ఉన్నారు. కనుక ఈ కనీస వ్యవసాయ కూలీల చట్టమును తొందరలో అమలు జరిపించి కూలీల యొక్క జీవిత సమస్యలను కొంతవరకు తీర్చడానికి వెంటనే చర్యలు తీసుకోవలెనని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

1–30 P. M.(The House then adjourned till Half past Eight of the Clock on Wednesday, the 13th November, 1693)